

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

26-11-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 296, పేజీలు : 12 వెల : 8.00


ఎంపి మహువా కేసులో సిబిఐ విచారణ

5లో

75 డ్రోన్లతో ఉక్రయిన్‌పై రష్యా అతిపెద్ద దాడి



## లోయలో పడిన టిప్పర్

### ఆరుగురు మృతి, ఏడుగురికి తీవ్ర గాయాలు

### ఎఓబి సరిహద్దు హంతల్‌గూడా వద్ద దుర్ఘటన

### తక్షణ సాయం అందించిన ఒడిశా పోలీసులు

**ముంచంగిపుట్టు, నవంబర్ 25, ప్రభాతవార్త:** ఆంధ్ర ఒడిశా సరిహద్దు ప్రాంతమైన మల్కన్‌గిరి జిల్లా చిత్రకొండ సమితి జొడంటో పంచాయితీ హంతల్ గూడా ఘాట్లో శనివారం మధ్యాహ్నం 2.30 గం. సమయంలో టిప్పర్ లారీబోల్తా పడిన ఘటనలో ఐదుగురు మృతి చెందగా ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. అందుకు సంబంధించి విశ్వసనీయ సమాచారం మేరకు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. శనివారం చిత్రకొండ నుంచి హంతల్ గూడ ఘాట్ మీదుగా ఒడిస్సా వైపు సిమెంటు ఐరన్ లోడుతో వెళుతున్న టిప్పర్ లారీ ఘాట్ వద్ద అదుపుతప్పి లోయలో పడిన ఘటనలో లారీలో ఉన్న ఆరుగురు కూలీలు సిమెంట్ ఐరన్ బస్తాల మధ్య ఇరుక్కుపోయి అక్కడికక్కడే మృతి చెందగా మరో ఏడుగురు కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఒడిస్సా పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించేందుకు సహాయక చర్యలు చేపట్టి తీవ్ర గాయాలపాలైన ఏడుగురు కూలీలను చిత్రకొండ ఆసుపత్రికి తీసుకువెళ్లి ప్రథమ చికిత్స అనంతరం సీలేరు ఆసుపత్రికి తరలించారు. ఘటన సమాచారం తెలుసుకున్న వెంటనే నవరంగపూర్ ≫2

# భారీగా గ్రీన్‌ఎనర్జీ ప్లాంట్లు



### వేలకోట్ల పెట్టుబడులతో ఏర్పాటు

### పవన విద్యుత్ ఉత్పత్తికి ప్రాధాన్యం

### వ్యవసాయానికి 9గంటలు కరెంటు సరఫరా: సీఎం జగన్

విజయవాడ.నవంబరు25,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో భారీగా గ్రీన్ ఎనర్జ పా ంట్లు ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం జగన్ స్పష్టం చేసారు.ఇందుకోసం జాతీయ,అంతర్జాతీయ రంగాల నుంచి రూ.వేల కోట్లులో పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు.కొన్ని ప్రాజెక్టులతో ఎంవోయిలు కుదిరినట్లు వివరించారు.పవన్ విద్యుత్తు ఉత ్పత్తికి కీలక ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు.గృహ వినియోగ విద్యుత్తుకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున ్నట్లు తెలిపారు.వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇచ్చే క్రమంలో పలు చర్యలు చేపట్టింది.తొమ్మిదిగంటల పాటు వ్యవసాయ అవసరాల కోసం విద్యుత్తు సరఫరాను అందిస్తోంది.దీంతో పాటుగా బోరు బావులకు ఉచిట మోటార్లు ఏర్పాటు చేస్తోంది.ఈ అంశాలన్నింటిపై సీఎం జగన్ ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు,రైతులకు భారీగా విద్యుత్తు రాయితీలు ఆం ధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అనుబంధసేద్యపు పథకాలను ప్రోత్సహి స్తుందన్నారు.ఈ క్రమంలో వ్యవసాయానికి సాగునీటి అవసరాలకు అనుగుణంగా బోరు బావుల ఏర్పాటుకు పూర్తి సహకారాన్ని అందిస్తోందన్నారు.వ్యవసాయబావులకు ఉచిత విద్యుత్తును అందించే విషయంలో ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానానికి కట్టుబడి పనిచేస్తోందని సీఎం వైఎస్ జగన్ వెల్లడించారు. ఖరీఫ్ సీజనులో వ్యవసాయ అవసరాలకు సంబంధించి విద్యుత్తుసరఫరాకు ఎటువంటి ఆటంకం ఉండకూడదన్నారు. వ్యవసాయరంగానికి ఉచిత విద్యుత్తు.బోరుబావుల ఏర్పాటు ఇతర ప్రయోజిత అంశాలపై సీఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసినట్లు ఏపీ ప్రభుత్వ సమాచార,ప్రసార మాధ్యమాల శాఖ. తొమ్మిదిగంటల పాటు పగటి సమయాల్లో ఉచిత విద్యుత్తును అందిస్తామన్న వాగ్దానాన్ని కచ్చితంగా అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.ఇప్పటికే అమలులోకి వచ్చిన ఈ వాగ్దానాన్ని నిరాటంకంగా ముందుకు తీసుకునిపోతామన్నారు.ఈ దశలోనే నాణమైన విద్యుత్తును అందించడానికి కీలక చర్యలు చేపట్టామ న్నారు. ఉచిత విద్యుత్తు,మోటార్లుబిగింపు,రైతులకు అవగాహన తదితరం శాలపై ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు అనుగుణంగా వ్యవహరించాలని అధికారులకు సీఎం జగన్ కీలక ఆదేశాలను జారీ చేసారు. ట్రాన్స్‌ఫార్మర్లు,మీటర్లు ఏర్పాటులో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. మీటర్లు,ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటులో నాణ్యత విషయంలో రాజీపడకూడదన్నారు.అవసరమైతే కేంద్రప్రభుత్వ ఎజె న్సీ(ఈఈఎస్ఎల్)తో మాట్లాడాలన్నారు.రైతులు ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన మోటార్లు వినియోగించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. కెసాసిటర్లు కూడా ఐఎస్ఐ ప్రమాణాలతో ఉండాలన్నారు. నూటికినూరుశాతం ఫీడర్ల ద్వారా ఉచిత విద్యుత్తును వ్యవసా ≫2

# సమస్యల సాధనకు మలివిడత ఉద్యమం

### డిసెంబర్ 1నుంచి సర్పంచ్‌ల డెడ్‌లైన్


శనివారం మీడియాసమావేశంలో మాట్లాడుతున్న వైవిబి రాజేంద్రప్రసాద్

**తిరుపతి,నవంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో అన్ని గ్రామాల్లో అభివృద్ధి ఎక్కడకక్కడ స్తంభించిపోయి,తీవ్రమైన ఇబ్బందులుకు గ్రామీణ ప్రజలు గురవుతున్నారని, వైసిపి ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంపై మలివిడత ఉద్యమాలకు సిద్దమతున్నట్లు రాష్ట్రపంచాయతీరాజ్ చాంభర్ రాష్ట్ర అధ్యక్షుడు వైవిబి రాజేంద్రప్రసాద్ తెలిపారు. ప్రభుత్వం వైఖరికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్‌లు డిసెంబర్ 1 నుండి మలివిడత ఉద్యమాలు చేపడుతున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో పంచాయతీరాజ్ పరిధిలో సర్పంచ్‌ల నిధులు లేమితో ఇబ్బందులు పడుతున్నామని, ఈ దుస్థితికి కారణంగా రాష్ట్రప్రభుత్వమని దుయ్యబట్టారు. శనివారం ఉదయం తిరుపతిలోని ఓ హోటల్‌లో రాష్ట్రపంచాయతీరాజ్ ఛాంబర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం రాష్ట్రకమిటీ సమావేశాలు ప్రారంభమయాయయి. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ చాంభర్ రాష్ట్ర అధ్యక్షుడు వైవిబి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 12,918 గ్రామాల్లో ఉన్న 3.50కోట్ల మంది గ్రామీణ ప్రజలు ప్రస్తుతం తాగునీరు ,రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు,పారిశుధ్యం తదితర సమస్యలు తీవ్రమయ్యాయన్నారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులుకు గురవుతున్నారని, గ్రామాలు దుస్థితికి చేరుకుంటున్నాయన్నారు. రాష్ట్రప్రభుత్వం రాజ్యాంగబద్దంగా గ్రామపంచాయతీలకు,సర్పంచ్‌లకు ఇవ్వాల్సిన తనవంతు వాటా నిదులు ఇవ్వకపోగా కేంద్రప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సంఘం నిధులు సుమారు 8,629కోట్ల రూపాయలు తన సొంత పథకాలకు వాడుకుందని, దీంతో నిధులు లేక సర్పంచ్‌లు గ్రామాలలో అభివృద్ధి పనులు చేయలేకపోతున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చివేశారని తీవ్రంగావిమర్శించారు. నిధులు, అధికారాల సాధనకు రాజకీయాలకతీతంగా రాష్ట్రంలోని 12,918మంది సర్పంచ్‌లు ఐక్యంగా డిమాండ్ల సాధనకు ఉద్యమించాలని నిర్ణయించారు. డిసెంబర్ 1వతేదీ నుండి సర్పంచులందరూ రెండవ దశ ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని అన్ని పార్టీల సర్పంచ్‌లకు పిలుపునిస్తున్నామని రాజేంద్రప్రసాద్ తెలిపారు. రెండు రోజులు జరిగే ఈ సమావేశంలో తొలిరోజు సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు, ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్‌రెడ్డి, రాష్ట్రంలోని అన్ని జిల్లాల సర్పంచులు, సంఘాలకు చెందిన రాష్ట్ర,జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## నేటి సాయంత్రం ప్రధాని మోడీ తిరుమల రాక

**తిరుమల,నవంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవేంకటేశ్వరస్వామి దర్శనానికి ప్రధాని నరేంద్రమోదీ నేటి సాయంత్రం తిరుమలకు వస్తున్నారు. రెండురోజుల పర్య



టనలో భాగంగా తిరుమల,తిరుపతి వ్యాప్తంగా పోలీసు ఉన్నతాధికారులు కఠిన ఆంక్షలు విధించారు. తిరుమలలో పూర్తిగా ఆలయం పరిసరాలు, పద్మావతి అతిధిగృహాల ప్రాంతం భద్రత సిబ్బంది ఆధీనంలోకి తీసుకున్నారు. శనివారం ఉదయం నుండి తిరుమల ఘాట్ రోడ్లు, తిరుమల ఆలయం పరిసరాలు, పద్మావతి అతిధిగృహాల ప్రాంతం జల్లెడపడుతున్నారు. నిఘాను తీవ్రతరం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వచ్చిన ప్రధాని మోడీ ≫2



శనివారం మీడియా సమావేశంలో వివరాలను వెల్లడిస్తున్న పోలీస్ కమిషనర్ రవిశంకర్

## బోట్లు దగ్ధం ఓ సిగరెట్ వల్లనే..

### వీడిన ఫిషింగ్ హార్బర్ అగ్నిప్రమాదం మిస్టరీ, నిప్పు రవ్వలు వలను తాకి ఆపై ఇంజన్‌కు వ్యాప్తి

### సిసి ఫుటేజీను బయటపెట్టిన పోలీసులు, వాసుపల్లి నాని అలియాస్ దొంగకోళ్లు అరెస్టు

### మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించిన పోలీస్ కమిషనర్ రవిశంకర్

**విశాఖ క్రైం - ప్రభాతవార్త:** గంటకో కోణం..రోజుకో మలుపు తిరిగిన విశాఖ ఫిషింగ్ హార్బర్ బోట్ల అగ్నిప్రమాదం కేసు మిస్టరీ ఎట్టకేలకు వీడింది. కారణం చిన్నదైనా జరిగిన నష్టం కోట్లలో తేలింది. సిగరెట్ తాగి నిర్లక్ష్యంగా పక్క బోటులో పడేయడమే అగ్నిప్రమాదానికి కారణమని పోలీసులు తేల్చారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను శనివారం మధ్యాహ్నం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ డీసీపీ-2 ఆనందరెడ్డి ఇతర అధికారులతో కలిసి వివరాలను తెలిపారు. **చిన్నపాటి నిర్లక్ష్యమే కొంప ముంచింది:** చెంగలరావుపేట బజార్, ఉప్పాడ గ్రామానికి చెందిన వాసుపల్లి నాని అలియాస్ దొంగకోళ్లు అలియాస్ బంటి ఆరేళ్లుగా బోటులో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. ఈ మేరకు ఈ నెల19న సాయంత్రం 6.30గం. అతడి ≫2

## 5 వర్సిటీలకు ఇన్‌ఛార్జ్ విసిలు

### ప్రభుత్వం నిర్ణయం

**విజయవాడ,నవంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో అయిదు విశ్వవిద్యాలయాలకు ఇన్‌చార్జీ ప్రతిపాదికన ఐదు వైస్ చాన్సలర్లును ప్రభుత్వం నియమించింది.ప్రస్తుతం ఆయా విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న వైస్ చాన్సలర్లు పదవి కాలం ముగియడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.రెగ్యూలర్ విసిలను నియమించేందుకు ప్రభుత్వం ఇప్పటికే ప్రకటన ఇచ్చింది. ఆ మేరకు వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వ పరిశీలిస్తుంది. రాష్ట్ర విద్యామంత్రి హృదయ సంబంధ వైద్యచికిత్స చేయించుకోవడం కుడా వీసీల ఎంపికకు అనుకొని అవాంతరంగా చెబుతున్నారు. ఈ క్రమంలో ప్రస్తుతం ఉన్న విసిల పదవి కాలం ముగుస్తుండటంతో ఇన్‌చార్జీలను నియమించింది.పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వీసీగా భారతీని, ద్రవిడ్ విశ్వవిద్యా లయానికి ఇన్‌చార్జిగా నియమించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయానికి రెక్టార్ సమత, శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి విక్రమసింహపురి విశ్వవిద్యాలయం వీసీ సుందరవల్లిని, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయానికి యోగి వేమన విశ్వవిద్యాలయం వీపీ చింతా సుధాకర్‌ను, రాయలసీమకు డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ వర్శిటీ వీసీ ఫజుల్ రహ ్మన్‌ను ఇన్‌చార్జీలుగా నియమించారు.త్వరలోనే ఈ విశ్వవిద్యాలయాన్నింటికి పూర్తి సా ్థయి వైస్ చాన్సలర్లును నియ మించే దిశలో ఏపీ ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ చర్యలు చేపట్టింది.


శనివారం సబ్బవరం జంక్షన్‌లో ఏర్పాటు చేసిన బహిరంగసభలో మాట్లాడుతున్న స్పీకర్ తమ్మినేని సీతారాం. సభకు హాజరైన అశేష జనవాహిని

# రాష్ట్రంలో 5% తగ్గిన పేదరికం

### యేటా 36 బటన్‌లను నాలుగున్నరేళ్లుగా నొక్కుతున్న జగన్: స్పీకర్ తమ్మినేని

### మహిళలను వెన్నుపోటు పొడిచిన బాబు: డిప్యూటీ సిఎం బూడి

### పెందుర్తిలో సాగిన సామాజిక సాధికార బస్సుయాత్ర

**విశాఖపట్నం, నవంబర్ 25, ప్రభాతవార్త:** ఉత్తరాంధ్రలో అత్యంత ఉత్సాహంతో సాగుతున్న సామాజిక సాధికార బస్సుయాత్రకు శనివారం పెందుర్తి నియోజకవర్గంలో అశేష జనవాహిని మధ్య అపూర్వ స్వాగతం లభించింది. నియోజకవర్గం పరిధిలోని పెందుర్తిలో నూతనంగా నిర్మించిన పాలిటెక్నిక్ కాలేజీ నూతన బ్లాక్‌ను డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు, అనకాపల్లి ఎంపీ సత్యవతి, ఎమ్మెల్యే అదీప్ రాజు కలిసి ప్రారంభించారు. అనంతరం బైక్ ర్యాలీతో స్వాగతంతో సబ్బవరం జంక్షన్‌లో జరిగిన బహిరంగ సభకు చేరుకుంది. స్పీకర్ తమ్మినేని సీతారాం, ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, ఎంపీలు నందిగాం సురేష్, భీశెట్టి సత్యవతి, ఎమె ్మల్యే అదీప్‌రాజు, కరణం ధర్మశ్రీ గొల్ల బాబూరావు పెట్ల ఉమాశంకర్ గణేష్‌భారీ బహిరంగ సభకు హాజరయ్యారు. పార్లమెంట్ సభ్యులు నందిగాం సురేష్ మాట్లాడుతూ రాష్ట్రానికి దిక్సూచిగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీలు నిలవాలన్నది సీఎం జగన్ సంకల్పమని, బడుగుల రాజ్యంగా రాష్ట్రాన్ని నిలుపుతున్నారని పేర్కొన్నారు. దళిత మహిళలను హోం మంత్రి చేయడంతో పాటుగా ఐదుమంత్రి పదువులు ఇచ్చి గౌరవం ఇచ్చారన్నారు. మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కేంద్రం ఇటీవల అమలకు నిర్ణయం తీసుకుంటే, సీఎం జగన్ అధికారంలోకి రాగానే మహిళలకు ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. జగన్ చేస్తున్న పాలనను చంద్రబాబు జీర్ణించుకోలేకపోతున్నాడని, వెనుకబడిన వర్గాలపై ఆయన పెత్తన చేస్తే, జగన్ మాత్రం చేయూతనిచ్చి అండగా నిలుస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తు గల మరో పార్టీ కూడా పోటీ చేస్తుండటంతో చంద్రబాబు కు సైకిల్ గుర్తు ఉంటుందో లేదో తెలియని పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. జగన్ సంక్షేమ పథకాలు అమలు చేస్తే రాష్ట్రం అప్పులు పాలవుతోందని ఆరోపించారని, మరి ఇప్పుడు గ్యారంటీలంటూ ఎలా హామీలు ఇస్తున్నారని ప్రశ్నించారు. ఐక్యరాజ్యసమితిలో దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్ర దళిత పిల్లలకు మాట్లాడే అవకాశం వచ్చిందంటే అది జగన్ చలువేనని కొనియాడారు. రాష్ట్రంలో పేదరికం 12 శాతం ఉండగా, ఇవాళ 5 శాతానికి తగ్గిందంటే దానికి కారణం జగన్ పాలన మాత్రమే కారణమని, 15 ఏళ్ల సీఎం గా చేసిన చంద్రబాబు హయాంలో కనీసం ఒక్క శాతమైనా తగ్గిందా అని ప్రశ్నించారు. పేదల ఆకలి, కష్టం తెలిసిన నేత జగన్ అని, ఒక తరం కాదు ఒక చరిత్ర సాగాలంటే మళ్లీ సీఎం జగన్ కావాల్సి అవసరం ఉందని ఉద్ఘాటించారు. అనకాపల్లి ఎంపీ సత్యవతి మాట్లాడుతూ 17 కొత్త మెడికల్ కాలేజీలు రాష్ట్రంలో ఏర్పాటు చేసి దేశంలో ఎక్కడా లేని విధంగా వైద్య విద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని వివరించారు. వైఏపీ నీడ్స్ జగన్, వై నాట్ 155 వంటి నినాదాలపై ప్రజలు ఆలోచన చేసి ప్రజల చల్లని దీవెనలు జగన్‌కి ఇచ్చి మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూనాలుగున్నరేళ్లుగా సీఎం జగన్ స్థిరంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అభివృద్ధి చేస్తున్నారన్నారు.రాష్ట్రంలో ప్రజలంతా సుఖంగా, సంతోషంగా ≫2

## 9 పాలిటెక్నిక్‌లకు ఎన్‌బిఎ గుర్తింపు

### రెండునెలల్లో మరో 11 కాలేజీలకూ అవకాశం

**విజయవాడ,నవంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మరో తొమ్మిది ప్రభుత్వపాలిటెక్నిక్‌లకు నేషనల్ బోర్డు ఆఫ్ అక్రిడిటేషన్(ఎన్‌బిఏ) గుర్తింపు లభించిందని రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి శాఖ కార్యదర్శి సురేష్‌కుమార్ తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నికలన్నింటికి ఎన్‌బిఏ గుర్తింపు కోసం సాంకేతిక విద్యాశాఖ చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయని తెలిపారు.శనివారం ఇందుకు సంబంధించిన


సురేష్‌కుమార్,నాగరాణి

వివరాలను ఆయన రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కమీషనర్ చదలవాడ నాగరాణితో కలిసి మీడియాకు విడుదల చేసారు.అన్ని ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలకు ఎన్‌బిఏ గుర్తింపు లభించిందన్నారు.గుర్తింపు లభించిన వాటిలో 17 ప్రోగామ్స్‌కు ఎన్‌బిఏ ప్రాధాన్యతను ఇచ్చిందన్నారు. అన్ని ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలకు ఎన్‌బిఏ గుర్తింపు ఒక కార్యచరణ ప్రణాళికను అమలు చేస్తామన్నారు.పాలిటెక్నిక్ విద్యను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాల మేరకు నిర్వహించాలన్న సీఎం జగన్ ఆదేశాలను క్రియాత్మకంగా అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ లక్ష్యసాధనలో దిశలో ముంద ≫2



గన్నవరం ఎయిర్‌పోర్టులో ప్రియాంక గాంధీకి స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ నేతలు

# ప్రియాంక గాంధీకి ఘన స్వాగతం

**విజయవాడ, నవంబరు25, ప్రభాతవార్త :** తెలంగాణ ఎన్నికల ప్రచారంలో పాల్గొని తిరిగి ఢిల్లీకి తిరిగి వెళుతున్న క్రమంలో అక్కడినుండి గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీకి కాంగ్రెస్ నేతలు ఘన స్వాగతం పలికారు. శనివారం ఏపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రముఖ నేతలు మాజీ కేంద్రమంత్రి జెడి శీలం,కార్యనిర్వాహక అధ్యక్షులు సుంకర పద్మశ్రీ, జంగాగౌతం, విజయవాడ పార్టీ అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు, పిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఆర్ శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నేటి సాయంత్రం ప్రధాని మోడీ తిరుమల రాక

తిరుమలేశుని దర్శనానికి విచ్చేయడం, ప్రస్తుత పరిస్థితుల్లో భద్రత కూడా మరింత బలోపేతం చేసి పూర్తిగా భద్రత వలయంలోనే పర్యటన సాగనుంది. ఇప్పటికే ఎన్ఎస్‌జి ఐజి, రాష్ట్ర అదనపు డిజి శరత్‌బాబ్జి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, అనంతపురంరేంజి డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి, తిరుపతి జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి, తిరుపతిజిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, టిటిడి సివిఎస్‌ఓ నరసింహాకిశోర్, టిటిడి విజిలెన్స్ బలగాలు పూర్తిగా భద్రతలో నిమగ్నమయ్యాయి. ప్రధాని రెండు రోజుల పర్యటన పూర్తిగా కేంద్ర ఇంటిలెజెన్స్ వర్గాలు, ఎన్ఎస్‌జి కమాండోల పహారాలోనే సాగనుంది. తిరుమల ఆలయం పరిసరాల్లో కూడా పరిమితంగానే అనుమతినిస్తున్నారు. మీడియాకు కూడా ఆంక్షలు ఉంటున్నాయి.

# ఆర్టీసీ ఉద్యోగుల పెన్షన్ ఆప్షన్ ఎంపికకు డిసెంబరు 4దాకా గడువు

**విజయవాడ,నవంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఆర్టీసీ ఉద్యోగులకు పెన్షన్ ఆప్షన్ ఎంపికకు సంబంధించి ఆ సంస్థ యాజమాన్యం గడువును పెంచింది. వాస్తవానికి ఈ గడువు ఈ నెల 27వ తేదితో ముగియవలసి ఉంది,అయితే సంస్థ యాజమాన్యం ఇందుకు మరో వారం రోజుల గడువు ఇవ్వాలని నిర్ణయించింది.ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వం ఉద్యోగుల్లో రాష్ట్ర ప్రభుత్వం విలీనం చేసింది.ఈ క్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు ఈపీఎఫ్-95లో కొనసాగుతారా ?, కాంట్రిబ్యూటరి పెన్షన్(సీపీఎస్) పరిధిలో చేరతారా నిర్ణయించుకోవాలని యాజమాన్యం కోరింది.ఇందుకు సంబంధించి ఆప్షన్ ఎంపిక చేసుకోవడానికి ఈ నెల 27వ తేది వరకు గడువు ఇచ్చింది.

ఫించను ఎంపిక నిర్ణయంపై ఉద్యోగులకు అనేక సందేహాలు ఉన్నాయి.అందువలన ప్రస్తుతం ఆప్షన్ ఎంపిక ప్రక్రియను వాయిదా వేయాలని ఆర్టీసీ కార్మిక సంఘాలు కోరుతున్నాయి.ఈ క్రమంలో ఆప్షన్ ఎంపికకు ఆర్టీసీ యాజమాన్యం డిసెంబర్4 వరకు వాయిదా వేసింది.

# భారీగా గ్రీన్‌ఎనర్జీ ప్లాంట్లు

యానికి అండిస్తామని రైతులకు మనం చెప్పిన పరిస్థితులకు అనుగుణంగా చర్యలు ఉండాలన్నారు. ఉచిత విద్యుత్తు,మీటర్ల ఏర్పాటు సంబంధించి అన్ని స్థాయిల విద్యుత్తు శాఖాధికారుల్లో స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు.10వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ పనులు వేగవంత కావాలన్నారు.పవన విద్యుత్తును వినియోగించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు.తద్వారా వ్యవసాయానికి ఎటువంటి ఆటంకం తలెత్తకుండా అందుబాటులో తీసుకుని వస్తున్నామన్నారు,రైతులకు గత ప్రభుత్వం విద్యుత్తు రాయితీని భారీ మొత్తంలో పెండింగ్ పెట్టిందన్నారు.తమ ప్రభుత్వం రూ.8655కోట్లు విద్యుత్తు రాయితీలను రైతులకు చెల్లించిందన్నారు.పగటి పూట నాణ్యమైన విద్యుత్తును తొమ్మిదిగంటల పాటు,నిరంతరాయంగా సరఫరా చేయడం కోసమే మీటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ విషయంపై రైతులకు అధికారులు అవగాహన కలిగించాలన్నారు.దీని వలన క్షేత్ర స్థాయిలో లోపాలు చోటుచేసుకుంటే గుర్తించవచ్చునన్నారు.ఉచిత సరఫరా,మీటర్ల ఆవశ్యకత తదితరాంశాలపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగించాలని అధికారులను ఆదేశించారు. 10వేల మెగా వాట్ల సౌర్యవిద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటుకు సంబంధించిన ప్రణాళిక,ఏర్పాట్లు చురుగ్గా ముందుకు సాగాలన్నారు.మనం ఒక పథకాన్ని ప్రకటించిన తరువాత కార్యాచరణలో జాప్యం ఉండకూడదన్నారు. గత ప్రభుత్వం రైతులకు రాత్రి సమయాల్లోవ్యవసాయ అవసరాలకు విద్యుత్తును సరఫరా చేస్తామని ప్రకటించి అందుకు విరుద్ధంగా వ్యవహరించిందన్నారు.చిన్న,మధ్య తరహా రైతులకు 1.5లక్షల పంప్‌సెట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.దీని వలన మూడు లక్షల రైతులు ప్రయోజనం పొందుతారని అంచనా అన్నారు.5లక్షల ఎకరాలకుసాగునీరు అందుతుందన్నారు.బోర్ వేయాలని ఏ రైతు దరఖాస్తు చేసినా,ఎప్పుడు ఆ బోర్ వేస్తామన్నది స్పష్టంగా చెప్పాలన్నారు.అందుకోసం ఎస్ఓపీ ఖరారు చేయాలన్నారు.ఇచ్చిన తేదిని ఖచ్చితంగా బోరు వేయాలన్నారు.ఆ తేదీ మాత్రం ఎట్టి పరిస్దితుల్లోను తప్పిపోకూడదన్నారు.

# బోట్లు దగ్ధం ఓ సిగరెట్ వల్లనే..

మామ అల్లిపల్లి సత్యంతో కలిసి మద్యం తాగడానికి హార్బర్‌కు వచ్చారు. అల్లిపల్లి వెంకటేష్ అనే వ్యక్తికి చెందిన 887 నంబర్ బోటులో మద్యం తాగి చేపల ఫ్రై చేసుకుని పార్టీ చేసుకున్నారు. ఆ తర్వాత సిగరెట్ తాగి పక్కన ఉన్న 815 బోట్లపై పడేశారు. దీంతో సిగరెట్ నిప్పు రవ్వలు నైలాన్ తాడుతో చేసిన వలకు అంటుకుని, ఆ తర్వాత ఆ బోటు ఇంజన్‌కు విస్తరించాయి. దీంతో అగ్ని కీలలు మిగిలిన బోట్లకు వ్యాపించాయి. అది గమనించిన మామ అల్లుడు మెల్లగా షిపింగ్ హార్బర్ నుంచి జారుకున్నారు.ఈ అగ్నిప్రమాదంలో 30బోట్లు పూర్తిగా కాలిపోగా, 19 బోట్లు పాక్షికంగా కలిపోయాయి.

**సిసి ఫుటేజ్ ద్వారా నిందితుల గుర్తింపు..ఒకరు అరెస్ట్:** విశాఖ ఫిషింగ్ హార్బర్ బోట్ల అగ్నిప్రమాదం కేసులో సీసీ ఫుటేజ్ ద్వారా పోలీసులు నిందితులను గుర్తించారు.సుమారు 50కు పైగా సీసీ కెమేరాలు పరిశీలించారు. ఈ మేరకు సీసీ ఫుటేజ్‌లో ఇద్దరు హార్బర్ నుంచి బయటకు వచ్చినట్లు గుర్తించారు. ఈ క్రమంలో ఆరా తీస్తే నాని పాత్ర బయటపడింది. నిందుతుడు సిగరెట్ విసిరివెయ్యడంతో వలలకు నిప్పు అంటుకున్న తర్వాత మొదట పొగలు మాత్రమే వచ్చాయి. ఆ సమయంలో గాలులు బలంగా వీయడంతో మంటలు త్వరగా వ్యాపించాయి. నిందితులు ఉదయం నుంచి మద్యం తాగులూ ఉండడంతో నిర్లక్ష్యంగా వ్యవహరించి అగ్నిప్రమాదానికి కారకులయ్యారని, విచారణలో నిందితులు నేరం అంగీకరించారని సీపీ రవిశంకర్ చెప్పారు. ఈ మేరకు నిందితులు వాసుపల్లి నాని అలియాస్ దొంగ కోళ్లు అలియాస్ బంటిపై ఐపీసీ సెక్షన్ 437, 438, 285 ప్రకారం కేసు నమోదు చేశారు.

**పలువురు అనుమానితులను విచారించిన పోలీసులు:** విశాఖ ఫిషింగ్ హార్బర్ అగ్నిప్రమాద కేసులో పలువురు అనుమానితులను పోలీసులు విచారించినట్లు సీపీ రవిశంకర్ అన్నారు. ముందుగా విమర్శలు ఎదుర్కొన్న యూట్యూబర్ నానితో పాటు మరికొంత మందిని అదుపులోకి తీసుకుని విచారించామని సీపీ రవిశంకర్ చెప్పారు. అయితే ప్రాథమిక సమాచారం మేరకు కేవలం విచారణలో భాగంగానే యూట్యూబర్ నానిని తీసుకువచ్చామని, విచారణలో అతడి ప్రమేయం లేదని తేలడంతో జరగకుండా అన్ని శాఖ సహకారంతో చర్యలు చేపడుతున్నామని, కమాండ్ కంట్రోల్ ద్వారా హార్బర్‌ను మానిటర్ చేస్తామని సీపీ తెలిపారు.

# 9 పాలిటెక్నిక్‌లకు ఎన్‌బిఎ గుర్తింపు

అడుగు వేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు మన ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలల్లో అత్యున్నత ప్రమాణాలు అమలు చేయడం జరుగుతుందన్నారు.దీని వలన మన విద్యార్థులకు విద్యను పూర్తి చేసిన వెంటనే ఉపాధి లభిస్తోందన్నారు.రాష్ట్రంలో తొలిదశలో 41ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలకు ఎన్‌బిఏ కోసం ప్రయత్నించగా 18కి ఎన్‌బిఏ గుర్తింపు లభించిందన్నారు.మిగిలిర 46 ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలల్లో 43 సంస్థలకు 2024-25 విద్యా సంవత్సరంలో ఎన్‌బిఏ గుర్తింపు లబిస్తోందన్న ఆశాభావం వ్యక్తంచేసారు.చదలవాడ నాగరాణి తెలిపిన వివరాలను అనుసరించి రాష్ట్రంలో11 ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలకు మరో రెండునెలల్లో ఎన్‌బిఏ గుర్తింపు లభిస్తుందన్నారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:25/11/23

DAY - SINGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 348795
2nd Prize Rs.7000/- 84274
3rd Prize Rs.3500/-
06855 15460 23152 23676 39803
59643 61661 67905 75762 93451
4th Prize Rs.200/-
1983 1990 5764 5869 7150 7202 7659
7827 8845 9952
5th Prize Rs.100/-
0311 0329 1187 1898 2786 2844 6287
8127 8730 9854
6th Prize Rs.50/-
0121 1550 3131 4969 6317 7431 9010
0172 1895 3317 5070 6322 7986 9066
0243 1994 3380 5075 6522 8065 9134
0462 2033 3429 5093 6547 8182 9165
0604 2084 3569 5270 6647 8254 9248
0803 2151 3601 5336 6663 8346 9369
0809 2164 3754 5703 6717 8380 9438
0890 2165 3775 5711 6765 8493 9532
0930 2268 3806 5734 6901 8587 9534
0951 2415 4025 5770 6989 8651 9556
1100 2427 4061 5967 7024 8681
1118 2501 4504 6017 7154 8697
1395 2588 4625 6057 7253 8751
1498 2596 4760 6082 7321 8917
1510 2988 4841 6173 7393 8965

DAY - KUIL SERIES Dr No:214
1st Prize Rs.100000/- 939416
2nd Prize Rs.7000/- 39210
3rd Prize Rs.3500/-
06986 21766 25580 28794 42454
48881 58630 67979 76762 91933
4th Prize Rs.200/-
1317 1859 2122 2888 3281 3723 4159
4874 5619 7202
5th Prize Rs.100/-
0363 1099 1155 1315 1882 3375 6630
9999 9034 9494
6th Prize Rs.50/-
0269 1962 3555 4541 6107 7316 9003
0448 2082 3620 4610 6312 7549 9058
0603 2182 3652 4651 6326 7831 9083
0736 2504 3720 5149 6351 7850 9189
0858 2516 3784 5223 6365 7899 9341
0908 2556 3787 5298 6421 8119 9634
1044 2810 3843 5420 6715 8551 9639
1069 2934 3887 5430 6754 8582 9778
1142 2969 4021 5559 6909 8624 9813
1179 3012 4041 5725 7029 8717 9843
1213 3104 4042 5784 7038 8787
1335 3150 4349 5915 7117 8837
1477 3491 4354 5939 7127 8856
1819 3534 4452 5970 7177 8919
1892 3541 4457 5991 7306 8946

**ROSA DEAR DIAMOND SATURDAY**
DrawDate on:25/11/23

DAY - ROSA SERIES Dr No:214
1st Prize Rs.100000/- 755632
2nd Prize Rs.7000/- 38645
3rd Prize Rs.3500/-
00496 11459 26163 42221 45145
46082 51257 56458 66048 66567
4th Prize Rs.200/-
0703 1062 1343 1368 1851 2975 3890
4274 4500 8532
5th Prize Rs.100/-
0293 1450 3971 4214 5155 5196 5364
5518 6784 8222
6th Prize Rs.50/-
0069 1961 3476 4763 6316 7586 9418
0176 2098 3579 4924 6355 7765 9450
0209 2131 3594 5081 6568 8146 9472
0367 2425 3603 5130 6643 8236 9508
0595 2591 3644 5302 6660 8319 9538
0757 2602 3695 5316 6810 8399 9576
0856 2680 3768 5456 6842 8575 9621
0978 2900 3879 5684 7124 8603 9654
1126 2998 3978 5772 7157 8749 9832
1305 3126 4029 5809 7199 8836 9900
1484 3187 4073 5897 7259 9086
1513 3290 4175 6118 7274 9087
1664 3398 4257 6237 7468 9112
1744 3408 4288 6274 7503 9170
1882 3430 4737 6311 7580 9220

DAY - DEAR SERIES Dr No:214
1st Prize Rs.100000/- 172873
2nd Prize Rs.7000/- 96830
3rd Prize Rs.3500/-
01797 18763 22437 23127 40177
40858 48466 57104 70249 91325
4th Prize Rs.200/-
0141 2173 3580 4382 4530 6025 7098
8468 8959 9215
5th Prize Rs.100/-
2517 2548 2797 3734 4264 5242 7404
7910 9274 9439
6th Prize Rs.50/-
0004 1192 3066 4225 5176 6986 8844
0063 1253 3128 4458 5183 7144 8867
0111 1489 3187 4518 5568 7186 9003
0187 1679 3239 4520 5598 7518 9023
0274 1943 3370 4670 5723 7631 9170
0367 2005 3576 4688 5742 7710 9559
0401 2103 3581 4707 5828 7712 9769
0468 2270 3714 4758 5891 7793 9805
0514 2282 3765 4816 6019 7950 9809
0529 2297 3772 4858 6330 7978 9991
0640 2317 3894 4962 6336 8059
0674 2490 3907 5009 6469 8477
0697 2551 3993 5021 6672 8578
0925 2779 4036 5091 6709 8618
1002 2818 4154 5122 6749 8730

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:25/11/23

DAY - THANGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 681114
2nd Prize Rs.7000/- 59203
3rd Prize Rs.3500/-
06478 13034 14491 17869 46441
73408 74293 75482 82896 97549
4th Prize Rs.200/-
0009 0292 0428 0449 1728 3205 4805
7047 8189 8777
5th Prize Rs.100/-
2858 3192 3250 5991 6294 6585 6749
7242 8149 8239
6th Prize Rs.50/-
0146 1833 3544 5265 7249 8399 9502
0202 1896 3720 5346 7407 8473 9545
0210 2002 3794 5384 7422 8499 9575
0340 2025 3813 5396 7431 8578 9576
0560 2258 4085 5466 7484 8584 9663
0646 2281 4146 5652 7505 8590 9776
0726 2499 4218 5722 7596 8603 9816
0748 2730 4657 5738 7637 8604 9839
0808 3007 4895 6139 7833 8843 9848
0932 3037 4905 6161 8090 8912 9960
1175 3139 4917 6190 8113 9033
1274 3281 5022 6296 8163 9264
1410 3347 5160 6443 8168 9434
1791 3362 5212 7224 8176 9472
1806 3504 5248 7237 8276 9498

DAY - VAIRAM SERIES Dr No:73
1st Prize Rs.50000/- 527850
2nd Prize Rs.7000/- 42629
3rd Prize Rs.3500/-
04730 05223 17366 27462 34875
35066 50142 70948 87889 92460
4th Prize Rs.200/-
0049 0315 3076 3867 5639 5995 6352
9130 9698 9883
5th Prize Rs.100/-
0506 0978 1125 1807 2942 3394 4197
7505 7824 8521
6th Prize Rs.50/-
0186 2721 4329 5039 6027 7837 9311
0324 2765 4355 5230 6373 7881 9408
0391 2781 4375 5333 6584 7893 9421
0646 2805 4386 5359 6642 8039 9434
0701 3088 4397 5401 6648 8106 9637
0771 3158 4446 5437 7112 8136 9691
0791 3516 4457 5462 7299 8143 9721
1134 3767 4482 5489 7421 8332 9801
1267 3806 4551 5580 7469 8426 9910
1353 3985 4560 5643 7528 8444 9941
1372 3999 4575 5749 7587 8475
1374 4059 4602 5767 7693 8570
1395 4229 4719 5805 7711 9071
2188 4235 4955 5971 7729 9159
2216 4268 4979 6005 7755 9270

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:25/11/23

DAY - NALLANERAM SERIES Dr No:214
1st Prize Rs.50000/- 463259
2nd Prize Rs.7000/- 15943
3rd Prize Rs.3500/-
02452 07680 13666 19331 37649
45557 53159 76583 78118 78810
4th Prize Rs.200/-
0238 1304 1502 2274 4521 7030 8185
8516 9145 9349
5th Prize Rs.100/-
0312 2023 2080 2846 3534 4091 5994
7205 7347 9074
6th Prize Rs.50/-
0105 1578 2705 4035 5530 7582 9056
0478 1603 2729 4173 5663 7739 9097
0547 1650 2836 4276 5710 7771 9107
0604 1788 2982 4318 5777 8147 9130
0678 1814 2992 4535 6037 8535 9194
0711 1837 3296 4717 6263 8560 9315
0807 1839 3370 4812 6294 8682 9324
0871 1880 3443 4813 6316 8690 9384
0920 1900 3479 4871 6642 8739 9386
1024 1932 3483 4938 6807 8754 9655
1103 1980 3605 5012 7100 8767
1114 2447 3678 5078 7271 8785
1246 2519 3714 5100 7315 8805
1434 2530 3932 5194 7346 8993
1577 2687 3936 5281 7576 8997

DAY - MANI SERIES Dr No:73
1st Prize Rs.50000/- 262794
2nd Prize Rs.7000/- 70443
3rd Prize Rs.3500/-
01839 12141 17354 22106 47107
50783 55186 70897 90408 94536
4th Prize Rs.200/-
0460 1177 1504 2197 3727 3786 5773
5850 8120 8622
5th Prize Rs.100/-
1028 2636 3653 8266 8648 8804 8938
9129 9781 9912
6th Prize Rs.50/-
0007 1569 3122 4119 5678 7358 8863
0201 1611 3173 4201 5704 7442 8865
0436 1613 3269 4212 5742 7530 8876
0447 1864 3314 4257 5854 7563 8893
0577 2161 3370 4501 5864 7710 9071
0649 2215 3384 4583 5992 7714 9108
0688 2338 3434 4625 6301 7828 9244
0742 2508 3440 4678 6341 7842 9271
0803 2535 3455 5051 6393 7851 9465
0866 2567 3458 5054 6522 7857 9768
1007 2583 3463 5093 6587 7859
1068 2593 3612 5123 6886 8149
1313 2746 3714 5359 6887 8199
1467 2972 3718 5539 7082 8295
1478 3100 3993 5634 7313 8439

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:25/11/23

DAY - KUMARAN SERIES Dr No:214
1st Prize Rs.50000/- 726303
2nd Prize Rs.7000/- 67412
3rd Prize Rs.3500/-
00214 23037 27876 40286 41414
50268 67242 74704 88373 95833
4th Prize Rs.200/-
0554 1634 1686 1747 2608 7824 7974
8364 8644 9848
5th Prize Rs.100/-
0631 0755 1676 1687 2308 3575 4002
7352 7658 9335
6th Prize Rs.50/-
0040 2046 3738 4749 6263 7898 9050
0209 2399 3830 4762 6403 7950 9165
0348 2550 3890 4805 6618 7970 9405
0381 2588 4067 4896 6622 8132 9468
0385 2694 4074 4916 7052 8139 9485
0415 2703 4083 5013 7096 8355 9600
0669 2705 4260 5062 7203 8394 9616
0821 2710 4276 5599 7463 8418 9748
0876 3123 4280 5671 7476 8452 9778
1031 3146 4358 5694 7580 8574 9790
1388 3156 4368 5716 7628 8615
1568 3296 4523 5794 7778 8658
1684 3622 4612 5953 7805 8667
1950 3623 4689 6080 7851 8752
1956 3627 4690 6145 7861 8968

DAY - VISHNU SERIES Dr No:214
1st Prize Rs.50000/- 235538
2nd Prize Rs.7000/- 83991
3rd Prize Rs.3500/-
07092 19506 23552 33405 39398
48216 71128 85637 90729 94084
4th Prize Rs.200/-
0435 0501 1363 1472 5128 6004 6520
6935 7686 8611
5th Prize Rs.100/-
0128 3218 3707 3920 6021 6113 6499
6961 7148 7344
6th Prize Rs.50/-
0040 1309 2504 4273 6195 7381 8377
0082 1479 2787 4507 6323 7392 8546
0105 1589 2812 4698 6445 7509 8570
0199 1659 2887 4729 6635 7524 8962
0302 1700 2896 4766 6766 7574 9419
0337 1716 2907 4822 6767 7611 9475
0584 1851 3069 4832 6897 7656 9550
0866 1859 3450 4872 6978 7733 9685
1077 1872 3549 5082 7169 7801 9889
1166 1935 3628 5470 7212 7983 9900
1170 1968 3690 5675 7230 8077
1244 2008 3840 5729 7280 8086
1252 2182 4019 5869 7307 8229
1281 2322 4030 5905 7309 8331
1289 2412 4067 6051 7366 8367

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:25/11/23

SWARNALAXMI SERIES Dr No:214
1st Prize Rs.50000/- 241428
2nd Prize Rs.7000/- 96134
3rd Prize Rs.3500/-
17378 17872 28570 39453 39640
52223 63283 74850 85158 96804
4th Prize Rs.200/-
0670 0705 0715 1389 1904 3626 5819
6502 8879 9186
5th Prize Rs.100/-
0777 0816 2383 3154 6768 7574 8006
8301 8366 8931
6th Prize Rs.50/-
0044 1446 2824 4366 5352 7034 9125
0064 1469 2909 4479 5907 7134 9149
0175 1639 3015 4603 6007 7178 9181
0306 1703 3213 4614 6077 7213 9299
0307 1745 3275 4637 6098 7270 9354
0349 1890 3358 4772 6256 7783 9477
0421 1910 3393 4786 6340 8043 9505
0501 2039 3414 4854 6348 8365 9687
0743 2164 3584 5049 6561 8389 9885
0832 2277 3896 5057 6591 8518 9943
0896 2288 3902 5114 6724 8650
1042 2338 3994 5136 6758 8665
1044 2352 4117 5153 6769 8819
1072 2782 4200 5203 6811 8933
1372 2802 4209 5316 6894 9123

DAY - LION SERIES Dr No:73
1st Prize Rs.50000/- 638459
2nd Prize Rs.7000/- 73497
3rd Prize Rs.3500/-
16797 27645 38713 49512 51257
62825 84180 84787 95347 95897
4th Prize Rs.200/-
2913 3294 3898 3927 4320 4818 5854
5986 7598 7892
5th Prize Rs.100/-
2685 3468 5062 5885 6564 6760 9290
9453 9718 9798
6th Prize Rs.50/-
0017 1667 3212 4931 6357 8146 9163
0370 1717 3273 4944 6493 8180 9241
0585 1788 3302 4996 6693 8209 9452
0614 1902 3353 5187 6750 8268 9494
0617 1906 3427 5273 6756 8488 9547
0674 1985 3440 5391 6763 8492 9697
0721 2089 3701 5414 6980 8560 9783
0810 2528 3855 5585 7033 8726 9828
0835 2684 4144 5638 7317 8847 9864
1021 2686 4328 5780 7322 8864 9885
1037 2690 4440 5926 7368 8919
1131 2847 4483 6136 7602 8953
1271 2874 4718 6168 7990 9048
1431 3071 4798 6200 8033 9071
1661 3096 4928 6353 8108 9154

# బంగాళా ఖాతంలో అల్పపీడనం

**విజయవాడ,నవంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళా ఖాతంలో దక్షణ అండమాన్ పరిసర ప్రాంతాల్లో శనివారం ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశాలు స్పష్టంగా కన్పిస్తున్నాయని విజయవాడ(అమరావతి) వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు.ఇది ఆదివారం నాటికి అల్పపీడనంగా మారే అవకాశం ఉంది.ఇది క్రమంగా పశ్చిమ- వాయవ్యదిశగా కదులుతూ బుధవారం నాటికి ఆగ్నేయ బంగాళా ఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.ఈ క్రమంలో రాష్ట్రంలో దిగువ ట్రోపో ఆవరణలో తూర్పు గాలులు వీస్తున్నాయని తెలిపారు.ఈ గాలుల ప్రభావం తీవ్రంగా ఉంటుందంటున్నారు.వీటి ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా రాబోయే రెండు రోజులుల్లో వానలు పడే అవకాశాలు ఉన్నాయి. తేలికపాటి నుంచి ఓ మోస్తరుగా ఈ వర్షాలు కురిసే అవకాశం ఉంది,



# తేజస్ యుద్ధ విమానంలో ప్రధాని

**బెంగళూరు,నవంబరు 25:** బెంగుళూరులో ప్రధాని నరేంద్ర మోడీ ఇవాళ తేజస్ యుద్ధ విమానంలో విహరించారు. బెంగుళూరులో హెచ్‌ఏఎల్ సెంటర్‌కు ఇవాళ ప్రధాని వెళ్లారు. అక్కడ తయారీ అవుతున్న యుద్ధ విమానాలు, హెలీకాప్టర్ల గురించి తెలుసుకున్నారు. తేజస్‌తయారీకేంద్రాన్ని కూడా అయన విజిట్ చేశారు.పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో డెవలప్ చేసిన తేజస్‌లో ఆయన ట్రిప్ వేశారు. బెంగళూరులో ఉన్న హెచ్ఎఎల్ కంపెనీని ఆయన విజిట్ చేశారు.

రకరకాల ఫైటర్ జెట్ల తయారీ గురించి తెలుసుకున్నారు.యుద్ధ విమానాల ఉత్పత్తి కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. తేజస్ తయారీ గురించి కూడా తెలుసుకున్నారు. హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ సంస్థ .. తేజస్ యుద్ధ విమానాలను తయారు చేస్తున్నది. లైట్ కంబాట్ వాటికి గుర్తింపు ఉన్నది. అమెరికాకు చెందిన జీఈ ఏరోస్పేస్ సంస్థతో హిందూసాన్ సంస్థ ఒప్పందం కుదుర్చుకున్నది తేజస్ విమానాలకు చెందిన మాక్3 ఇంజిన్లను హెచ్‌ఏఎల్ ఉత్పత్తి ఒప్పందం కుదుర్చుకున్నది తేజస్ వినాలకు చెందిన మాక్-3 ఇంజిన్లను హెచ్‌ఏఎల్ ఉత్పత్తి చేస్తోంది. తేజస్ యుద్ధ విమానంలో సక్సెస్ ఫుల్‌గా ఎగిరినట్లు ప్రధాని మోడీ తెలిపారు. ఆయన తన ఎక్స్ అంకౌంట్‌లో విషయాన్ని పోస్టు చేసారు. స్వదేశీ సామర్థ్యాన్ని పెంచాలన్న తన నమ్మకానికి బలం చేకూరిందన్నారు. భారత్ సత్తాపట్ల గర్వంగా ఉందన్నారు.

# బిసిల రాజ్యాధికారం బిజెపితోనే సాధ్యం

## అవినీతి రహిత తెలంగాణ కోరుకుందాం

## నిరంకుశ పాలనను తరిమి కొట్టాలి

## తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటు చేయాలి

### జనసేన అధినేత పవన్ కల్యాణ్

**తాండూరు, నవంబరు 25, ప్రభాతవార్త :** బీసీల రాజ్యాధికారం బీజేపీతోనే సాధ్యమని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. శనివారం తాండూరులో జనసేన బీజేపీ ఉమ్మడి అభ్యర్థి నేమూరి శంకర్‌గౌడ్ నేతృత్వంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో అవినీతి రహిత పాలన కోరుకుందామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీతో పాటు జనసేన పార్టీ సేవలు ఎంతో అవసరమని అన్నారు. తనకు జన్మనిచ్చిన రాష్ట్రం ఆంధ్ర అయితే, పునర్జన్మనిచ్చింది తెలంగాణ అని అన్నారు. తెలంగాణ ప్రజల రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందన్నారు. తెలంగాణలో బీసీ బిడ్డను సీఎంగా చూడాలని బీజేపీ కోరుకుంటుందని.. బీజేపీ ఎజెండాలో తాను ఒకడినని చెప్పుకొచ్చారు. బీసీలకు రాజ్యాధికారం దక్కాలన్నది నా చిరకాల కోరిక అన్నారు. బీసీల రాజ్యాధికారం బీజేపీతోనే సాధ్యమన్నారు. తెలంగాణలో బీజేపితో పాటు జనసేన అభ్యర్థులను గెలిపించుకుంటామని తెలిపారు. డబుల్ ఇంజన్ సర్కార్తోనే తెలంగాన రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, బీసీలకు సరైన గౌరవం దక్కుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడి తెలంగాణలో బీసీని ముఖ్యమంత్రి చేస్తానని హామీ ఇచ్చారని, ఇప్పటికే 31 రాష్ట్రాలలో బీసీలనే ముఖ్యమంత్రుగా, కేంద్ర మంత్రులుగా నియమించారని గుర్తుచేశారు. గద్దర్‌తో కలిసి సామాజిక తెలంగాన సాధించాలనుకున్నానని, గద్దర్ తన ఆశయాలు నెరవేరే క్షణం ఇపుడు సాకారం అవ్వబోతుందని అన్నారు. తెలంగాణ తన గుండెచప్పుడు అని.. అందుకే జనసేన పార్టీని తెలంగాణ కేంద్రంగా ప్రారంభించానని తెలిపారు. రౌడీలను, ఫ్యాక్షనిజాలను ఎదుర్కొంటున్న తాను తెలంగాణ ప్రజల కోసం ఎంతకైనా సిద్ధమేనని అన్నారు. అభిమాన నాయకుడు మోడీ దేశాన్ని ఆర్థిక శక్తిగా తీర్చి దిద్దుతున్నాడని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిరంకుశ పాలన తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. బీజేపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తాండూరులో బీజేపీ జనసేన ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకొని అభివృద్ధి సాధించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రమేష్‌కుమార్, రాష్ట్ర నాయకురాలు జయశ్రీ, ఆయా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అబిమానులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 26-11-2023, ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
చతుర్దశి మ.3.53, భరణి మ.2.05,
వ.రా.1.50-3.24,
దు.సా.4.01-4.46
శుభసమయం ఉ.7.00-7.40 అనురాధ కార్తె
రాహుకాలం సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** విజయానికి ఐకమత్యమే పునాదని బలంగా నమ్ముతారు. ఖర్చులు అదుపులో ఉంటాయి.

**వృషభం :** టాక్స్ చెల్లింపు అధికారులతో జాగ్రత్తలు అవసరం. నూతన వస్తువుల కొనుగోలు.

**మిథునం :** స్వల్పకాలిక ప్రయోజనాలు సాధించడానికి మంచిరోజు. ఇంటిలోని పోరు విసుగుపుట్టిస్తుంది.

**కర్కాటకం :** సెంటిమెంట్ వస్తుభద్రతపట్ల జాగ్రత్త వహించండి. ఏకపక్షనిర్ణయాలు లాభించవు.

**సింహం :** ఆలోచనలు మెరుగైనవే అయినప్పటికీ పనులలో జాప్యం ఏర్పడుతుంది. ధనలాభ సూచన.

**కన్య :** నిష్కారణమైన అసూయా,ద్వేషాలకు కారణం అంతుపట్టదు. ధనలాభ సూచన.

**తుల :** రహస్య సమాచారం వెలుగుచూస్తుంది. పక్షపాత ధోరణి అవలంబించే వారికి దూరంగా ఉంటారు.

**వృశ్చికం :** కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు అందుకుంటారు. మెరుగైన పనితీరును కనబరుస్తారు.

**ధనుస్సు :** మీకన్నా తక్కువ శ్రమతో అధికంగా లాభపడుతున్న వారిని గమనిస్తారు. కారణాలు అన్వేషిస్తారు.

**మకరం :** రాజకీయ నాయకులతో సఖ్యత ఏర్పడుతుంది. అలౌకిక విషయాల పట్ల ఆసక్తిని చూపుతారు.

**కుంభం :** గతంలో చేసిన పొరపాట్లను సరిదిద్దుకునే ప్రయత్నాలు చేస్తారు.

**మీనం :** ఆత్మీయ వర్గం యొక్క సూచనలను పరిగణలోనికి తీసుకుంటారు. ధనలాభ సూచన.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోలా, హైదరాబాద్

# లోయలో పడిన టిప్పర్

ఎంపీ రమేష్ చంద్ర మజ్జి చిత్రకొండ ఆసుపత్రికి వెళ్లి తీవ్ర గాయాలపాలైన క్షతగాత్రులను పరామర్శించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని అక్కడి ఆసుపత్రి వైద్యులను సూచించారు. ఈ ఘటనపై ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేశారు. క్షతగాత్రలుకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు మృతుల కుటుంబాలకు పరిహారం అందించి ఆదుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం ఒక్కో మృతుల కుటుంబానికి మూడు లక్షల రూపాయల పరిహారాన్ని ఒడిస్సా ప్రభుత్వం ప్రకటించింది. మృతులు అంతా నవంగపూర్ జిల్లా కొనసాగుమాడా గ్రామ వాసులుగా తెలిసింది.

# రాష్ట్రంలో 5 శాతానికి తగ్గిన పేదరికం

ఉన్నారంటే దానికి కారణం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సామాజిక సాధికారత అని పేర్కొన్నారు. మామను వెన్నుపోటు పొడిచి అధికారంలోకి వచ్చినట్లే, రైతులను, మహిళలను చంద్రబాబు మోసం చేశాడని, సీఎం జగన్ మాత్రం ఇచ్చిన మాటకు కట్టుబడి రుణాల మాఫీలు చేపట్టారని, అవ్వా తాతలకు పెన్షన్ దఫదఫాలుగా పెంచుతూ వస్తుండగా, వచ్చే జనవరి నుంచి రూ.3 వేల పింఛన్ సగర్వంగా అందుకోబోతున్నారని పేర్కొన్నారు. ఇప్పుడు ఆదరిస్తున్న జనమే వచ్చే ఎన్నికలకు జగన్ సైన్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సబ్బవరం జంక్షన్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు హాజరైన జన ప్రభంజనాన్ని ఉద్దేశించి స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ, సామాజిక సాధికార యాత్ర ప్రతిపక్షాలకు కలవరం కలిగిస్తూ గుండెల్లో రైళ్లు పుట్టిస్తోందన్నారు. పేదరికం విద్య, వైద్యం, వ్యవసాయానికి, సంక్షేమానికి అనర్హత కారాదని జగన్ ఆనాడు సంకల్పించారని తెలిపారు. ప్రతీ సంవత్సరం 36 బటన్‌లు నొక్కి అవినీతి లేకుండా ప్రజలకు లబ్ధి చేకూరుస్తున్నారని, అందుకు ప్రతిగా వచ్చే ఎన్నికల్లో ఒక్కసారి ఫ్యాన్ గుర్తుపై బటన్ నొక్కి జగన్ రుణం తీర్చుకోవాలని పిలుపునిచ్చారు. విశాఖ పాలనా రాజధానిగా సీఎం జగన్ ప్రకటించిన తర్వాత ప్రపంచ దిగ్గజ సంస్థలు ఉత్తరాంధ్ర ప్రాంతంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్న విషయాన్ని ప్రజలు గమనించాలని, ఈ ప్రాంతంలో నాగరికతతోపాటుగా వివిధ రంగాల్లో విశేషవృద్ధిని భవిష్యత్తులో సాధించగలుగుతామన్నారు. ప్రభుత్వవిప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ, పెందుర్తిలో జరుగుతున్న సామాజిక సాధికార యాత్ర వచ్చే ఎన్నికల్లో సాగించే జైత్ర యాత్ర అని అభివర్ణించారు.

# అన్నప్రసాదాలకు ఇంకా నాణ్యతలేని బియ్యమేనా?



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** నిత్యం లక్షమంది వరకు భక్తులు ఎంతో పవిత్రంగా స్వీకరిస్తున్న నిత్యాన్నప్రసాదానికి మరింత నాణ్యమైన బియ్యం వినియోగం ఎప్పుడనేది శ్రీవారి భక్తుల్లోప్రశ్నార్థకంగా మారింది. అన్నప్రసాదం తయారీకి వినియోగిస్తున్న బియ్యం నాణ్యతలేదనే ప్రశ్నలు గత ఏప్రిల్‌నెలలోనే వ్యక్తమయ్యాయి. అన్నం ముద్దగా ఉంటుందని, నాణ్యత లేదని భక్తుల నుండి విమర్శలు వినిపించాయి. అంతేగాకీ డయల్ యువర్ ఇఒ"లోనూ పలువురు భక్తులు ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో వితరణ చేస్తున్న అన్నప్రసాదం కోసం నాణ్యమైన బియ్యంను రైస్‌మిల్లర్ల నుంచే నేరుగా కొనుగోలుచేసేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇందుకు అవసరమైన సహకారం అందించాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆంధ్రప్రదేశ్, తెలంగాణారాష్ట్రాలకు చెందిన రైస్‌మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులతో ఏప్రిల్‌నెలలోనే సమావేశమయ్యారు. అయితే ఇప్పటి వరకు ఆ దిశగా కార్యాచరణకు నోచుకోలేదు. అన్నప్రసాదం భవనంలో రోజువారీ అవసరాలకు అనుగుణంగా 12 టన్నులపైగా బియ్యం, 8టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు. అన్నప్రసాద భవనంలో ఒకేసారి 4వేలమంది భక్తులకు భోజనం స్వీకరించేలా ఏర్పాట్లు ఉన్నాయి. సాధారణ రోజుల్లో లక్షమంది వరకు భక్తులకు అన్నప్రసాదాలు అందిస్తున్నారు. పర్వదినాలు, ప్రత్యేక రద్దీ రోజుల్లో లక్షన్నరమంది వరకు కూడా అన్నప్రసాదం నిరంతరాయంగా అందిస్తున్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటల ఆహారపదార్థాలను దాతలైన రైతులనుంచి కొనుగోలుచేయడానికి సిద్ధమయ్యారు. తిరుమలకు వచ్చిన భక్తులు ఆకలితో బాధపడకుండా నిరంతరాయంగా ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు అన్నప్రసాదాలను టిటిడి అందిస్తోంది. ఇందుకు

## రైస్‌మిల్లర్ల నుండి నేరుగా కొనుగోలు ఎప్పుడు?

2013వ సంవత్సరం నుండి 2019 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలోని రైస్‌మిల్లర్ల అసోసియేషన్ నుంచి నాణ్యమైన సోనామసూర బియ్యం టిటిడి కొనుగోలుచేసింది. 2019లో ధర్మకర్తలమండలి మార్పుతో అప్పటి పాలకమండలి ఆదేశాలతో టెండర్‌ద్వారా బియ్యం కొనుగోలుచేస్తున్నారు. టెండర్ ప్రక్రియద్వారా కొనుగోలుచేయడం ద్వారా వ్యాపారులు మిల్లర్ల నుంచి కొనుగోలుచేసి టిటిడికి సరఫరా చేస్తున్నారు. అయితే ఇకపై నేరుగా రైస్‌మిల్లర్ల నుంచి టిటిడి బియ్యం కొనుగోలుచేయాలని నిర్ణయించడం వల్ల మరింత నాణ్యమైన బియ్యం సరఫరా అవుతుందని భావించారు. గతకొంతకాలంగాటెండర్‌ద్వారా కిలో 38రూపాయలకు వ్యాపారస్థులు బియ్యం సరఫరా చేస్తున్నారు. నేరుగా రైస్‌మిల్లర్లనుండే కొనుగోలు చేస్తే మరింత ధర తగ్గవచ్చని, నాణ్యతలో రాజీఉండదని భావిస్తున్నారు. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి ప్రతిరోజూ దేశవిదేశాల నుంచి తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు ఆకలి అనేది తెలియకుండా ఎప్పటికప్పుడు రుచికరంగా నాణ్యమైన అన్నప్రసాదాలను టిటిడి అందిస్తోంది.

# నేడు వెంకన్నఆలయంలో కార్తీకదీపం

## - రేపు గరుడసేవ



**తిరుమల,నవంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీక మాసం ...పౌర్ణమి ఘడియల్లో కలియుగ వైకుంతవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో నేటి సాయంత్రం కార్తీక దీపోత్సవాలు వెలిగిస్తారు. ప్రతి ఏటా కార్తీకదీపాలను శ్రీవారి ఆలయంలో ఆగమోక్తంగా వేడుకగా జరిపిస్తారు. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత ఆలయంలో నేతిదీపాల వత్తులతో ఆలయ అర్చకులు, అధికారులు శాస్త్రోక్తంగా ఛత్రచామర ,మంగళవాయిద్యాల నడుమ ఈ నేతిదీపాలు వెలిగిస్తారు. తొలుత ఆలయంలోపల సన్నిధి నుండి బంగారువాకిలిలోపల కులశేఖరపడి, రాములవారి మేడ, ద్వారపాలకులు, బంగారు వాకిలి, వెండి వాకిలి, యోగనరసింహస్వామి ఆలయం, వరదరాజస్వామి సన్నిధి, ధ్వజస్తంభం, మహ ద్వారం, రంగనాయకుల మండపం, అఃలాండం, బేడి ఆంజనేయ స్వామి ఆలయం, పుష్కరిణి పరిసరాల్లో నేతి దీపాలు వెలిగిస్తారు. అనంతరం ఆల యంలోపల స్వామివారికి విశేష పూజలు, హారతి ఇస్తారు. ఈ సందర్భంగా ఆదివారం (నేడు) సాయంత్రం సహస్రదీపాలంకార సేవ రద్దయ్యింది. సోమవారం సాయంత్రం తిరుమలలో కార్తీక పౌర్ణమి గరుడసేవ జరగనుంది. రాత్రి 7గంటలకు మలయప్పస్వామి గరుడునిపై అధిరోహించి ఆలయ మాఢవీధుల్లో ఊరేగనున్నారు.

# చంద్రబాబు చేతిలో పవన్ కీలు బొమ్మ: పేర్నినాని

**విజయవాడ,డిసెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ చంద్రబాబు చేతిలో పూర్తిగా కీలుబొమ్మ మాదిరిగా మారిపోయాడని ఏపీ మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) ఆరోపించారు. ఆయనకు దేని గురించి అవగాహన ఉండదు, గతం గురించి తెలియదు, ఇప్పుడు ఏమీ జరుగుతుందో తెలియదన్నారు. పవన్‌కు తెలిసిందల్లా చంద్రబాబు రాయించిన స్క్రిప్ట్‌ను నాదెండ్ల మనోహర్ తెపి ్పంచుకుని డైలాగ్‌లు చెప్పినట్లు మాట్లాడటమన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబుతో కలిసి దాదాపు అయిదేళ్ళు ప్రభుత్వం నడిపావు, అతను చాలా చిన్న అవసరాలకు ఎన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాడో తెలుసా అని నాని ప్రశ్నించారు. ఆయనకు కొన్ని నిజాలు చెబుతానన్నారు. చంద్రబాబు 2014లో సీఎం అవ్వగానే హైదారాబాద్‌లో సచివాలయంలోని హెచ్ బ్లాక్‌కు రూ.ఏడు కోట్లు, వాస్తు బాగోలేదని ఎల్‌బ్లాక్ కోసం రూ.15కోట్లు, లేక్‌వ్యూల క్యాంప్ ఆఫీసు



పెడతానని రూ.19కోట్లు, చంద్రబాబు ఆఫీసులో కూర్చీలకు రూ.10కోట్లు, మదీనా గూడలోని చంద్రబాబు ఫామ్ హౌస్‌కు రూ.5కోట్లు, రోడ నెంబర్ 65లో చంద్రబాబు సొంతింటికి రూ.60కోట్లు, రోడ్డు నెంబర 42కి ఇళ్ళు మారి అద్దె ఇల్లుకు మారి రూ.50కోట్లు, ఓటు నోటు కేసులో దొరికిపోయి చంద్రబాబు అర్ధరాత్రి బెజవాడ పారిపోయి వచ్చాడన్నారు. ప్రత్యేక బసు ్స కోసం రూ.6కోట్లు, ఇరిగేషన్ ఆఫీస్‌ను క్యాంపు ఆఫీస్‌గా మార్చడానికి మరో రూ.75 కోట్లు, లంచానికి తీసుకున్న ఉండవల్లిల ఇళ్ళు మార చ్చడానికి రూ,150 కోట్లు తీసుకున్నారన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్ నాలుగేళ్ళ కాలంలో మత్స్యకారులకు 10ఫిషింగ్ బోర్డుల తెచ్చారన్నారు. చంద్రబాబు మాటలు విని పిట్టదొర మాదిరిగా పవన్ మారకూరన్నారు.

# పాలకొల్లు మున్సిపాలిటీలో అవినీతిపై రామానాయుడు ధ్వజం

## కోట్లాది రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం

## విజిలెన్స్ ఎ.సి.బి అధికారులకు ఫిర్యాదు

**ప్రభాతవార్త - ఏలూరు, పశ్చిమ** : గత కొన్నేళ్ళుగా పాలకొల్లు పురపాలక సంఘానికి పాలకవర్గం లేదు దాంతో అడిగే నాదుడు కరువయ్యాడు. ఎమ్మెల్యే ప్రతిపక్షంలో కీలక వ్యక్తి పగ్గాలు ఆయన చేతుల్లో లేవు. ఫలితంగా మున్సిపాలిటీల్లో అవినీతీ జరుగుతొందని పనులకు ఆటంకం కలుగుతోందని విమర్శలు వున్నాయి. అవే చివరకు పెరిగి ఎమ్మెల్యే కుండబద్దలుకొట్టినట్లు మీడియా ముందుకు రావల్సివచ్చింది. బదిలీ అయిన కమీషనర్‌ను అనతి కాలంలోనే మళ్ళీ అదే కుర్చీలోకి తేవటం విమర్శలకు జీవం పోసినట్లు అయ్యింది. పాలకొల్లు మున్సిపాలిటీలో ప్రజలు పన్నుల రూపంలో చెల్లించే కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అయిందని , బాధ్యులైన అధికారులకు చట్టపరమైన చర్యలు తప్పవని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు హెచ్చరించారు. ఆయన శనివారం పాలకొల్లు పురపాలక సంఘ కార్యాలయాన్ని సందర్శించి మున్సిపల్ కమిషనర్ శేషాద్రిని కలిసి పలు పనులకు సంబంధించిన వివరాలను ఆరా తీశారు. మీరు నీతి నిజాయితీగా పని చేయండి. అధికార పార్టీ నాయకులు మాటలు విని తప్పులు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు విలేకరులతో మాట్లాడుతూ పురపాలక సంఘంలో అవినీతి రాజ్యమేలుతుందంటూ ధ్వజమెత్తారు. క్వారంటెన్ పనులకు సంబంధించి కోట్లాది రూపాయల ప్రజాధనం లూటీ అయిందని దీనిపై సాక్ష్యధారాలతో ఉన్నతాధికారులతో పాటు విజిలెన్స్, ఏసీబీ, పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేశానన్నారు. ప్రధానంగా బారికేడ్లు, టెంట్లు, ముగ్గు, బ్లీచింగ్ వంటి వాటిల్లో లక్షలాది రూపాయలు అవినీతి జరిగిందని ఆరోపించారు. క్వారెంటైన్ కేంద్రంలో వాడకం నీరుకు పది లక్షలతో రెండు బోర్లు వేసి ట్యాంకర్లు ద్వారా నీటిని సరఫరా చేశారన్నారు. దీనికి ఒక ట్రిప్పుకు రూ. 1600/- లు చొప్పున రాశారని , వాస్తవంగా రూ. 300/- లు కూడా దాని పని విలువ కూడా ఉండదన్నారు. నీటిలోనే నెలకు ముప్పై నలభై



మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు

లక్షల వరకు అవినీతి జరిగిందన్నారు. లక్షలాది రూపాయలతో ఫ్యాన్లు, మంచాలు, పరుపులు, బకెట్లు సామాగ్రి కొనుగోలు చేసినట్లు రికార్డుల్లో చూపారని అవి ఎక్కడ ఉన్నాయి అని అడిగితే అధికారులు సమాధానం కూడా చెప్పడం లేదన్నారు. అప్పట్లో రూపాయి ఖరీదు చేసే వస్తువు పది రూపాయలకు బిల్లు చేస్తే కాంట్రాక్టర్లు సగం ఇవ్వాలనే ఒప్పందం జరిగినా గత కమిషనర్‌కు ఇవ్వడపోవడం వలన వర్క్ ఆర్డర్ లేదంటూ సంతకం చేయకపోవడంతోకొన్ని బిల్లులు ఆగిపోయాయన్నారు. గత కమిషనర్ లక్షల రూపాయలు అవినీతికి పాల్పడినందున సమగ్ర విచారణ జరిపిస్తే కచ్చితంగా జైలుకు వెళ్ళడం ఖాయమని ఎమ్మెల్యే రామానాయుడు స్పష్టం చేశారు. ఆగిన బిల్లుల మంజూరుకు ప్రస్తుత కమిషనర్ సంతకాలు చేయకపోవడంతో ఆయనను బదిలీ చేసి పంపించేసారని, మళ్ళీ పాత కమిషనర్‌కు, అధికార పార్టీలోని కొందరు నాయకులకు ఏ ఒప్పందం జరిగిందో తెలియదు గానీ మళ్ళీ ఆయననే తీసుకువచ్చారని ఎమ్మెల్యే ధ్వజమెత్తారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఘనంగా శనిత్రయోదశి వేడుకలు - శనీశ్వరునికి విశేషాభిషేకాలు



**శ్రీకాళహస్తి, నవంబర్ 25 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. కార్తీక మాసం కావటంతో స్థానిక భక్తులతో పాటు తమిళనాడు, కర్నాటకల నుంచి వచ్చిన భక్తులతో ఆలయం కిట కిట లాడింది. శనివారం శని త్రయోదశి కావడంతో ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. శనివారం శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. కాగా ఆలయంలో అభయ వెంకటేశ్వరస్వామి నిలువెత్తు విగ్రహం వెలసింది. ఇక్కడ స్వామికి ప్రత్యేక ఆలంకారాలు భక్తుల్ని ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. సాధారణంగా వెంకటేశ్వర స్వామి హస్తం కిందకు చూపుతుంటుంది. కానీ శ్రీకాళహస్తీశ్వరాయంలో వెలసిన వెంకటేశ్వరస్వామి విగ్రహం అభయమిస్తున్నట్లు ఉంటుంది. దీని ప్రాశస్త్యంను బాగా ప్రచారం చేస్తున్నారు. వేదపండితులు, అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడశాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిథులతో కళ కళ లాడింది. రాహుకేతుదోష నివారణ పూజలుసుమారు 4వేలకు పైగా జరిగాయి. ఇక అభిషేకాలు విశేష సంఖ్యలో జరిగాయి. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇఒ కెఎస్.రామారావు, ఆలయ ఛైర్మన్ అంజూరుతారక 'శ్రీనివాసులు ఆలయ సిబ్బంది ఆలయంలోనే తిష్టవేసి పర్యవేక్షించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయుటింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిథుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది. అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ. రామారావు ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులు తీసారు.

మరో వైపు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు క్యూలైన్లను పర్యవేక్షించారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కదలి తరంగాల్లా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వ రాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య, ఎఇఓ ఏకే ధనపాల్, సతీష్‌మాలిక్, లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు సుదర్శనం, సుబ్రమణ్యం, హరియాదవ్, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్ వారి సహచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరునికి శనిత్రయోదశి సందర్భంగా ఆలయంలో వెలసిన శనీశ్వరస్వామికి విశేషంగా షోఢశాభిషేకాలు నిర్వహించారు. దక్షిణభారత దేశంలో ఎక్కడా లేని విధంగా వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసినదివ్యక్షేత్రంలో శనీశ్వరుడు విగ్రహ రూపంలో వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనీశ్వరునికి షోఢశాభిషేకాలు అందించారు. ఈ ఆలయం వద్ద భక్తుల తాకిడి అధికంగా కనబడింది.

అయితే దళారుల ఆట కట్టించుటకు అధికారులు సిసి కెమెరాలను పరిగణలోకి తీసుకున్నారు.

## ప్రధాని మోడీ రాకకు ముందే భద్రతలో విషాదం !

# నడకమార్గంలో ఇంటెలిజెన్స్ డిఎస్పీ కృపాకర్ గుండెపోటుతో మృతి

**తిరుమల,నవంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** భారతప్రధానమంత్రి నరేంద్రమోదీ రెండురోజుల తిరుమలపర్యటనలో బందోబస్తు విధులకు వచ్చిన ఇంటెలిజెన్స్ (ఐఎస్‌డబ్ల్యు)డిఎస్పీ కృపాకర్(59) గుండెపోటుతో మృతి చెందాడు. భద్రతా విధుల్లో భాగంగా శనివారం ఉదయం చంద్రగిరి సమీపంలోని శ్రీవారిమెట్లమార్గంలో ఆయన భద్రత పర్యవేక్షణలో భాగంగా తోటి ఐఎస్‌డబ్ల్యు పోలీసు సిబ్బందితో కలసి కాలినడకన తిరుమలకు వస్తుండగా 1,805వ మెట్ల వద్ద తీవ్ర గుండెపోటుకు గురయ్యాడు. అక్కడే ఉన్న భద్రత సిబ్బంది, తోటి సిబ్బంది అతనిని తిరుమల అశ్వనీఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే ప్రాణాలుకోల్పోయాడు. ప్రధాని మోదీ భద్రత విధులకు తిరుపతి-తిరుమలకు వచ్చాడు. తన విధి నిర్వహణలో ఆయన ఉన్నపుడే గుండెపోటుకు గురై ప్రాణాలు కోల్పోయాడు. ఆయన స్వస్థలం విజయవాడ సమీపంలోని పోరంకి. ఈ విషాదసంఘటనతో తిరుపతి జిల్లా పోలీసులు దిగ్భ్రాంతికి గురయ్యారు. సమాచారాన్ని డిఎస్పీ కుటుంబసభ్యులకు తెలిపారు. మృతదేహాన్ని తిరుపతి ఎస్వీ వైద్యకళాశాలకు తరలించారు. డిఎస్పీ మృతితో రాయలసీమ అనంతపురం రేంజి డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి, తిరుపతి జిల్లా ఎస్పి పి.పరమేశ్వరరెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.

# శివయ్య భక్తులకు మెరుగైన సదుపాయాలు

## నేడు చొక్కాణి ఉత్సవం - పర్యవేక్షణలో ఛైర్మన్, ఇఓలు



ఆలయంలో ఏర్పాట్లును పర్యవేక్షిస్తున్న ఇఓ రామరావు తదితరులు

**శ్రీకాళహస్తి, నవంబర్ 25 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి విచ్చేసే భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని ఆలయ ఇఓ కెఎస్.రామారావు సంబందిత అధికారులకు ఆదేశించారు. ఈసందర్భంగా శనివారం ఆయన ఆలయంలోని స్వామిఅమ్మర్లను దర్శించుకున్నారు. భక్తులతో చర్చించి దేవస్థానం సదుపాయాల గురించి తెలుసుకున్నారు. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు మంచినీటి సదుపాయంతోపాటు స్టీల్‌గ్లాసులను ఏర్పాటు చేయాలని, అష్టోత్తరలింగం వద్ద ఎలాంట ఇబ్బందులు లేకుండా ఒకటే క్యూలైన్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భక్తులందరు ఒకేసారి బయటకు వచ్చేందుకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ఇక రెండోగేటు వద్ద ఉన్న లగేజి కౌంటర్ పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో భక్తులు కార్తీకదీపాలు వెలిగించేందుకు ప్రత్యేక షెడ్లను ఏర్పాటు చేశామని ఇక్కడి ఏర్పాట్లును పర్యవేక్షించారు. ఎంతో భక్తి శ్రద్దలతో మహిళలు దీపాలు వెలిగించుకోవడం కోసం ప్రత్యేకంగా కార్తీక దీపాల షెడ్డును పరిశీలించి దీపాలు వెలిగించేటపుడు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేలా సెక్యూరిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆలయంలోపారిశుద్యంపై ప్రత్యేక శ్రద్ద వహించాలని ఆలయానికి వచ్చే సామాన్య భక్తునికి సులభంగా దర్శనం అయ్యేలా చూడాలన్నారు. ప్రతి శని, ఆది, సోమ వారాలతో పాటు ప్రస్తుత కార్తీకమాసంలో భక్తుల సంఖ్య అధికంగా ఉంటుందని ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పర్యవేక్షించాలని ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఆలయంలోను, వెలుపల ఉన్న శివలింగాల వద్ద దీపాలు వెలిగించకుండా గేట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆలయంలో వెలసిన పరివారదేవతలకు పూలమాలలు ఉన్నాయా?లేవా.. ఎవరైనా దీపాలు వెలిగిస్తున్నారా? అని పరిశీలిస్తున్నారు. పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుకుని ఉన్న జీవనదిగా ఉన్న స్వర్ణముఃనదీ హారతులు వచ్చేనెల 12వతేదీన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందుకు సంబందించి ఏర్పాట్లును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తులకు సర్వదర్శనంతో పాటు సుదర్శనం సత్వరం అయ్యేలా చర్యలుతీసుకుంటామన్నారు. అంతేకాకుండా నేడు జరిగే చొక్కాణి ఉత్సవానికి సంబందించి ఏర్పాట్లును చర్చించారు. అనంతరం కార్తీకపౌర్ణమి సందర్భంగా ఆలయంలో దీపాలు వెలిగించేందుకు, స్వామిఅమ్మవార్ల దర్శనానికి వేలసంఖ్యలో భక్తులు వస్తారని అందరికి సత్వర దర్శనం అయ్యేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు ఆయనతో పాటు ఈఈ నూకరత్నం, సూపరింటెండెంట్ నాగభూషణంయాదవ్, సిసి హరి సిబ్బంది పాల్గొన్నారు. 30వేల మంది స్వామిఅమ్మవార్ల దర్శనం.. శనివారం స్వామిఅమ్మవార్ల దర్శనానికి సుమారు 30వేల మంది వరకు శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి తరలి వచ్చారు. శనివారం వేకువ జాము నుంచి పట్టణంలో జనం సందోహం కనిపించింది. ఓ వైపు బస్సులు, మరో వైపు రైళ్ళు, ఇంకో వైపు తమ సొంత కార్లలో జనం తండోపతండాలుగా తరలి వచ్చారు. దీనికి తోడు శబరిమలకు వెళ్ళు భక్తులు తిరిగి వచ్చే భక్తులతో ఆలయం కిట కిట లాడింది. కార్తీకమాసం కావడంతో అటు కర్నాటక, ఇటు తమిళనాడుల నుంచే కాకుండా ఉత్తర భారత దేశం నుంచి కూడా జనం పోలోమని తరలి వచ్చారు. దాంతో ఆలయంలో భక్తుల సందడి చోటు చేసుకుంది. ఓ వైపు రాహుకేతుదోష నివారణ పూజల భక్తులు, మరో వైపు స్వామి అమ్మవార్ల దర్శనాలకు వచ్చే భక్తులతో ఆలయం కిట కిట లాడింది. శ్రీకాళహస్తీశ్వరుడు అభిషేక ప్రియుడంటారు. శనిత్రయోదశి సందర్భంగా శనివారం వచ్చిన భక్తులు అభిషేకాలు చేయించుకోవటానికి చొరవ చూపారు. దాంతో అధికారులు వచ్చిన భక్తులను నిరాశ పరచకుండా అనుమతించారు. మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 55, సుప్రభాతసేవ 17, చండీహోమం 12, స్వామిఅమ్మవార్ల అభిషేకాలు 108, శనీశ్వరస్వామిఅభిషేకాలు 235, మృత్యుంజయ స్వామి అభిషేకాలు 5, రుద్రహోమం 1, గోపూజ 7, నిత్యకళ్యాణోత్సవం 12, అర్చనలు 114 మంది భక్తులు పూజలు నిర్వహించుకున్నారు. ఇక శీఘ్రదర్శనం 1145మంది, ప్రత్యేకదర్శనం 2681మంది నిర్వహించుకోగా, ప్రసాదాలు జిలేబి 396, లడ్డు 12914, వడ 2767, పులిహోర 6467, పెద్దలడ్డులు 231 విక్రయించారు. ఇక కేశఖండనలు 25 జరిపించుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలకు భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తుంది. ఈ నేపథ్యంలో శనివారం సుమారు 4553 రాహుకేతుదోష నివారణ పూజలు జరిగాయి. వీటిలో రూ.500 పూజలు 2753, రూ.750 పూజలు 1068, రూ.1500పూజలు 342, రూ.2,500పూజలు 292, రూ.5వేల పూజలు 93 జరిగినట్లు ఆలయాధికారులు తెలిపారు.

# అదుపుతప్పి బస్సు బోల్తా, ఒకరు మృతి

## - వివాహావేడుకలకు హాజరై వస్తుండగా ప్రమాదం

## - పది మందికి తీవ్ర గాయాలు



**చింతపల్లి ప్రభాతవార్త:** చింతపల్లి మండలంలో లగ్జరీ బస్సు అదుపుతప్పి బోల్తా పడి ఒకరు మృతి చెందిన సంఘటన చింతపల్లి మండలంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్ఐ సతీష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ కుంట్లూరు, హయత్ నగర్‌కు చెందిన వారు గుంటూరు జిల్లా వినుకొండ పెళ్లికి హాజరై తిరుగు ప్రయాణంలో హైదరాబాద్‌కి వెళుతున్న తరుణంలో ప్రైవేట్ లగ్జరీ బస్సు అదుపు తప్పి చింతపల్లి మండల కేంద్రం నాగార్జున సాగర్ - హైదరాబాద్ హైవే లారీ అసోసియేషన్ ఆఫీస్ వద్ద రోడ్డుపై బోల్తా పడింది. బస్సులో సుమారుగా 40 మంది ప్రయాణికులు ప్రయాణిస్తుండా, ప్రమాదంలో సప్పిడ భారతమ్మ(65)అక్కడికక్కడే తీవ్ర గాయాలతో మృతి చెందారు. పది మందికి తీవ్ర గాయాలైన్నాయి. క్షతగ్రాతులను మెరుగైన వైద్యం కోసం కొందరిని చింతపల్లిలోని ప్రభుత్వం ఆసుపత్రికి, మరికొందరిని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. డ్రైవర్ అయినా మొగల్ గఫర్ బేగ్ అనునతడు బస్సును అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి, అదుపు చేయలేక బస్సు రోడ్డుపైన బోల్తా పడవేసినట్టు, దాంతో ఈ ప్రమాదం జరిగినట్లుగా తెలిపారు. మృతురాలు యొక్క పెద్ద కుమారుడైన సప్పిడి వెంకటరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలలో మద్యం ఏరులై పారుతున్నది. మంచినీళ్లు దొరకని గ్రామం ఏదైనా ఉందేమోకానీ, మద్యం దొరకని గ్రామం లేదంటే అతిశయోక్తి కాదు. పాలకుల అసమర్థత, అవినీతి అక్రమార్జనపాతంతో మద్యం రక్కసి అదుపు తప్పిపోతున్నది. దీంతో విపరీతంగా మద్యం సేవించి ఆ మత్తులో సొంత కుటుంబ సభ్యులనే విచక్షణారహితంగా హత్య చేస్తున్న సంఘటనలూ చోటుచేసుకుంటున్నాయి. మరి కొందరు మద్యంమత్తులో ఏమీ తెలియని స్థితిలో ఆత్మహత్యలకు పాల్పడుతుండటం, మద్యానికి డబ్బులు ఇవ్వడంలేదన్న ఆగ్రహంతో కన్నవారిని కడతేరుస్తున్న సంఘటనలూ వెలుగు చూస్తున్నాయి. ఏకంగా కొందరు రాజకీయ నాయకులే మద్యంవ్యాపారంలో భాగస్వాములు కావడంతో చాలా ప్రాంతాలలో అధికారులు చేతులెత్తేసే పరిస్థితి నెలకొన్నది. ఆంధ్రప్రదేశ్‌లో దశలవారీ మద్య నిషేధాన్ని అమలు చేస్తామని ప్రకటించిన ఆ రాష్ట్రప్రభుత్వం ఈ విషయాన్నే పూర్తిగా మరచిపోయింది. అక్కడి ప్రభుత్వం మద్యం ఆదాయాన్నే పెంచుకునేందుకు అన్ని రకాల ఆదాయ మార్గాలను అన్వేషిస్తున్నది. ఆ రాష్ట్రంలో బీపీలిక్కర్ విక్రయాలు సైతం విచ్చల విడిగా సాగుతున్నాయి. దీనికి కర్ణాటకలో అక్కడి రాజకీయనాయకులు సహకరిస్తున్నారనే ప్రచారమూ లేకపోలేదు. ఇక తెలంగాణలో మద్యం విక్రయాలే రాష్ట్ర ప్రభుత్వానికి ప్రధాన ఆదాయ వనరుగా మారాయి. బీప్ లిక్కర్ కూడా బహిరంగ మార్కెట్లో విచ్చలవిడిగా లభిస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇవేకాకుండా బెల్టుషాపులు కూడా మద్యం ప్రియులకు అధికారిక అడ్డాలుగా మారాయి. ఒకనాడు మద్యం వ్యాపారులంటేనే ఎంతో చులకన భావం ఉన్న సమాజంలో ప్రస్తుతం వారిని రాజకీయ నాయకులు పక్కన కూర్చోబెట్టుకునేంతగా పరిస్థితులు మారాయి. ప్రస్తుతం ఏ ఎన్నికవచ్చినా ఏ పార్టీ కూడా ఎన్నికల మేనిఫెస్టోలో మద్య నిషేధం అంశాన్ని కనీసం ప్రస్తావన తేవడానికి కూడా జంకేంతగా మద్యం, రాజకీయ బంధం పెన వేసుకుపోయాయనడంలో ఆశ్చర్యం లేదు.

# మరుగున పడిన మద్య నిషేధం నినాదం

**వేదాంతాచారి**

ఏ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగినా ప్రధాన రాజకీయ పార్టీలన్నీ మేనిఫెస్టోను ప్రకటిస్తాయి. మేనిఫెస్టో రూపకల్పనకు అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశాలను అందులో చేరుస్తాయి. సీనియర్ రాజకీయ నాయకులు, నిపుణులు, మేధావులతో ప్రత్యేకంగాకమిటీలు ఏర్పాటుచేసి వారిచ్చిన సూచనలు, సలహాలతో మేనిఫెస్టోకు తుది రూపం ఇస్తాయి. ఎన్నికలలో గెలిచి తమ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఈ మేనిఫెస్టోలో స్పష్టంగా ప్రజలకు తెలియజేస్తాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు జరిగే ప్రతిసమయంలోనూ మద్యనిషేధం అంశంప్రధాన అంశంగా మారేది.అయితే, తెలంగాణ అసెంబ్లీకి ఈనెల 30న జరుగనున్న ఎన్నికలకు సంబంధించి అసలు ఈఅంశం ప్రస్తావనే లేకపోవడం గమనార్హం. గతంలో కేవలం మద్యపాన నిషేధం అంశం ప్రాతిపదికగానే పలురాజకీయ పార్టీలురాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన సందర్భాలు సైతం ఉన్నాయి. ముఖ్యంగా మహిళా ఓటర్లు మద్యపానం నిషేధం అంశాన్ని ఏ పార్టీ ఎన్నికల అజెండాగా మారిస్తే ఆ పార్టీకి ఓట్లు వేస్తారని రాజకీయ నాయకులు బలంగా నమ్ముతారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు ముహూర్తం సమీపిస్తున్న వేళ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ, బీజేపీలు మేనిఫెస్టోలను ఇప్పటికే ప్రకటించాయి.అయితే, ఈ పార్టీలన్నీ అభివృద్ధి, సంక్షేమ పథకాలను మేనిఫెస్టోలో అధిక ప్రాధాన్యత ఇచ్చి మద్యపాన నిషేధం అంశాన్ని విస్మరించడంపై సర్వత్రా చర్చజరుగుతోంది. ఈ మూడుపార్టీలు కూడా ఇప్పటికే మేనిఫెస్టోలో పొందుపరచిన అంశాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయి. ఎన్నికలు వచ్చాయంటే అన్ని రాజకీయ పార్టీలు మేనిఫెస్టోల రూపకల్పనపైనే దృష్టి సారిస్తాయి. ఎందుకంటే మేనిఫెస్టోలే ఆయా రాజకీయ పార్టీలకు విజయ సోపానాలు.ఏ పార్టీ ఎన్నికల్లో ఏ హామీ ఇచ్చింది? వాటితో తమకు కలిగే ప్రయోజనం ఏంటి ? వాటిని ఎలా అమలు చేస్తుంది? అనే అంశాలను ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకునే ముందు లోతుగా ఆలోచిస్తారు. అందుకే ఆయా రాజకీయ పార్టీలు తమ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకటనకు ముందు సుదీర్ఘ కసరత్తు చేస్తాయి. విశేష రాజకీయ అనుభవం కలిగిన రాజకీయ నేత లేదా మేధావితో కూడిన ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తాయి.అధికారంలో ఉన్న పార్టీ గత ఎన్నికల సమయంలో మ్యానిఫెస్టోలో ప్రకటించిన అంశాలను ఏ విధంగా అమలు చేసిందీ ప్రజలకు వివరించడం తోపాటు కొత్తగా అమలుచేయబోయే అంశాలను ప్రకటిస్తుంది. అలాగే, ప్రతిపక్ష పార్టీలు అధికార పార్టీ గత మ్యానిఫెస్టోలో ప్రజలకు ఎలాంటి హామీలు ఇచ్చింది ? వాటిని ఎంత మేర



అమలు చేసింది? అమలు చేయని హామీలు ఏంటి? వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తాయి. తెలంగాణ ప్రభుత్వానికి మద్యం అమ్మకాలు ప్రధాన ఆదాయ వనరుగా మారాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదేళ్లలో మద్యం అమ్మకాల ద్వారా ఏకంగా రూ.2 లక్షల కోట్ల ఆదాయం ప్రభుత్వ ఖజానాకు సమకూరినట్లు లెక్కలు చెబుతున్నాయి. అందులోనూ గత ఆగస్టులోనే రికార్డుస్థాయిలో తెలంగాణ ప్రభుత్వానికి ఆదాయం సమకూరినట్లు అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి. అందులోనూ 2021 సంవత్సరం నుంచి మద్యం అమ్మకాల ద్వారా వస్తున్న ఆదాయం ప్రతియేటా రూ.30వేల కోట్ల మార్కు దాటుతోంది.రాష్ట్రంలో ఇప్పటికే ఉన్నవైన్సులు,బార్లతో పాటు కొత్తవి ఏర్పాటు చేయడం, గ్రామాల్లో బెల్టు షాపులను చూసీ చూడనట్లు వదిలేయడం, అధికారులకు టార్గెట్లు పెట్టి మరీ అమ్మించడం,మద్యం ధరలు పెంచడంతోసర్కారుకు ఆదాయం వెల్లువలా వస్తోంది. గత ఏడు సంవత్సరాల్లో మద్యం అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయంతో పోలిస్తే ఈ రెండేళ్లలో ఆ ఆదాయం సుమారు రెండింతలు పెరిగింది.అదిమాపోంతులకు చేరినా ఆశ్చర్యపోనవసరం లేదు. తెలంగాణవ్యాప్తంగా 2620మద్యం షాపులతోపాటు వెయ్యికిపైగా బార్లు, క్లబ్బులు, టూరిజం హోటళ్లు ఉన్నాయి. వాటిలో మద్యం అమ్మకాలు రెట్టింపయ్యాయి. ఆదాయం మూడింతలైందని లెక్కలు చెప్తున్నాయి. 2016-17 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణలో రూ. 14,184 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. సర్కారుకు కూడా అదే స్థాయిలో ఆదాయం సమకూరింది. 2.72 కోట్ల ఐఎంఎల్ లిక్కర్ కేసులు, 3.36 కోట్ల బీర్‌కేసుల అమ్ముడుకాగా గత ఏడాది 3.51కోట్ల లిక్కర్ కేస్‌లు, 4.78 కోట్ల బీర్‌కేసులు అమ్ముడయ్యాయి.దీంతో ప్రభుత్వ ఖజానాకు రూ.35 వేలకోట్ల ఆదాయం వచ్చింది. ప్రస్తుతం రాష్ట్రంలోరోజుకు సుమారుగా రూ.110కోట్ల మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు అధికారులు చెప్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కేవలం ఐదు నెలల్లోనే రూ.15,346 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరగడం విశేషం. మరోవైపు, రాష్ట్రంలో కొత్త వైన్స్, బార్లకు తెలంగాణ ప్రభుత్వం భారీగా అనుమతులు ఇస్తోంది. గత ఏడాదిన్నర కాలంలో కొత్తగా 604వైన్స్ షాపులకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.అంతకుముందే కొత్తగా 159 బార్లను నడిపేందుకు అనుమతులు జారీచేసింది. దీంతోపాటు మద్యం దుకాణాల వేలంను సైతంపెంచిన కారణంగా ప్రభుత్వ ఖజానాకు ప్రతీయేటా భారీగా ఆదాయం సమకూరుతోంది. స్వాతంత్య్రం సిద్ధించిన తరువాత 1947అక్టోబర్ ఒకటో తేదీనుంచి అప్పటి మదరాసు ప్రభుత్వం మద్యనిషేధాన్ని విధించింది. అందులో భాగంగా ఆంధ్ర,రాయలసీమ ప్రాంతాల్లో అనాడే దీనినివిజయవంతంగా అమలు చేశారు. మద్యపానం వల్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరించి చెప్పడంలోనూ మరోపక్క అక్రమంగా మద్యం తయారు చేసేవారిపై ఉక్కుపాదం మోపడంలోనూ ఆనాటిప్రభుత్వం సమర్థవంతంగా వ్యవహరించింది.కానీ,1960 ప్రాంతంలో రాజకీయ జోక్యం పెరగడంతో మద్య నిషేధాన్ని అమలు చేయడం కష్టతరంగా మారింది. సారా తయారీదారులు కొందరు రాజకీయ నాయకుల అండదండలతో నిషేధానికి తూట్లు పొడవటం ప్రారంభించారు.మద్యనిషేధం వల్ల రాష్ట్ర ప్రభు త్వం ఎంతో ఆదాయాన్ని కోల్పోతుందనీ, దానిని ఎత్తివేయాలనే వాదనను లేవదీశారు. అయితే, అప్పటికే తెలంగాణ ప్రాంతంలో నిషేధం అమలులో లేకపోవడం అక్కడ ఆదాయం ఆనాటికే రూ.59 కోట్ల వరకు ఉండటం ఒకే రాష్ట్రంలో ఒకదగ్గర నిషేధం మరొక చోట నిషేధం లేకపోవడం వంటి కారణాలతో తర్జనభర్జనల అనంతరం 1969లో మద్యనిషేధానికి మంగళం పాడారు. దీంతో ఆదాయం ఆనాడే రూ.100 కోట్లకు చేరుకున్నది. దీంతో ప్రభుత్వానికి అతిసులభమైన ఆదాయ మార్గంగా మద్యం పరిణమించింది. ఎన్నికల్లో కూడా ఇది కీలకమైంది. నియోజకవర్గాల్లో ఎన్ని మంచి పనులు చేసినా ఎంత డబ్బు వెదజల్లినా సారాపంచకపోతే గెలుపు అసాధ్యమనే పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయికి మద్యం ఎదిగిపోయింది. 1990లో ఆనాటి గవర్నర్ మరి కొందరు ప్రజాస్వామ్య వాదులు ముఖ్యంగా మహిళలు మద్యానికి వ్యతిరేకంగా ఉద్యమించారు.ఉద్యమ తీవ్రతను గ్రహించిన ఆనాటి ముఖ్యమంత్రి కీ.శే. విజయ భాస్కరరెడ్డి 1994 ఏప్రిల్ 1నుంచి సారాను నిషేధించి పాక్షికంగా మద్యనిషేధాన్ని విధించారు. కానీ అప్పటికే రూ.600 కోట్ల ఆదాయం మద్యనిషేధం కారణంగా రాష్ట్ర ప్రభుత్వం కోల్పోతుందని కొందరు అధికారులు గగ్గోలుపెట్టారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉంటూ అధికార పీఠం అధిష్టించేందుకు ఆరాటపడుతున్న తెలుగుదేశం నేత స్వర్గీయ ఎన్టీ రామారావు పాక్షిక మద్య నిషేధంతో ఆశించిన ఫలితాలు రావనీ, సంపూర్ణ మద్యనిషేధమే సరైన పరిష్కారమని పిలుపునిచ్చారు. ఆ ఎన్నికల్లో సంపూర్ణ మద్యనిషేధం నినాదం తెలుగు దేశం పార్టీకి ఎంతగానో ఉపయోగపడింది. తెలంగాణలో మద్యపానానికి అలవాటు పడుతున్న వారిసంఖ్య రోజు రోజుకూ పెరుగుతుండటం ఆందోళన కలిగించే అంశం. అందులోనూ ఎన్నికల సీజన్ వచ్చిందంటే మందు బాబులకు పండుగే. గత ఏడాది జరిగిన మునుగోడు ఉపఎన్నిక ఇందుకు ఉదాహరణ. గత ఏడాది సెప్టెంబర్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా ఎక్సైజ్ శాఖకు మద్యం విక్రయాల ద్వారా రూ.2700 కోట్లు సమకూరగా, ఒక్క అక్టోబర్ నెలలోనే ఈ అమ్మకాలు ఏకంగా రూ.3037 కోట్లకు చేరుకున్నాయి. ఇందులో ఒక్క మునుగోడులోనే ఏకంగా రూ.300 కోట్ల మేర మద్యం అమ్మకాలు జరిగాయన్నది వాస్తవం. దీన్నిబట్టి చూస్తే ఇక ప్రస్తుతం తెలంగాణ అసెంబ్లీకి జరుగనున్న ఎన్నికల్లో ఎన్ని వేల కోట్ల మద్యం విక్రయాలు జరుగుతాయో ఊహించుకోవచ్చు. ●

# సొరంగ విషాదం!

ఉత్తరాఖండ్

**ఎ.వి.వి ప్రసాద్**

వారు నిజంగానే మృత్యుంజయులు. ఊహించని విధంగా ప్రమాదంలో చిక్కుకొన్నారు. రెండువారాల పాటు ఏక్షణంలో ఏం జరుగుతుందో తెలియని ప్రాణభయంతో అల్లాడారు. చివరికి తమను బయటకు తెచ్చేందుకు అధికారులు అనుక్షణం ప్రయత్నిస్తున్నారని తెలుసుకొని తెప్పరిల్లారు. సొరంగం నుంచి బయటకు వెళ్లేందుకు మార్గం ఏర్పడిందన్న విషయం తెలియగానే మళ్లీ ఊపిరి పీల్చుకొన్నారు. కొన ఊపిరితో రోజులు నెట్టుకొస్తున్న ఆ 41మంది కార్మికులకు ప్రతి క్షణం యమగండంలా గడిచింది. మొన్న శుక్రవారం ఉదయానికే వారు బయటకు రావలసి ఉంది. కానీ చివరిక్షణంలో తలెత్తిన అవాంతరాలవల్ల మళ్లీ కొంచెం ఆలస్యమైంది కానీ చివరికి మంచి ఫలితమే లభించే అవకాశం ఉంది. ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో దీపావళిరోజు ఆదివారం తెల్లవారుజామున నిర్మాణంలో ఉన్న ఓ సొరంగం హఠాత్తుగా కూలిపోవడంతో దానిలో పని చేస్తున్న 41మంది కూలీలు అందులో చిక్కుకుపోయారు. వారిలో వివిధ రాష్ట్రాలకు చెందిన వారున్నారు.ఆ టన్నెల్‌లో 270మీటర్ల లోపల, 30మీటర్ల పరిధిలో వారంతా చిక్కుకుపోయారని అధికారులకు తెలిసింది కానీ, వారిని ఎలా బయటకు రప్పించాలో 48గంటల తర్వాత కానీ అర్థం కాలేదు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందామని అనుకొంటున్న దశలో కూడా, సొరంగంలో ఉన్న కార్మికులు ఏ పరిస్థితిలో ఉన్నారో, అసలు ఉన్నారో లేదో కూడా కనుగొనలేని దుస్థితి.లోపల చిక్కుకొన్న కూలీలకు ఆహారం,ఆక్సిజన్ అందించడానికి కూడా చాలా సమయమేపట్టింది. అదృష్టంకొద్దీ వారందరు కొనఊపిరితో ఉన్నా ఆక్సిజన్‌ను అందుకోగలిగారు. అదొక భయంకరమైన పరి స్థితి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్‌డిఆర్ఎఫ్), అగ్నిమాపక దళం, 108ఎమర్జెన్సీ, బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్, ఇండో- టిబెటన్ బోర్డర్ పోలీసులు, ఇంకా వివిధ విభాగాల అధికారులు ఇతర సిబ్బంది హుటాహుటిన రక్షణ కార్యక్రమాలు ప్రారంభించారుగానీ, ఆ సంస్థలు వాటి సిబ్బంది మధ్య తగిన సమన్వయం లోపించడంతో సొరంగంలోని కార్మికుల పరిస్థితి తెలియడానికే మూడురోజులు పైగా పట్టింది.ఉత్తర కాశీలోని యమునోత్రి జాతీయరహదారి కింద ఈ సొరంగం తవ్వుతున్నారు. సిల్క్యారాలో నాలుగున్నర కిలోమీటర్ల పొడవున నిర్మిస్తున్న ఈ సొరంగం హఠాత్తుగా కుప్పకూలడంతో దాదాపు 150 మీటర్ల భాగంలో పనిచేస్తున్న కార్మికులు ఆ శిథిలాల కింద చిక్కుపడిపోయారు.కుప్పకూలిన శిథిలాల కింద ఎక్కడ ఎంతమంది కార్మికులు చిక్కుపడ్డారో కూడా తొలుత తెలియరాలేదు. వెడల్పయిన స్టీలుపైప్‌లను లోపలికి పంపి నెమ్మదిగా ఆ కార్మికులందరిని బయటకు తేవాలని తొలుత భావించిన అధికారులకు ఆ తర్వాత మరో 48 గంటలకు గాని అదిఎంత కష్టమైనదో అర్థంకాలేదు. శిథిలాలను తొలగించి కార్మికులను బయటకు



పైప్‌లైన్ వేసిన సొరంగం

రప్పించాలని అధికారులు తొలుత అనుకొన్న ప్రణాళిక వల్ల తగిన ప్రయోజనం చేకూరకపోవచ్చని అర్థమవడంతో పైపులను పంపాలనే నిర్ణయానికి వచ్చారు. డ్రిల్లింగ్‌పనులు జరుగుతుండగా టన్నెల్‌లో మరికొంత భాగం విరిగిపడడంతో కార్మికులు పూర్తిగా కదలలేని పరిస్థితి ఏర్పడింది. మట్టి పెళ్లలు పడడంతో కొందరు గాయపడినట్లు కూడా తెలిసింది. బీహార్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్,పశ్చిమబెంగాల్,ఒడిశా, హిమాచల్‌ప్రదేశ్‌కు చెందిన వలస కార్మికులు వారిలో ఉండడంతో ఆయా రాష్ట్రాల నుంచి సొరంగ ప్రాంతానికి వచ్చేవారి సంఖ్య కూడా పెరిగింది. దానితో సహాయ కార్యక్రమాలకు కొంతమేర అంతరాయం వాటిల్లింది. సొరంగంలో చిక్కుకుపోయిన వారిలో గబ్బర్ సింగ్‌నేగి అనేసూపర్ వైజర్ కూడా ఉండడం తో అతడు కొంచెం తెలివిగా ప్రవర్తించి పైన ఉన్నఅధికారులతో కాంటాక్ట్ కావడానికి ప్రయత్నించడంతో వారంతా సజీవంగా ఉన్నారనే విషయం తెలిసింది.ఆ విషయం తెలియడానికి కూడా ఐదురోజులు సమయం పట్టింది.కేంద్రమంత్రివికెసింగ్ సొరంగం వద్దనే కూర్చొని నిరంతరం సహాయ చర్యలను పర్యవేక్షించడం ప్రారంభించాక పనులుస్పీడందుకొన్నాయి. సొరంగ శిథిలాల్లో 57 మీటర్ల పొడవునా పైప్‌లు వేయాలనే ప్రయత్నంలో గతశుక్రవారం (24, నవంబరు) సాయంత్రానికి అంతా సజావుగానే సాగుతున్నదని భావించారు గాని చివరలో మళ్లీఆటంకాలు ఎదురయ్యాయి. పైప్‌ను వేసే మార్గంలో ఏవో కొన్ని ఇనుప పట్టీలు అడ్డుతగలడంతో పనులు నిలిచిపోయాయి.కొన్నిగంటల పాటు శ్రమించి ఆ ఇనుప పట్టీలను తొలగించిన తర్వాత మళ్లీ డ్రిల్లింగ్ ప్రారంభించారు కానీ అటువంటి అవాంతరాలే మళ్లీ ఎదురయ్యాయి. మరో 12మీటర్లు పైప్‌లు ముందుకు వెళ్తే కార్మికులు వాటి ద్వారా బయటకు రావొచ్చని అంతాభవించారు. కానీ అదే చివరికి చాలా ఆలస్యమైంది.కొండపై నుంచి కిందకు తవ్వకం చేపట్టడం ద్వారా కార్మికులను బయటకు తేవొచ్చని ఒక దశలో భావించారుగానీ,శిథిలాలు వారిపై పడితే ముప్పుశాతం పెరగవచ్చని భావించి పైప్‌లైన్ మార్గాన్నే అనుసరించారు. 25టన్నుల బరువైన భారీడ్రిల్లింగ్ యంత్రం వేదికకు పగుళ్లుఏర్పడడం కూడా అధికారులను కొంత భయపెట్టింది. ఆలస్యమైనా, అన్ని అవాంతరాలను దాటుకొని ముందుకు రావడం అందరిలో సంతోషం కలిగించింది. ఇంతటి భారీ నిర్మాణాలు జరిపినప్పుడు ఎన్నోజాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది. అయితే ఈ సొరంగ నిర్మాణంలో కొన్ని నిబంధనలు పక్కనపెట్టారనీ, అందుకే మధ్యలోనే కూలిపోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. కార్మికులు సజీవంగా ఉన్నారు గనుక, సహాయ కార్యక్రమాలు సఫలమవుతున్నాయి గనుక పరవాలేదు కానీ,లేకుంటే ఎందరి ఆర్తనాదాలు మిన్నంటి ఉండేవో మరి!ప్రభుత్వాలు అధికారులు నిబంధనలు ఉల్లంఘించకుండా నిర్మాణాలు చేపట్టాలి. ప్రాజెక్టు కంటె ప్రజల ప్రాణాలు ముఖ్యమనే విషయం గ్రహించాలి. ●

# కాల్పులు.. విరమణ!

పాలస్తీనా

**గన్ని మోహన్**


నిర్విరామంగా సాగుతున్న బాంబుల మోతకు తాత్కాలికంగానైనా తెరపడింది. గాజాలో ఇజ్రాయెల్ సృష్టిస్తున్న బీభత్సం సామాన్యమైనది కాదు. 43 రోజులుగా కొనసాగుతున్న విధ్వంసంలో గాజాపట్టణం దాదాపు నేలమట్టమైంది. ఆస్పత్రులు, విద్యాసంస్థలు, వాణిజ్యసంస్థలు,కార్యాలయాలు చాలా వరకు పేకమేడల్లా కూలిపోయాయి. చిన్నపిల్లలు,మహిళలుసహా మూడువేల మందిపైనే మరణించారు.ఇంత జరిగిన తర్వాత ఇజ్రాయెల్ కనికరించి ఓ'నాలుగు రోజులు కాల్పుల విరమణ' ప్రకటించింది. గాజాలో జరిగిన భారీ నష్టానికి సానుభూతిగా కాదు. హమాస్ వద్ద బందీలుగా ఉన్న ఇజ్రాయెల్ పౌరులను విడిపించుకొనడానికే. తమవద్ద ఉన్న బందీలను విడతలవారీగా విడుదల చేయడానికి హమాస్ ఎట్టకేలకు అంగీకరించింది.అలాగే ఇజ్రాయెల్ కూడా తమవద్ద ఉన్న పాలస్తీనా ఖైదీలను విడుదల చేయడానికి అంగీకరించింది. అయితే ఈ ఒప్పందం కుదరడానికి అంతర్జాతీయంగా చాలా ప్రయత్నాలు జరిగాయి. ఎంత విధ్వంసం జరిగినా సరే, కాల్పుల విరమణకు అంగీకరించబోమని ప్రకటించిన ఇజ్రాయెల్ చివరకు మనసు మార్చుకొని గత శుక్రవారం (24, నవంబరు)నుంచి నాలుగు రోజుల కాల్పుల విరమణకు అంగీకరించింది. మొదటిరోజున ఇజ్రాయెల్ ప్రభుత్వం 24 మంది మహిళా ఖైదీలు, 15 మంది బాలఖైదీలు మొత్తం 39 మందిని వెస్ట్‌బ్యాంక్ సరిహద్దులోని రమల్లాలో ఉన్న ఓజైలుకు తరలించింది. తరువాత వారిని రెడ్‌క్రాఫ్ సొసైటీకి అప్పగించారు.అటు హమాస్‌కూడా తమ చెరలో బందీలుగా ఉన్న 13 మంది ఇజ్రాయెలీ మహిళలు, చిన్నారులు, థాయ్‌లాండ్‌కు చెందిన 10 మంది, ఒక ఫిలిప్పైన్స్ జాతీయురాలిని సరిహద్దు మీదుగా ఇజ్రాయెల్ అధికారులకు అప్పగించింది. కాల్పుల విరమణ అమల్లోకి రావడంతో దక్షిణ గాజాలో ఉన్న వేలాది నిర్వాసితులు ఉత్తర ప్రాంతానికి పరుగులు తీశారు. అయితే వారిపై మళ్లీ కాల్పులు జరగడంతో ఇద్దరు మరణించగా పలువురు గాయపడ్డారు. ఇదొక అపశ్రుతి. గాజాకు చెందిన పౌరులు ఏ ప్రాంతం నుంచి ఎక్కడకు వెళ్తున్నా ఎటువంటి పరిస్థితిలోను కాల్పులు జరగరాదని ఒప్పందంలో స్పష్టంగా ఉంది కానీ ఇది మొదటి ఉల్లంఘన. ఆ కాల్పులు తాముజరపలేదని ఇజ్రాయెల్ అంటుండడంతో అ దుశ్చర్య ఎవరిదనేది తేలవలసిఉంది. రెండో రోజుకూడా అదేవిధంగా కొందరి విడుదల పరస్పరం జరిగింది. ఒప్పందం ప్రకారం ఇది నాలుగు రోజులు మాత్రమే. ఇజ్రాయెల్-హమాస్‌మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం 150మంది పాలస్తీనా ఖైదీలను ఇజ్రాయెల్ విడుదల చేయవలసి ఉంది. అలాగే హమాస్ తమవద్ద బందీలుగా ఉన్న 240మందిలోని 50 మంది మహిళలను, చిన్నారలను విడుదల చేయవలసి ఉంది. అయితే ఇజ్రాయెల్ జైళ్లలో కొన్నిసంవత్సరాలుగా మగ్గుతున్న పాలస్తీనా ఖైదీలు పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. వారి భవితవ్యమే మిటో తెలియదు. వారిని కూడా



విధ్వంసకాండ


విడుదల చేయాలని హమాస్ కోరింది కాని ఇజ్రాయెల్ ఎలాంటి స్పష్టమైన హామీని ఇవ్వలేదనే తెలుస్తోంది. అలాగే హమాస్ కూడా తనవద్ద ఉన్న 240 మంది బందీలను పూర్తిగా విడుదల చేయాలని ఇజ్రాయెల్ కోరింది. దానిపై హమాస్ కూడా ఎలాంటి స్పష్టమైన హామీని ఇవ్వలేదనే తెలుస్తోంది.ఇలాంటి అస్పష్ట విధానంతో కాల్పుల విరమణ మొదలయినట్లుగా కనిపిస్తుంది. అదనంగా బందీలను విడుదల చేస్తే, ప్రతి పది మందికి ఒకరోజు చొప్పున కాల్పుల విరమణ పొడిగిస్తామంటూ ఇజ్రాయెల్ చెప్పిందని కొందరు అధికారులు చెబుతున్నారు గానీ, దానిపై కూడా స్పష్టత లేదు. కాల్పుల విరమణ సమయంలోనే గాజాలోకి ఇంధనం, మానవతాసాయాన్ని అందించడానికి కూడా ఇజ్రాయెల్ అనుమతించింది. అయితే ఏ స్థాయిలో అనే అంశంపై కూడా స్పష్టతరాలేదు. మొదటి రోజున దాదాపు 200ట్రక్కుల సాయం గాజాకు అందిందని అధికారులు చెబుతున్నారు కానీ అటువైపు నుంచి సమాచారం లభించలేదు. కాల్పుల విరమణ సమయంలో ఉభయ ప్రాంతాలనుంచి ఎలాంటి రాకెట్ దాడులుజరగరాదనీ, దక్షిణ గాజాగగనతలంలో ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు ఎగురకూడదనీ ఒప్పందంలో పేర్కొన్నారు కానీ ఉల్లంఘనలు జరిగినట్లే తెలుస్తోంది.ఉత్తర గాజాలోనూ రోజుకు ఆరుగంటలపాటు యుద్ధవిమానాలు సంచరించకూడదని ఒప్పందంచేసుకున్నట్లు హమాస్ వెల్లడించింది కానీ ఇజ్రాయెల్ అధికారులు చేసిన ప్రకటనలో ఆ ప్రస్తావన లేకపోవడం గమనించవలసిన అంశం. ఒప్పందంలో చాలావిషయాలపై స్పష్టత లేదనే పలువురు విశ్లేషకులు కూడా భావిస్తున్నారు.ఇలాంటిఅస్పష్ట షరతులతో కాల్పుల విరమణ పాటిస్తే అది సజావుగా సాగుతుందా?అన్నదీ సందేహమే.ఈ కాల్పుల విరమణ వల్ల ఉభయవర్గాలు కొత్త వ్యూహాలు రూపొందించుకోవడానికి సమయం దొరుకుతుందనీ, కొందరు బందీలను,ఖైదీలను విడుదల చేసినంతమాత్రాన అసలు సమస్య పరిష్కారం కాదనీ వారు పేర్కొంటున్నారు. ఇక్కడ గమనించవలసిన మరోవిషయం సంధికాలంలో ఇజ్రాయెల్ దళాలు గాజాలో ఎక్కడివిఅక్కడేఉన్నాయి. అంటే ఏ నిముషంలోనైనా మళ్లీకాల్పులు ప్రారంభించవచ్చని దానితో స్పష్టమవుతోంది. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అదేవిషయాన్ని పరోక్షంగాచెప్పారుకూడా. కొందరు బందీలు విడుదలకాగానే మిగిలిన వారిని కూడా రప్పించాలనే డిమాండ్ ఇజ్రాయెల్‌లో వినిపించింది.ప్రభుత్వం ఆవిధంగా కోరితే పదిమందిబందీలకు ఒకరోజు చొప్పునకాల్పుల విరమణను పొడిగించవలసి ఉంటుంది గనుక అందుకు ప్రభుత్వం సిద్ధపడుతుందా! అన్నది చూడాలి. మొత్తం బందీలను అందరిని తొలుత విడిపించుకోవడం చాలా అవసరం. ఖతార్, అమెరికా, ఈజిప్ట్ చొరవతో కుదిరిన ఈ ఒప్పందం మరింత పకడ్బందీగా, రెండు ప్రాంతాలకు సమాన ప్రయోజనాలు కలిగే విధంగా జరిగి ఉంటే మరింత మంచి ఫలితాలు కనిపించేవి. ●

# పటిష్టమైన రాజ్యాంగంతోనే ప్రజాస్వామ్య మనుగడ సాధ్యం!



**సుంకవల్లి సత్తిరాజు**

భారతదేశం జనాభా విషయంలో స్వల్ప స్థాయిలో చైనానుఅధిగమించి, ప్రపంచంలో అత్యధిక జనాభాగల దేశంగా అవతరించింది. ఐదవ ఆర్థికవ్యవస్థగా రూపాంతరం చెందింది. భారతదేశంలో 22 గుర్తించబడిన భాషలున్నాయి. 1600లకుపైగా గుర్తించని లిపి లేని భాషలున్నాయని తెలుస్తున్నది. 'పీపుల్స్ లింగ్విస్టిక్ సర్వే ఆఫ్ ఇండియా' నివేదిక భారతదేశంలో 780 భాషలున్నాయని అంచనా. సుమారు 8మతాలు తమ అస్థిత్వం కొనసాగిస్తున్నాయి. 28 రాష్ట్రాలు, 8కేంద్రపాలిత ప్రాంతాలున్నాయి. భారతదేశం విభిన్న నాగరికతలకు ప్రతిరూపం. అనేకమైన భాషలతో సంస్కృతులతో, మతాలతో విరాజిల్లుతున్న భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక.ఈ కారణంగానే భారత్‌ను ఒక ఉపఖండంగా పిలుస్తారు. అనేకమైన వైరుధ్యాల కలయికగా శాంతి, సహనం, సౌభ్రాతృత్వంతో మనుగడ సాగిస్తున్న భారతదేశం పరాయి పాలకుల ఏలుబడిలో శతాబ్దాల తరబడి మగ్గిపోయింది. ముఖ్యంగా తెల్లదొరల వలస పాలనలో దేశంలోని ప్రజల మధ్య అనేక విబేధాలు వచ్చి ఈనాటికీ ఆ విబేధాలకు చెందిన అవశేష జాఢ్యాల అవలక్షణాలు ప్రజలను పట్టిపీడిస్తున్నాయి. రాజకీయాల అవలక్షణాలను పెంపి పోషిస్తున్నాయి. ఇలాంటి పరిణామాలకు అడ్డుకట్ట వేయవలసిన తరుణం ఆసన్నమైనది. బ్రిటిషువారుదేశం వదలిపోయే నాటికి దేశ ప్రజలు కులాలవారీగా, మతాల వారీగా చీలిపోయారు. పాకిస్థాన్ మత ప్రాతిపదికన విడిపోయింది. దేశ విభజన అనేక పరిణామాలకు దారితీసింది. ఎన్నో రకాల వైరుధ్యాలతో కూడిన భారతదేశాన్ని ఒక్కటిగా చేసి, దేశ సమైక్యత సమగ్రత, సార్వభౌమత్వ పరిరక్షణకు, పటిష్టమైన యంత్రాంగం అవసరమైనది. అందుకోసం విశేషమైన కృషి జరిగింది. ఎన్నో రకాల వైరుధ్యాలు అగుపించే దేశాన్ని కాపాడేందుకు ఒక పటిష్టమైన రాజ్యాంగం అవసరం. అలాంటి రాజ్యాంగ రచన కోసం రాజ్యాంగ పరిషత్ ఏర్పడింది. రాజ్యాంగ పరిషత్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ స్వాతంత్య్రానికి పూర్వమే పురుడుపోసుకుంది. దేశ ప్రజల మధ్య ఎలాంటి విబేధాలు లేకుండా ఏకతాటిపై నడపడానికి రాజ్యాంగం అవసరమని ఎంతో మంది మేధావులు సూచించిన ఫలితంగానే 1946 డిసెంబరు 6వ తేదీన రాజ్యాంగ సభ ఏర్పడింది. రాజ్యాంగ రచనకోసం ఎంతోమంది ప్రముఖులు అవిశ్రాంతంగా కృషి చేశారు. వీరిలో అంబేద్కర్ పాత్ర అత్యంత కీలమైనది. బ్రిటన్, అమెరికా, రష్యా, కెనడా, ఐర్లాండ్, జర్మనీ లాంటి సుమారు 60 దేశాలకుపైగా రాజ్యాంగాలను పరిశీలించి, తీవ్ర కసరత్తు జరిపిన రాజ్యాంగసభ ఆయా దేశాల రాజ్యాంగాలలోని కొన్ని ముఖ్యమైన అంశాలను మన రాజ్యాంగంలో చేర్చడం జరిగింది. భారత ప్రజల విశాల ప్రయోజనాల కోసం జరిగిన సుదీర్ఘ కసరత్తు ఫలితమే భారత రాజ్యాంగ ఆవిర్భావం. స్వాతంత్ర్యానంతరం ఎన్నో కుల,మత, ప్రాంత, భాషా, సంస్కృతులతో నిండిన భారత దేశాన్ని పటిష్టంగా నడపడానికి శక్తివంతమైన రాజ్యాంగం తయారు చేయబడింది. పలువురు భారతీయ మేధావులు సభ్యులుగా గల రాజ్యాంగ రచనలో కీలకపాత్ర వహించిన అంబేద్కర్ చరిత్రలో సువర్ణాధ్యాయం లిఖించుకున్నారు. ఆయన ఆలోచనలకు ప్రతిరూపమే భారతరాజ్యాంగం 165రోజుల సమావేశాల్లో విస్తృత మేథోమథనం జరిపి రెండు సంవత్సరాల 11 నెలల 18రోజుల నిర్విరామకృషి తర్వాత 114రోజులు శ్రమించి, చేతి రాతతో 22 అంగుళాల పొడువు, 11 అంగుళాల వెడల్పు కలిగిన అతిపెద్ద భారత లిఖిత రాజ్యాంగం 1949 నవంబర్ 26వ తేదీన ఆమోదం పొందింది. రాజ్యాంగం ఆమోదించిన నవంబర్ 26వ తేదీని రాజ్యాంగ దినోత్సవంగా పరిగణిస్తున్నాం. 1950 జనవరి 26 నుండి భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి సర్వసత్తాక,సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా భారతదేశం ఆవిష్కరించబడింది. హిందీ,ఆంగ్ల భాషల్లోరాయబడ్డ భారత రాజ్యాంగ లిఖిత ప్రతులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్యసురక్షితంగా ఉంచబడ్డాయి.భారత రాజ్యాంగంలో కార్యనిర్వాహక వ్యవస్థ, శాసన వ్యవస్థ, న్యాయవ్యవస్థ భారతదేశాన్ని ముందుకు నడిపించడానికి ఏర్పాటుచేయబడ్డ పటిష్టమైన యంత్రాంగాలు. ఇందులో ఏ వ్యవస్థ పనిచేయకపోయినా ప్రజలకు తీరని అన్యాయం జరుగుతుంది. ప్రజాస్వామ్య మనుగడే ప్రశ్నార్థకమవు




తుంది. భారత ప్రజాస్వామ్య మనుగడకు ఈ మూడు వ్యవస్థలు మూడు స్థంభాల వంటివి. భారత పౌరులకు రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు ఇవ్వబడ్డాయి. దేశంపట్ల ప్రజలకున్న బాధ్యతలను గుర్తుచేసి, కార్యోన్ముఖులను చేయడానికి 1976 సంవత్సరంలో పౌరులకు ప్రాథమిక బాధ్యతలు కూడా అప్పగించడం జరిగింది.ఈ యేడాది నవంబర్ 26వ తేదీన 74వ రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటాం.ఇతర దేశాల రాజ్యాంగాలకంటే భారత దేశ రాజ్యాంగం అతివిశిష్టమైనది. మనదేశం అతిపెద్ద ప్రజాస్వామిక దేశం. అతిపెద్ద లిఖిత రాజ్యాంగం మనది. రాజ్యాంగంలో పొందుపరచబడ్డ నియమ నిబంధనలకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్రాలు పరిపాలన సాగించాలి. దేశ భద్రత దృష్ట్యా కేంద్రానికి ఎక్కువ అధికార బాధ్యతలు అప్పగించబడ్డాయి. కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికార పంపిణీ సజావుగా జరగడానికి విస్తృతంగా ఏర్పాట్లు జరిగాయి. దేశంలో పరిపాలన సజావుగా సాగడానికి విభిన్నమైన వ్యవస్థలున్నాయి.న్యాయవ్యవస్థ, పరిపాలనా యంత్రాంగం, కార్యనిర్వాహక వ్యవస్థలు పారదర్శకంగా పనిచేయడానికి తగిన యంత్రాంగం రాజ్యాంగంలోనే పొందుపరచబడింది. స్వతంత్ర ప్రతిపత్తితో కూడిన వ్యవస్థలు కూడా ప్రభుత్వ తప్పిదాలను, పాలనాపరమైన లోపాలను ఎత్తిచూపడానికి, పర్యవేక్షించడానికి మందలించడానికి కూడా విస్తృతమైన ఏర్పాట్లు మన రాజ్యాంగం కల్పించింది. స్థానికసంస్థలకు కూడా రాజ్యాంగం ద్వారా ఎన్నో అధికారాలు కట్టబెట్టడం జరిగింది.భారతదేశం గ్రామాలతో కూడిన విశాలమైన దేశం.గ్రామాలు బాగుంటేనే దేశం సర్వతోముకాభివృద్ధి చెందుతుందనే గాంధీ ఆశించిన గ్రామస్వరాజ్యం నెరవేరలేదు. ఎవరికి వారు అధికారాలను తమ గుప్పిట్లో పెట్టుకుని అధికార వికేంద్రీకరణకు మొగ్గుచూపకపోవడం వలన గ్రామాలు ఇంకా కనీస మౌలిక సదుపాయాలు వెనుకబడి ఉన్నాయి. గ్రామపరిపాలన పార్టీలకతీతంగా జరగాలి. దురదృష్టవశాత్తు గ్రామీణ వాతావరణం కూడా రాజకీయాల పుణ్యమా అని కలుషితమైపోయింది. కొన్ని స్థానికసంస్థల ఎన్నికలు పార్టీలకతీతంగా జరిగినా గ్రామాల్లో రాజకీయ రణరంగంమాత్రం తప్పడం లేదు. పంచాయతీలతో పాటు, మండల, జిల్లాపరిషత్, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు కూడా పార్టీలకతీతంగా ఎన్నికలు జరగాలి. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు మినహా మిగిలిన అన్ని వ్యవస్థలు రాజకీయాలకతీతమైన పాలనా యంత్రాంగం కలిగి ఉండాలి. ప్రభుత్వాల జోక్యం పనికిరాదు.స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థల్లో ప్రభుత్వాల ప్రమేయం ఉండకూడదు. ప్రభుత్వరంగంలోని వివిధ కార్పొరేషన్లను రాజకీయాలకతీతంగా దూరంగా ఉంచాలి. కేవలం వీటిపై ప్రభుత్వాలకు పర్యవేక్షణ ఉండాలే తప్ప అజమాయిషీ మాత్రం ఉండకూడదు. వీటిలో జరిగే అవకతవకలను ఎత్తిచూపడానికి చట్టబద్ధమైన అధికారాలతో కూడిన స్వతంత్ర పర్యవేక్షణా సంస్థ ఉండాలి. ఇక మనదేశంలో ఎన్నికలు అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారిపోయాయి. ఈ పరిస్థితులు మారాలి. మితిమీరిన ఎన్నికల వ్యయం తగ్గించాలి. సాంకేతిక పరిజ్ఞానం వెల్లివిరిసిన ఈ ఆధునిక యుగంలో కూడా రాజకీయ పార్టీల ప్రచారానికి మైకులహోరు, ప్రచారజోరు అవసరమా? దీనివలన ప్రజలకు అసౌకర్యం కలగడం లేదా?ప్రచార పటోటపాలకు అయ్యే ఖర్చంతా అంతిమంగా ప్రజల నెత్తిపై పడకతప్పదు. ఈ నేపథ్యంలో ఎవరు గెలిచినా,ఓడినా అంతిమ బాధితులు ప్రజలేనన్న సత్యంఅవగతం కావాలి. ప్రజలకు రాజ్యాంగం అనేక ప్రాథమిక హక్కులు, ప్రాథమిక బాధ్యతలు ఇవ్వడంజరిగింది.కాలానుగుణంగా మన రాజ్యాంగంలో మార్పులు,చేర్పులు చేసుకుంటూ ముందుకుసాగుతున్నాం. ఎన్ని రాజ్యాంగ సవరణలు జరిగినా అవి పాలకుల సౌలభ్యానికే తప్పపాలితుల సౌకర్యానికి కాదన్నభావన ప్రజల్లో గూడుకట్టుకుపోయింది. ప్రజా సమస్యలు అపరిష్కృతంగా మిగిలిపోతున్నాయి. దశాబ్దాలతరబడి చట్టబద్ధమైన వ్యవస్థలు నిర్వీర్యమవుతూనే ఉన్నాయి. స్వయం ప్రతిపత్తిగల సంస్థలన్నీ కుప్పకూలిపోతూనే ఉన్నాయి. స్వతంత్ర ప్రతిపత్తి గల వ్యవస్థలను పటిష్టం చేయాలి. వాటికి నిష్పాక్షికంగా పనిచేసే పరిస్థితులుకల్పించాలి. భారతదేశం స్వాతంత్ర్యం తర్వాత అనేకరంగాల్లో అభివృద్ధిచెందింది. అయినా ఇంకా ఎన్నోసమస్యలు దేశంలో అలాగే ఉన్నాయి.పేదరికం పోవాలంటే ఆర్థికఅంతరాలను అరికట్టాలి.ఉపాధి అవకాశాలపెంపువలన మాత్రమే అభివృద్ధి సాధ్యపడుతుంది.ప్రజల అవసరాలు తీరుతాయి.నిరంతరం రాజకీయ వ్యవహారాల్లోనే తల మునకలు కావడం అభివృద్ధికి విఘాతం.అలాగే రాజకీయ పార్టీలఎన్నికల వాగ్దానాలపై ఎన్నికల సంఘందృష్టి సారించాలి.ఎన్నికలవరకే రాజకీయాలుండాలి.ఎన్నికల అనంతరం రాజకీయభావజాలం వదిలేసి ప్రజా శ్రేయస్సే పరమావధిగా పనిచేయాలి.వ్యవస్థలమధ్య ఏర్పడే వివాదాలను రాజ్యాంగపరిధిలో పరిష్కరించుకోవాలి. రాజ్యాంగం పటిష్టంగా అమలు జరిగినప్పుడే ప్రజాస్వామ్య మనుగడ సాధ్యం. ●

# 75 డ్రోన్లతో ఉక్రెయిన్‌పై రష్యా అతిపెద్ద దాడి!



**కీవ్, నవంబరు 25:** ఉక్రెయిన్‌పై రష్యా విరుచుకుపడింది. ఆ దేశంపై ఏకంగా 75 డ్రోన్లను ప్రయోగించింది. 2022 ఫిబ్రవరిలో సైనిక చర్య మొదలు మాస్కో జరిపిన అతిపెద్ద డ్రోన్ దాడి ఇదేనని ఉక్రెయిన్ బలగాలు వెల్లడించాయి. దేశ రాజధాని 'కీవ్' ప్రధాన లక్ష్యంగా ఈ దాడి జరిగినట్లు ఉక్రెయిన్ వాయుసేన కమాండర్ మైకోలా ఒలేష్‌చుక్ తెలిపారు. మొత్తం 75 ఇరానియన్ ఆత్మాహుతి డ్రోన్లలో 71 డ్రోన్లను తమ గగనతల రక్షణ వ్యవస్థ ధ్వంసం చేసినట్లు చెప్పారు. కీవ్ తోపాటు సుమీ, ద్నిప్రోపెట్రోవ్స్క్, జపోరియా, మైకోలైవ్ తదితర ప్రాంతాలపైనా రష్యా సేనలు డ్రోన్ దాడులు జరిపాయన్నారు.

కీవ్‌పైకి ప్రయోగించిన 60కిపైగా డ్రోన్లను తమ గగనతల రక్షణ వ్యవస్థ కూల్చేసినట్లు నగర పాలనాయంత్రాంగం తెలిపింది. స్థానిక కాలమానం ప్రకారం తెల్లవారుజామున 4 గంటల నుంచి ఉదయం 10 గంటల వరకు ఈ డ్రోన్లు వెల్లువెత్తినట్లు అధికారులు చెప్పారు. ఫలితంగా 77 నివాస భవనాలు, 120 కార్యాలయాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడినట్లు వెల్లడించారు. డ్రోన్ల ద్వారా కీవ్‌పై రష్యా జరిపిన అతిపెద్ద దాడి ఇదేనని పేర్కొన్నారు. ఈ దాడుల్లో దాదాపు ఐదుగురు పౌరులు గాయపడినట్లు కీవ్ మేయర్ విటాలి క్లిట్స్కో చెప్పారు. బాధితుల్లో 11 యేళ్ల బాలిక కూడా ఉన్నట్లు ఆయన తెలిపారు.

1932-33లో ఉక్రెయిన్‌లో లక్షలాది మంది మరణానికి కారణమైన కరవు విషాదాన్ని గుర్తు చేసుకునే 'హోలోదోమోర్ సంస్మరణ దినం' రోజునే ఈ దాడి జరిగింది. 'మన సైనికులు చాలా వరకు డ్రోన్లను కూల్చివేశారు. కానీ, కొన్ని ప్రయత్నాలు విఫలయ్యాయి' అని అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. గగతలం రక్షణను మరింత పటిష్టంచేసి, మరిన్ని లక్ష్యాలను నేలకూల్చుతామని చెప్పారు. అంతకుముందు రష్యా ఆక్రమిత క్రిమియా ద్వీపకల్పంపై ఉక్రెయిన్ సైతండ్రోన్లతో దాడి చేసింది. గత 21నెలల్లో ఉక్రెయిన్ చేపట్టిన అతిపెద్ద డ్రోన్ దాడుల్లో ఇదొకటని మాస్కో పేర్కొంది.

# యుద్ధ లక్ష్యాల్లో ఇదీ ఒకటి: నెతన్యాహు

**జెరూసలెం,నవంబరు 25 :** హమాస్ చెరనుంచి బందీల విడుదలపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నూతన్యాహు స్పందించారు. ఇజ్రాయెల్ కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం హమాస్ మొదటి విడతలో 24మంది బందీలకు విముక్తి కల్పించింది. బందీల విడులపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఎక్స్ వేదికగా స్పందించారు. హమాస్ వద్ద బందీలుగా ఉన్న పౌరులను తిరిగి తీసుకురావడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. యుద్ధ లక్ష్యాల్లో ఇది కూడా ఒకటన్నారు. ఇక మొదటి దశలో విడుదలైన బందీల వెంట ఐడీఎఫ్ దళాలు ఉన్నాయి. ప్రస్తుతం విడుదలైన వారు చికిత్స పొందుతున్నట్లు ఇజ్రాయెల్ వెల్లడించింది. ఆస్పత్రుల వద్ద వారిని కుటుంబాలకు అప్పగిస్తామని ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. మరోవైపు తమ పౌరుల విడుదలపై చర్చలు జరిపిన ఇజ్రాయెల్‌కు థాయ్‌లాండ్ ప్రభుత్వం ధన్యవాదాలు తెలిపింది. హమాష్ మెరుపు దాడిలో మరణించాడని భావించిన తన ప్రియుడు



బతికే ఉన్నాడని తెలిసి థాయ్‌లాండ్‌కు చెందిన ఓ యువతి ఆనందం వ్యక్తం చేసింది. థాయ్‌లాండ్‌కు చెందిన విచాయ్ అనే యువకుడు పనిపై ఇజ్రాయెల్‌కు వచ్చాడు. అక్టోబరు 7న హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్ పౌరులపై దాడి చేయడంతోపాటు 240 మందిని బందీలుగా మార్చుకున్నారు. వీరిలో విచాయ్ కూడా ఉన్నారు. థాయ్‌లాండ్‌లో ఉంటున్న అతడి ప్రేయసి కిట్టియా తుయెంగ్సాంగ్‌కు హమాస్ దాడిలో విచాయ్ చనిపోయాడని సమాచారం అందింది. అయితే ఇటీవల హమాస్ విడుదల చేసిన బందీల్లో అతనూ ఉండడంతో ఆమె ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఇజ్రాయెల్ -హమాస్ మధ్య ఒప్పందం ప్రకారం నాలుగు రోజుల్లో హమాస్ 50 మంది బందీలను, అందుకు బదులుగా ఇజ్రాయెల్ 150మంది పాలస్తీనా ఖైదీలను విడిచిపెట్టాల్సి ఉంది. ఒప్పందంలో లేకపోయినప్పటికీ 10మంది థాయ్‌లాండ్ పౌరులకు, ఓ ఫిలిప్పీన్ దేశస్థుడికి హమాస్ విముక్తి ప్రసాదించింది. ఇజ్రాయెల్ కూడా 39 మంది పాలస్తీనా ఖైదీలను విడుదల చేసింది. ఇప్పటికే మానవతా సాయం కూడా గాజాలోకి ప్రవేశించడం ప్రారంభమైంది.

## కాంగ్రెస్ విక్టరీ ఖాయం ఓటు వేసిన సిఎం

**జైపూర్, నవంబర్ 25:** రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మళ్లీ గెలిచి అధికారంలోకి రావడం ఖాయమని ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్ అన్నారు. రాష్ట్రంలోని 199 అసెంబ్లీ స్థానాలకు శనివారం ఉదయం 7 గంటలకు పోలింగ్ మొదలుకావడంతో సర్దార్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో సిఎం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.



అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఇది మోడీజీ ఎన్నికలు కాదని తాము ఇక్కడి వాళ్లమని, ఇక్కడే ఉంటామని, అభివృద్ధి గురించే మాట్లాడతామని చెప్పారు. మోడీ ప్రసంగంలో ఏ మాత్రం పసలేదని కొట్టి పారేశారు. రాజస్థాన్‌లో కాంగ్రెస్ మరోసారి గెలుస్తుందని, బిజెపి నేతలు ఈరోజు తర్వాత మళ్లీ కనిపించరని, ఫలితాల అనంతరం మళ్లీ అయిదేళ్ల తర్వాత వాళ్లు కనిపిస్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏడు ఎన్నికల వాగ్దానాలు ప్రజల్లోకి దూసుకెళ్లాయని చెప్పారు. బిజెపి చాలా నెర్వస్‌తో ఉందని, కాంగ్రెస్ మెజారిటీ సాధిస్తుందని అశోక్ గెహ్లాట్ తనయుడు వైభవ్ గెహ్లాట్ తెలిపారు. సర్దార్‌పూర్‌లో ఓటు వేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత అయిదేళ్లు ప్రజల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం అంకితభావంతో పని చేసిందని, రెడ్ డైరీ ఆరోపణలపై మాట్లాడుతూ అవన్నీ కట్టుకథలని, అది ఫ్యాబ్రికేటెడ్ డైరీ అని అభివర్ణించారు. దీని గురించి ఆ దేవుడికే తెలుసునన్నారు. రాజస్థాన్‌లోని మొత్తం 200 స్థానాలకుగాను 199 స్థానాల్లో శనివారం పోలింగ్ జరుగుతోంది. సాయంత్రం 6గంటలతో పోలింగ్ ముగుస్తోంది. కాంగ్రెస్‌అభ్యర్థి గుర్మీత్‌సింగ్ కూనర్ ఇటీవల మరణించడంతో కరణ్‌పూర్ నియోజకవర్గం ఎన్నికలు వాయిదా పడ్డాయి. డిసెంబర్ 3నరాజస్థాన్ అసెంబ్లీ ఫలితాలు వెలువడతాయి.



## ఎంపి మహువా కేసులో సిబిఐ విచారణ!

**న్యూఢిల్లీ, నవంబర్ 25:** తృణమూల్ ఎంపి మహువా మొయిత్రా డబ్బుకు ప్రశ్నల స్కామ్ కేసు కొత్త మలుపు తిరిగింది. లోక్‌పాల్ మార్గదర్శకాల మేరకు ఈ స్కామ్‌లో సిబిఐ ప్రాథమిక విచారణ ప్రారంభించినట్లు సమాచారం. మొయిత్రాపై కేసు నమోదు చేయాలా లేదా అనే అంశాన్ని తేల్చడానికి ప్రాథమిక విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో సుప్రీంకోర్టు అడ్వకేట్ జై అనంత్ దేహదారి ఫిర్యాదు మేరకు సిబిఐ ప్రాథమిక విచారణ ప్రారంభించిందని సమాచారం. పార్లమెంట్‌లో ప్రశ్నలు అడగడానికిగాను ప్రముఖ వ్యాపారవేత్త దర్శన్ హీరానందాని వద్ద నుంచి మహువా డబ్బులు తీసుకున్నారని ఫిర్యాదులో దేహదారి ఆరోపించారు. దేహదారి ఇదే విషయమై బిజెపి ఎంపి నిషికాంత్ దూబేకు లేఖ రాశారు. దీంతో ఆయన స్పీకర్ ఓంబిర్లాకు ఫిర్యాదు చేశాడు. ఓంబిర్లా ఈ అంశాన్ని ఎథిక్స్ కమిటీకి రిఫర్‌చేసిన విషయం తెలిసిందే. దూబే ఇంతటితో ఆగకుండా మహువాపై లోక్‌పాల్‌కు కూడా మరో ఫిర్యాదు చేశారు. అయితే సిబిఐ ప్రాథమిక విచారణలో నిందితులను అరెస్టు చేసే వీలుండదు. కానీ నిందితులను ప్రశ్నించే వెలుసుబాటుతో పాటుకేసుకు సంబంధించిన డాక్యుమెంట్లను పరిశీలించే వీలుంటుంది. సిబిఐ మహువా కేసులో ప్రారంభించిన ప్రాథమిక విచారణ నివేదికను లోక్‌పాల్‌కు అందచేయాల్సి ఉంటుంది. డబ్బుకుప్రశ్నల కేసులో ఇప్పటికే పార్లమెంట్ ఎథిక్స్ కమిటీ ముందు విచారణకు హాజరైన మహువాను పార్లమెంట్ నుంచి సస్పెండ్ చేయాలని కమిటీ స్పీకర్‌కు నివేదించింది. అయితే ఈ విషమై తుది నిర్ణయం స్పీకర్ తీసుకోవాల్సి ఉంది. తనకు ఎంపి మహువా తన ఈ మెయిల్ ఐడి పంపించారని, తద్వారా ఆమెకు ప్రశ్నలు పంపితే వాటిని ఆమె పార్లమెం టులో లేవనెత్తారని వ్యాపారవేత్త దర్శన్ హీరా నందాని పార్లమెంటుకు ఇచ్చిన అఫిడవిట్‌లో తెలిపారు.





### ప్రధాని మోడీ పర్యటనలో భద్రతా వైఫల్యం

## బటిండా ఎస్‌పిపై సస్పెన్షన్ వేటు

**ఛండీగఢ్, నవంబరు 25:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2022 జనవరి 5న పంజాబ్‌లో జరిపిన పర్యటన భద్రతా లోపంపై బటిండా ఎస్‌పి గుర్విందర్‌సింగ్ సంఘాను సస్పెండ్ చేశారు. పంజాబ్ హోంమంత్రిత్వశాఖ శనివారం ఈ విషయం తెలిపింది. ఫెరోజ్‌పూర్‌లో ఎస్పీ ఆపరేషన్స్ కోసం నియమించిన గుర్విందర్‌సింగ్ విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆరోపణలపై ఈ చర్య తీసుకున్నట్టు పేర్కొంది.

**భద్రతా వైఫల్యం ఇలా..** ప్రధానమంత్రి 2022 జనవరి 5న ఫెరోజ్‌పూర్ నుంచి హుస్సైనివాలా వెళ్తుండగా భద్రతా లోపం తలెత్తింది. ఉదయం 5 గంటలకు బటిండా చేరిన ప్రధాని అక్కడి నుంచి హుస్సైనివాలలోని జాతీయ అమరవీరుల స్మారకం వద్దకు హెలికాప్టర్‌లో వెళ్లాల్సి ఉంది. వాతావరణం అనుకూలించకపోవడంతో రోడ్డు మార్గంలో మోడీ ప్రయాణించారు. అమరవీరుల స్మారకానికి 30 కి.మీ. దూరంలో ఒక ఫ్లైఓవర్ దగ్గరకు ఆయన కాన్వాయ్ వచ్చేసరికి కొందరు ఆందోళనకారులు రోడ్డును దిగ్బంధం చేశారు. దీంతో ఫ్లై ఓవర్‌పైని ప్రధాని 15 నుంచి 20 నిమిషాలపాటు ఉండిపోవాల్సి వచ్చింది. ఈ క్రమంలో ఆయన ముందుగా అనుకున్న కార్యక్రమానికి, ర్యాలీకి హాజరుకాకుండానే పంజాబ్ నుంచి వెనక్కి తిరిగి వచ్చేశారు. 2022 జనవరిలో కాంగ్రెస్ నేత చరణ్‌సింగ్‌సింగ్ చన్ని పంజాబ్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ప్రధాని పర్యటనలో జరిగిన భద్రతా వైఫల్యంపై పలువురు రాష్ట్ర అధికారులను సుప్రీంకోర్టు నియామక కమిటీ తప్పుపట్టింది. 22 నెలల తర్వాత దీనిపై పంజాబ్ సర్కార్ చర్య తీసుకుంటూ బటిండా ఎస్‌పిని సస్పెండ్ చేసింది.



## మళ్లీ ఆగిపోయిన ఉత్తరాఖండ్ టన్నెల్ ఆపరేషన్

**డెహ్రాడూన్, నవంబర్ 25:** ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలోని సొరంగంలో చిక్కుకున్న 41 మంది కార్మికులు ఇప్పట్లో బయటికి వచ్చే ఛాన్స్ కనిపించడంలేదు. దీంతో కేవలం లోపల చిక్కుకున్న వారికి పైప్‌లైన్ ద్వారా అధికారులు ఆహారం, ఆక్సిజన్ పంపిణీ చేస్తున్నారు. నిన్న సొరంగం నుంచి 41మందిని బయటకు తీసుకువస్తున్నామని హడావుడి చేసిన ప్రభుత్వం చివరికి సైలెంట్ అయ్యారు. తాజాగా సీనియర్ అధికారులు మీడియాతో మాట్లాడుతూ సొరంగంలో చిక్కుకున్న నిర్మాణ కార్మికుల దగ్గరకు వెళ్లేందుకు కేవలం 10 నుంచి 12 మీటర్ల డ్రిల్లింగ్ మాత్రమే మిగిలి ఉందన్నారు. కానీ గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్ తదుపరి అయిదు మీటర్లలో ఎలాంటి ముఖ్యమైన లోహ అడ్డంకులను గుర్తించలేదని వారు పేర్కొన్నారు. కూలిపోయిన సొరంగం కింద చిక్కుకున్న 41 మంది కార్మికులను చేరుకోవడానికి సొరంగం పై భాగంలో నేడు బోర్ చేయడానికి మరొక డ్రిల్లింగ్ యంత్రాన్ని సైట్‌కు తీసుకొచ్చారు. ఇక, సొరంగంలోకి డ్రిల్లింగ్ మెషిన్ వెళ్లినప్పుడు ఉక్కు పైపు ఆరు మీటర్ల విభాగాలు కలిసి వెల్డింగ్ చేయనున్నారు. అలాగే, ఇరుకైన సొరంగ మార్గంలోకి వీటిని పంపించనున్నారు. స్టీల్ చ్యూట్ ఏర్పాటు తర్వాత కొత్తగా తవ్విన సొరంగం ద్వారా కార్మికులను సేఫ్‌గా తీసుకువచ్చేందుకు చక్రాల స్ట్రెచర్‌లను వాడాలని చూస్తున్నారు. డ్రిల్లింగ్ మెషిన్ చెక్కిన మార్గం ద్వారా డ్రిల్ బిట్‌ను వెనక్కి తీసుకుంటున్నట్లు నిన్నసాయంత్రం రెస్క్యూ ఆపరేషన్ సిబ్బంది తెలిపింది. రెండు రోజుల్లో ఎదురైన రెండు ఎదురు దెబ్బలు చాలా రోజులుగా సొరంగం వెలుపల వేచి చూస్తున్న కార్మికుల బంధువుల్లో మరింత ఆందోళన పెంచుతున్నది.

## అతిపెద్ద ఐస్‌బర్గ్ 40యేళ్ల తర్వాత కదిలింది

**అంటార్కిటికా, నవంబర్ 25:** ప్రపంచంలోనే అతి పెద్ద ఐస్‌బర్గ్, పేరు ఎ 23ఎ. విస్తీర్ణం ఏకంగా 4వేల చదరపు కిలోమీటర్లు. మరోలా చెప్పాలంటే పరిమాణంలో గ్రేటర్ లండన్‌తో పోలిస్తే రెండింతలకు పై చిలుకే. అంతటి విస్తీర్ణంతో, ఏకంగా 400 మీటర్ల మందంతో భారీ సైజులో అలరారుతూ చూసేందుకు ఓ మంచు ద్వీపకల్పంలా కనిపించేది. అలాంటి ఐస్‌బర్గ్ దాదాపు 40 యేళ్ల తర్వాత కదలడం మొదలుపెట్టింది. ఈ పరిణామం పర్యావరణ నిపుణులను ఆందోళన పరుస్తోంది. గ్లోబల్ వార్మింగ్ తాలూకు దుష్పరిణామాలకు దీన్ని తాజా సంకేతంగా వారు భావిస్తున్నారు. ఎ23ఎ ఐస్‌బర్గ్ అప్పుడెప్పుడో 1985 చివరలో అంటార్కిటికా తీరం నుంచి విడిపోయింది. అంటార్కిటికా తాలూకు అతి పెద్దదైన ఫిల్‌నర్ మంచు ఫలకం నుంచి విడిపోయిన భారీ ఐస్‌బర్గ్‌ల్లోకెల్లా పెద్దదిగా ఇది రికార్డులకెక్కింది. అప్పటికే ఎ23ఎపై సోవియట్ యూనియన్ ఒక పరిశోధన కేంద్రం కూడా ఏర్పాటు చేసుకుంది. అందులోని సామగ్రినంతటినీ అది హుటాహుటిన తరలించడం మొదలుపెట్టింది. కానీ కొద్దిపాటి ప్రయాణం అనంతరం 1986కల్లా అంటార్కిటికా పరిధిలోని వెడెల్ సముద్రంలో ఐస్‌బర్గ్ నిశ్చలంగా నిలిచిపోయింది. ఒకరకంగా సముద్రం తాలూకు అడుగుభాగంతో కలిసిపోయి అలా నిలబడి



పోయింది. ఇంతకాలం నిశ్చలంగా ఉన్నది కాస్త ఎ23ఎ ఇప్పుడు మరోసారి కదులుతోంది. దీనికి కారణాలపై సైంటిస్టులంతా దృష్టి సారించగా, ఇది అంటార్కిటికా సముద్రజలాల ఉష్ణోగ్రత క్రమంగా పెరుతున్న ఫలితమేననితేలింది. దాదాపు 40 యేళ్ల కాలగమనంలో ఐస్‌బర్గ్ పరిమాణంలో కుంచించుకుపోయింది. దానికి గ్లోబల్ వార్మింగ్ తోడైంది బ్రిటిష్ అంటార్కిటిక్ సర్వే రిమోట్ సెన్సింగ్ నిపుణులు డాక్టర్ ఆండ్రూ ఫ్లెమింగ్ తెలిపారు. వాస్తవానికి ఎ23ఎలో 2020లోనే అతి తక్కువ స్థాయిలోకదలికలు మొదలయ్యాయని చెప్పుకొచ్చారు. సముద్రపవనాల హోరు, ప్రవాహాల జోరుకు ఇప్పుడు వేగం పుంజుకుందున్నారు. ఇప్పుడది క్రమంగా అంటార్కిటికా ద్వీపకల్పపు ఉత్తరారగంకేసి కదులుతోంది. చివరికది ఐస్‌బర్గ్‌ల క్షేత్రంగా పిలిచే అంటార్కిటికా దక్షిణ ప్రాంతానికి చేరేలా కనిపిస్తోంది. ప్రపంచంలోకెల్లా అతి పెద్దదైన ఐస్‌బర్గ్ ఇలా శరవేగంగా కరుగుతుండటం, కదిలిపోతుం డడం ప్రమాద సూచికేనని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## దర్యాప్తు చేయకుండానే నిందలా?: నిజ్జర్ కేసులో కెనడాపై భారత్ ఆగ్రహం



**న్యూఢిల్లీ,నవంబరు 25:**నిజ్జర్ హత్యకేసు దర్యాప్తునకు సహకరించాలని భారత్‌ను కెనడా అడుగుతోంది. దీనిపై భారత దౌత్యవేత్త మీడియాతో మాట్లాడారు. ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యవెనుక భారత్ ఏజెంట్ల హస్తం ఉండొచ్చని కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో చేసిన వ్యాఖ్యలు రెండు దేశాల సంబంధాలపై ప్రభావం చూపుతున్నాయి. ఈ కేసు విషయంలో కెనడా తీరుపై భారత దౌత్యవేత్త సంజయ్ కుమార్ వర్మ ఫైర్ అయ్యారు. దర్యాప్తు కొలిక్కిరాకముందే భారత్‌ను దోషిని చేశారంటూ మండిపడ్డారు. ఈ మేరకు ఓ మీడియా ఛానల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ట్రూడో చేసి ఆరోపణల గురించి ప్రశ్నించగా.. ఇక్కడ కొన్ని విషయాలను గమనించాలి హత్యకేసులో దర్యాప్తు ఒక కొలిక్కి రాకముందే భారత్‌ను దోషిగా నిర్ధారణ చేశారు. ఇదేనా చట్ట పాలనా..? అని సంజయ్ కుమార్ వర్మ అన్నారు. 'భారత్‌ను విచారణకు సహకరించమని అడుగుతున్నారు. క్రిమినల్ టర్మినాలజీ గమనిస్తే.. ఎవరినైనా విచారణకు సహకరిం చమని అడిగితే, వారు అప్పటికే దోషి అని అర్థం అని వ్యాఖ్యానించారు. అలాగే ఈ ఆరోపణలను సమర్థించే ఆధారాలు ఇవ్వాలని ఇప్పటికే తాము పలుమార్లు కెనడాను అడిగామని గుర్తు చేశారు. వాటిని పరిశీలించడానికి భారత ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఇదివరకు కూడా సంజయ్ వర్మ కెనడా ఉన్నతాధికారులను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జూన్‌లో నిజ్జర్ హత్యతర్వాత కెనడా పోలీసులు చేపట్టిన దర్యాప్తును ప్రభావితం చేసేలా ఆ దేశ అత్యున్నత స్థాయిలో అధికారులు బహిరంగ ప్రకటనలు చేశారని ఆరోపించారు. 'కేసు దర్యాప్తు మొత్తాన్ని తారు మారు చేశారు. ఈ హత్యలో భారత్ ఏజెంట్ల హస్తం ఉన్నట్లు చెప్పాలని కెనడాలోని అత్యున్నత స్థాయి అధికారులు నుంచి సూచనలు జారీ అయ్యాయి' అని ఘాటుగా స్పందించారు.

### దేశం వీడుతున్న శరణార్థులను సైతం వదలని పాకిస్థాన్

## ఎగ్జిట్ ఛార్జీల విధింపు

**ఇస్లామాబాద్, నవంబరు 25:** ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న పాకిస్థాన్ కొత్త ఆదాయ మార్గాన్ని ఎంచుకున్నట్టు కనిపిస్తోంది. పాక్‌ను వీడుతున్న అఫ్గానిస్థాన్ శరణార్థుల నుంచి ఎగ్జిట్ ఛార్జీలను వసూలు చేయాలని నిర్ణయం తీసుకుందని మీడియా కథనాలు వెల్లడించాయి. దీనిపై ప్రపంచ వ్యాప్తంగా నిరసన వ్యక్తం అవుతోంది. పాశ్చాత్య దేశాలు, ఐరాస పాక్ చర్యలను ఖండించాయి. 2021లో అఫ్గానిస్థాన్‌లో పౌర ప్రభుత్వాన్ని కూలదోసి, తాలిబన్లు అధికారం చేపట్టిన సంగతి విదితమే. వారి మునుపటి అచారక పాలనలో అనుభవిస్తున్న కష్టాలతో బెంబేలెత్తిన అఫ్గాన్ వాసులు పొట్ట చేతపట్టుకొని పలు దేశాలకు శరణార్థులుగా వలస వెళ్లారు. 2023 వరకు 64.3 లక్షల మంది శరణార్థులుండగా.. వారిలో 34.3 లక్షల మంది ఇరాన్‌ను ఆశ్రయం కోరారు. 21.3 లక్షల మంది పాకిస్థాన్‌కు వెళ్లారు.

అయితే పాక్ ఆర్థిక సంక్షోభంతో సతమతమవుతోన్న నేపథ్యంలో సరైన అనుమతులు లేకుండా పాకిస్థాన్‌లో నివసిస్తోన్న అఫ్గానీ యులను వారి స్వదేశానికి పంపించేస్తున్న విషయం తెలిసిందే. ఈ నెల 1వ తేదీ నాటికే దేశం విడిచిపోవాలని ఆదేశించిన పాక్ అధికారులు ఇంకా ఇక్కడే ఉన్నవారిపై ప్రస్తుతం చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం గడువు ముగిసిన



నేపథ్యంలో స్థానిక పోలీసులు ఇంటింటి తనిఖీలు చేపడుతున్నారు. ఇంకా ఇక్కడే అక్రమంగా నివసిస్తోన్న వారికి ప్రత్యేక కేంద్రాలకు తరలిస్తున్నారు. ఈ క్రమంలో పాక్ అనూహ్య చర్యలు ప్రారంభించింది. పునరావాస పథకాల ద్వారా పాశ్చాత్య దేశాలకు వెళ్లేందుకు ఎదురుచూస్తున్న వారు పాక్‌ను వీడేందుకు 830 డాలర్లు (సుమారుగా రూ. 69వేలు) చెల్లించేలా విధానాన్ని తీసుకు వచ్చింది. ఒక్కో వ్యక్తి ఈ మొత్తాన్ని కట్టాల్సి ఉంటుంది. మొదట అసలు ఆ మొత్తాన్ని 10 వేల డాలర్లు అనుకున్నారట. అయితే తర్వాత దాన్ని 830 డాలర్లకు తగ్గించారట. అయితే ఈ చర్యను పలు దేశాలు ఖండిస్తున్నాయి. పాక్ ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పటికీ శరణార్థుల నుంచి డబ్బు వసూలు చేయడం ఎబ్బెట్టుగా ఉందని వ్యాఖ్యానించాయి. అయితే ఈ విధానాన్ని మార్చుకునే ఉద్దేశం ఏదీ లేదని పాక్ విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించడం గమనార్హం.





## కరాచీ షాపింగ్ మాల్‌లో అగ్ని ప్రమాదం: 11 మంది మృతి


**కరాచీ,నవంబరు 25 :** పాకిస్థాన్‌లోని కరాచీలో ఘోర అగ్ని ప్రమాదం సంభవించింది. నగరంలోని ఓ షాపింగ్ మాల్ రెండవ అంతస్తులో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో11 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడానదరు. ఈ దుర్ఘటన శనివారం ఉదయం చోటుచేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉదయం 7గంటల సమయంలో స్థానికంగా ఉన్న షాపింగ్ మాల్‌లోని రెండో అంతస్తులో మంటలు చెలరేగాయి. పైన ఉన్న మరో మూడు అంతస్తులకు మంటలు వేగంగా వ్యాపించాయి. సమాచారమందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో 11మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. మరో ఆరుగురికి తీవ్ర గాయాలైనాయి. క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రికి తరలించారు. వీరి పరిస్థితి మిషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ రిస్క్యూ ఆపరేషన్‌ల్లో మొత్తం 42 మందిన ప్రాణాలతో రక్షించారు. భవనంలో మరికొందరు చిక్కుకొని ఉండొచ్చని భావిస్తున్న అధికారులు చర్యలు కొనసాగిస్తున్నారు. అయితే , ఈ ప్రమాదం జరగడానికి గలకారణాలు మాత్రం తెలియాల్సి ఉంది. షాపింగ్ సెంటర్లు, కాల్‌సెంటర్లు, కాల్ సెంటర్లు, సాఫ్ట్‌వేర్ హౌస్‌లతో ఉన్న ఈ భవనం ఆ ప్రాంతంలో ఎత్తైనది. గతంలో ఇదే షాపింగ్ మాల్‌లో విద్యుత్‌ఘాతంతో చిన్న ప్రమాదం చోటు చేసుకుంది.

## జర్నలిస్ట్ సౌమ్యా విశ్వనాథన్ హత్యకేసులో దోషులకు జీవితఖైదు

**న్యూఢిల్లీ,నవంబరు 25 :**జర్నలిస్ట్ సౌమ్యావిశ్వనాథన్ హత్యకేసులో ఢిల్లీ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసు దోషులైన నలుగురికి జీవిత ఖైదు విధిస్తూ తీర్పు ఇచ్చింది. మరో నిందితుడికి మూడేళ్ల జైలు ఖరారు చేసింది. హెడ్‌లైన్స్ టుడే న్యూస్ ఛానెల్‌లో జర్నలిస్టుగా పనిచేసిన 25 ఏళ్ల సౌమ్యావిశ్వనాథన్ 2008 సెప్టెంబర్30న హత్యకు గురైంది. ఆఫీసుముగించుకుని కారులో ఇంటికి వెళ్తుండగా దుండగుల కాల్పులు జరిపి హత్యచేశారు. దక్షిణ ఢిల్లీలోని తొలుత రోడ్డు ప్రమాదంగా భావించారు. ఫోరెన్సిక్ నివేదిక వచ్చిన తర్వాత తలకు బుల్లెట్ గాయం వల్ల ఆమె చనిపోయినట్లు తెలిసింది. సీసీ టీవీ ఫుటేజ్ కూడా నిర్ధారించింది. ఈఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు రవికుమార్, మిత్ శుక్లాను అరెస్టు చేశారు. వారిని ప్రశ్నించగా నేరం అంగీకరించారు. ఈ నేపథ్యంలో మిగితా నిందితులైన బల్జీత్ మల్లిక్, అక్షయ్ కుమార్‌తోపాటు సహకరించిన అజయ్ సేథీని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. 2010 జూన్‌లో ఈ కేసుపై చార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ కేసులో 15 ఏళ్ల పాటు విచారణ జరిపిన ఢిల్లీలోని సాకేత్ కోర్టు ఈ ఏడాది అక్టోబర్‌లో ఐదుగురు రవికపూర్, అమిత్ శుక్లా, బల్జీత్ మల్లిక్ అక్షయ్ కుమార్, అజయ్ సేథాని దోషులుగా నిర్ధారించింది.

## చివరిదశకు ఆదిత్యఎల్1 జనవరి 7నాటికి తుది విన్యాసాలు

**తిరువనంతపురం,నవంబరు 25 :** ఆదిత్య ఎల్1 ఉపగ్రహం తన చివరి దశకు చేరుకుంటోందని ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ వెల్లడించారు. సూర్యుడిని అధ్యయనం చేసేందుకు ఉద్దేశించిన 'ఆదిత్య ఎల్1' తన ప్రయాణంలో చివరి దశకు చేరుకుంటోంది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఈ విషయాన్ని ఏడాది జనవరి 7వ తేదీ నాటికి పూర్తవతాయని తెలిపారు. భారత్ నుంచి తొలి రాకెట్ ప్రయో గానికి 60ఏళ్లు పూర్తయిన సందర్భంగా తిరువనం తపురంలోని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో సోమనాథ్ పాల్గొని మాట్లాడారు." ఆదిత్యఎల్1 అంతరిక్ష నౌక తన మార్గంలో దూసుకెళ్తోంది. దాదాపు తన చివరి దశకు చేరుకుందని భావిస్తున్నా. దాన్నిఎల్1 పాయింట్ కక్ష్యలోకి ప్రవేశపెట్టేందుకుగానూ చివరి సన్నాహాలు ప్రస్తుతం జోరుగా సాగుతున్నాయి. దీనికి సంబంధించి బహుశా వచ్చేఏడాది జనవరి7 నాటికి తుది విన్యాసాలు పూర్తి చేస్తా అని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఓ వార్తా సంస్థకు వివరించారు. ఇదిలా ఉండగా.. చంద్రయాన్-3




విజయం తర్వాత సెప్టెంబరు 2నే ఆదిత్య ఎల్1ను ఇస్రో ప్రయోగించింది. పీఎస్ఎల్‌వీ సీ-57 వాహకనౌక ద్వారా ఈ ఉపగ్రహ ప్రయోగాన్ని చేపట్టారు. సౌర వాతావరణాన్ని లోతుగా అధ్యయనం చేయడం ఆదిత్య ఎల్1 లక్ష్యం. భారత్ తరఫున సూరుయడిని పరిశోధించేంకదు ఇస్రో చేపట్టిన తొలి మిషన్ ఇదే. భూమి నండుచి 15 లక్షల కి.మీ. దూరంలో ఉన్న లగ్రాంజ్ పాయింట్-1 చేరాక. దాని కక్ష్యలో పరిభ్రమిస్తూ అధ్యయనం మొదలు పెడుతుంది. ఈ వ్యోమనౌక మొత్తం ఏడు పేలోడ్లను మోసుకెళ్లింది. సౌరవాతావణం, సౌర జ్వాలలు, కరోనల్ మాస్ ఎజెక్షన్ తదితర విషయాలను అధ్యయనం చేసేందకు ఇవి కీలకమైన సమాచారాన్ని అందించనున్నారు.

## వైమానిక రంగంలో నూతన స్టార్టప్‌లకు బెంగళూరు టెక్ సమ్మిట్: ప్రియాంక్ ఖర్గే

**బెంగళూరు,ప్రభాతవార్త ప్రతినిధి నవంబర్ 25:** వైమానిక రంగంలో నూతన స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు కర్ణాటక ఐటీ రంగాన్ని ఉత్తేజపరచేందుకు ఈనెల 29నుంచి బెంగళూరు టెక్ సమ్మిట్ 2023 ప్రారంభం కానుందని రాష్ట్ర ఐటీ బిటిశాఖ మంత్రి ప్రియాంక్ ఖర్గె చెప్పారు. ఆయన శనివారం బెంగళూరులో విలేకరులతో మాట్లాడారు. ఈసారి బ్రేకింగ్ బౌండరీస్ పేరిట టెక్ సమ్మిట్ ఏర్పాటవుతుందన్నారు. టెక్‌నిపుణులు, స్టార్టప్ కంపెనీలు, టెక్నాలజీ ఇన్నోవేషన్స్ నాయకులు దీంట్లో పాల్గొంటారు. సిఎం దీనిని ప్రారంభిస్తారు. చంద్రయాన్ 3 ఇస్రో పెవిలియన్ కూడా సమ్మిట్‌లో ప్రత్యేక ఆకర్షణగా ఉంటుంది. టెక్నాలజీ బెంగళూరు శిఖరాగ్ర సమావేశంలో సిఎస్ఐఆర్ మాజీ డైరెక్టర్ ఆర్ఎ.మషెల్కర్ ప్రారంభిస్తారు. ఇన్ఫోసిస్ మెంటార్ నారాయణమూర్తి పాల్గొంటారు. సభలో 30దేశాల ప్రతినిధులు పాల్గొంటారు. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర పెవిలియన్లు ఏర్పాటు చేస్తారు.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

26 ఆదివారం, నవంబర్ 2023



# కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు, ఆదాయం రు,30.48లక్షలు.

**- ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు.**

**ఆత్రేయపురం, నవంబర్ 25( ప్రభాతవార్త )**



కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి శనివారం పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. ఈ ఒక్క రోజే స్వామివారికి 30 లక్షల 48 వేల 63 రూపాయల ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు వెల్లడించారు. తెల్లవారుజాము నుంచి భక్తులు వివిధ మార్గాల ద్వారా కాలినడకన సైతం వాడపల్లి గ్రామానికి చేరుకుని గౌతమీ గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి క్యూలైన్లో నిలబడి స్వామిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు,ఈవో రాజు,పర్యవేక్షకులు రాపాక శ్రీనివాస్, శ్రీదేవి, ఆలయ కమిటీ సభ్యులు పి సురేష్ రాజు, మెర్ల వెంకటేశ్వరరావు, రొట్టె రాజేశ్వరి రాజబాబు, మన్యం సూర్య కుమారి భాను, కే శారదాంబ శ్రీనివాస్, ఏపు గంటి కనకారావు, శనగన సత్యనారాయణ, వాడపల్లి వెంకట సత్య సాయి, సిబ్బంది నారాయణ, రామానుజన్, ఆలయ అర్చకులు భక్తుల వసతుల కల్పనకు,అన్న ప్రసాదాల పంపిణీకి సహకరించారు. అలాగే ఆత్రేయపురం ఎస్సై బి వై కిరణ్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది వాడపల్లి లో ట్రాఫిక్ ను నియంత్రించి, ఆలయం ఆవరణలో శాంతిభద్రతల అదుపునకు కృషి చేశారు.



# శ్రీ దత్త మణికంఠ పీఠం స్వాములకు బిక్ష ఏర్పాటు

## : ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానం నవంబర్ 25, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం కార్తీకమాస పర్వదినాన శ్రీ దత్త మణికంఠ పీఠం లో స్వాములకు స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ బిక్ష ఏర్పాటు చేశారు. శ్రీ దత్త మణికంఠ పీఠమునకు వచ్చిన ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్కు వేదమంత్రాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వాములకు మరియు భవానీలకు స్వయంగా ఆయనే ప్రసాదం వడ్డించారు అనంతరం గురుస్వాములు ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించారు.శ్రీ దత్త మణికంఠ పీఠం నకు లక్ష రూపాయల విరాళం అందించారు. శ్రీ మణికంఠ దత్త పీఠం స్వాములకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే నా వద్దకు తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. గురుస్వాములు, ఆకుల నాగేశ్వరరావు , ఆకుల మార్కండేయులు, బర్రే మల్లేశ్వర రావు, చెక్కా నూకరాజు, వాసిరెడ్డి సుబ్బారావు, మరియు సబ్బతి లోకేష్ తదితర స్వాములు పాల్గొన్నారు.



# ప్రత్తిపాడు వైఎస్ఆర్సిపి కి భారీ షాక్

## నియోజకవర్గంలో బయటపడ్డ అసమ్మతి

## -ఇద్దరు ఎంపీపీలు, ఎంపీటీసీ, సర్పంచ్ పార్టీకి రాజీనామా

**రౌతులపూడి, నవంబర్ 25( ప్రభాతవార్త ):**

ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైఎస్ఆర్ సీపీకి శనివారం భారీ షాక్ తగిలింది. ఒకేసారి ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, రౌతులపూడి ఎంపీపీ గంటిమళ్ల రాజ్యలక్ష్మి, భద్రవరం ఎంపీటీసీ కొప్పుల బాబ్జి, తూర్పు లక్ష్మీపురం సర్పంచ్ డాక్టర్ వీరం రెడ్డి నాగ భార్గవి ఆ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. దీంతో నియోజవర్గంలో ఎమ్మెల్యే పై ఉన్న అసమ్మతి బయటపడింది. పార్టీ ఆవిర్భావం నుండి సభ్యత్వం పొంది 2014, 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యేలు విజయానికి దోహదపడ్డ మమ్మల్ని పార్టీ పెద్దలు గుర్తించలేదన్నారు. ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ మా పట్ల అనుసరిస్తున్న వైఖరి పై ఎన్నోసార్లు పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడంతో మనస్థాపన చెంది పార్టీకి రాజీనామా చేస్తున్నామన్నారు. అవసరమైతే పదవులకు రాజీనామా చేయడానికి వెనుకాడ బోమన్నారు. స్థానిక సంస్థలకు ఎన్నికై పదవులు చేపట్టినా ఎమ్మెల్యే అలంకార ప్రాయంగాఉంచి అధికార యంత్రాంగంతో నిధులు ఖర్చు చేశారన్నారు. పైగా మాపై అదనపు వ్యక్తుల పెత్తనం చేస్తున్నారన్నారు. అయితే ఇప్పటివరకు ఎమ్మెల్యే పర్వత ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు పెట్టినా, అవమానాలు, వేధింపులకు గురిచేసినా భరించామన్నారు. ఈనెల 23న ప్రత్తిపాడు లో జరిగిన సామాజిక, సాధికార బస్సు యాత్రకు హాజరవ్వమని కనీసం పార్టీ నుండి గాని, ఎమ్మెల్యే నుండి గాని పిలుపు రాలేదన్నారు. దీంతో పార్టీలో గుర్తింపు లేనందున రాజీనామా చేస్తున్నామన్నారు. గిరిజన మహిళ నైనా నన్ను ఎంతోవేధిస్తున్నారని రౌతులపూడి ఎంపీపీ రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ జిగిరెడ్డి రమణమ్మ, మండల పార్టీ కన్వీనర్ జగిరెడ్డి శ్రీను, తన అనుచరులు నా ఇంటి మీదకు వచ్చి దౌర్జన్యంచేసినా పార్టీ పెద్దలు పట్టించుకోలేదన్నారు. పైగా మా పిల్లల పైన ఎఫ్ఐఆర్ నమోదు చేయించారని ఆమె వాపోయారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే తీరు వల్ల పార్టీకి నష్టం జరుగుతుందన్నారు. రాబోవు రోజుల్లో మరింతమంది బయటకు వస్తారని వారు వెల్లడించారు.



# అకుంఠిత దీక్షతో మహాశక్తి యాగం

## : వేలాదిగా పాల్గొంటున్న మాతృమూర్తులు





**కాకినాడ రూరల్, నవంబర్ 25 (ప్రభాతవార్త):**

స్వామి పరిపూర్ణానంద నేతృత్వంలో నిర్వహిస్తున్న మహాశక్తి యాగం లో అకుంఠిత దీక్షతో మాతృమూర్తులు లలితా సహస్రనామ కుంకుమార్చనలో పాల్గొంటున్నారని స్వామీజీ ప్రసంగించారు. 12వ రోజుకు 44 కోట్ల 30 లక్షల లలితా సహస్రనామ పారాయణ పూర్తయి, నాలుగు లక్షల ఖడ్గమాల స్తోత్రం జపించబడి డిసెంబర్ 13 తేదీకి లలితా సహస్రనామం 100 కోట్లు దాటిపోతుందని ఖడ్గమాల 11 లక్షలకు చేరుకుంటుందని స్వామీజీ తెలిపారు .విష్ణు సహస్రనామం శివ సహస్రనామం కన్నా ఉత్తమమైనది లలితా సహస్రనామం ని ఎక్కడ చూసినా మహాశక్తులే కనబడుతున్నారని స్వామి పరిపూర్ణానంద స్వామీజీ అన్నారు. 12వ రోజు ఉదయం 8 గంటల నుండి నక్షత్ర జపం వేలాదిగా పాల్గొన్న మాతృమూర్తులచే లలితా సహస్రనామంతో కుంకుమ పూజలు స్వామీజీ చేయించారు.ముఖ్య అతిథులుగా ప్రముఖ కవి సినీ గేయ రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు, తుని సత్యానంద సరస్వతి తపోవనం స్వామీజీ పాల్గొన్నారు . జొన్నవిత్తుల మాట్లాడుతూ స్త్రీ ప్రేమిస్తే ప్రపంచాన్ని జయించవచ్చు అని, కోపిస్తే ప్రళయంతాన్ని సృష్టిస్తుందని అటువంటి మహిళలు ఇంటి పనులకు చక్కదిద్దుకుని ఇక్కడికి వచ్చి లలితను పటిస్తున్నారంటే ఇది అమ్మవారి మహత్యం అని అన్నారు. ఇంత ప్రశాంతంగా ఇన్ని వేలమంది ఒకచోట చిన్న మాట కూడా మాట్లాడకుండా లలిత పారాయణం జరగడం మహా అద్భుతం అన్నారు. తుని తపోవనం స్వామీజీ మాట్లాడుతూ లోకంలో స్వధర్మ ఆవశ్యకత కోసం ఈ మహా యాగాన్ని పరిపూర్ణానంద స్వామి చేయించడం చాలా ఆనందదాయకమన్నారు. ఇక్కడ జరుగుతున్న తపస్సు స్వార్థంతో జరగడంలేదని జగదాంబ అనుగ్రహంతో జరుగుతోందని ప్రశాంత ఏకాంత వాతావరణంలో జరగడం గొప్ప విషయంగా ఆయన అభివర్ణించారు. పరిపూర్ణానంద స్వామీజీ మాట్లాడుతూ అంకుటిత దీక్షతో మహిళలు యజ్ఞాన్ని నిర్వహిస్తున్నారని అమ్మవారు అనుగ్రహం కూడా ఈ యాగానికి తోడైందన్నారు తపోవనం స్వామీజీ తాను విశాఖపట్నంలో ఉండేవారని ఆయన తాండవ నదికి చేరుకుంటే నేను గోదావరి నదికి చేరుకున్నానని చమత్కరించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు వాహన సేవ అనంతరం కోటిదీపారాధన అంగరంగ వైభవంగా నిర్వహించారు. భగలాముఖి హెూమం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తుని లో సాధికార బస్సు యాత్రకు నీరాజనం

**వేలాదిగా తరలివచ్చిన ప్రజానీకం**

**ప్రభుత్వం కల్పిస్తున్న సామాజిక న్యాయాన్ని వివరించిన మంత్రులు**

**- మంత్రి రాజా ఆధ్వర్యంలో సామాజిక సాధికార బస్సు యాత్ర**





**తుని (శంఖవరం) నవంబర్ 25 ప్రభాత వార్త**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాధికార బస్సుయాత్ర శనివారం కాకినాడ జిల్లాలోని తుని నియోజకవర్గంలో నిర్వహించారు. రాజా కాలేజ్ గ్రౌండ్ వద్ద సాయంత్రం స్థానిక మంత్రి దాడిశెట్టి రాజా ఆధ్వర్యంలో సామాజిక సాధికార బస్సుయాత్ర నిర్వహించారు.

ఈ సమావేశానికి జిల్లా ఇంచార్జ్ మంత్రి సిదిరి అప్పలరాజు, రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, బీసీ సంక్షేమం సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, కాకినాడ ఎంపీ వంగా గీత విశ్వనాథ లతోపాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు

ఈ సందర్భంగా మంత్రి సమాచార శాఖ మంత్రి వేణు మాట్లాడుతూ

బీసీలకు అన్ని రాజకీయ పదవుల్లో పెద్దపీట వేసి సామాజిక న్యాయం అనే పదానికి అసలైన నిర్వచనం చెప్పిన ప్రజా నాయకుడు సిఎం జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. రాష్ట్రంలో ఈరోజు బీసీ, ఎస్సీ ఎస్టీల తలెత్తుకుని గౌరవంగా బ్రతుకుతున్నారంటే సీఎం వైఎస్ జగన్ ఆయన పథకాలే కారణమని తెలిపారు ఇచ్చిన మాట తప్పరని ఎన్నికలకు ముందు ఇచ్చిన అన్ని హామీలు అమలు చేయడంతో పాటు, చెప్పిని అభివృద్ధి కార్యక్రమం అనేకం చేశారని చెప్పారు దేశంలో ఏ రాష్ట్రంలో కూడా చేయని విధంగా పథకాలను అందిస్తున్నారని గతంలో మనమందించే పథకాలను అవహేళన చేసిన చంద్రబాబు ఇప్పుడు ఇంతకన్నా ఎక్కువగా పథకాలు ఇస్తాను అంటున్నారని ఇది పేదలకు అందించే పథకాలని ఇప్పుడు తెలిసాయా అని ప్రశ్నించారు. రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన మాట్లాడుతూ ఓ రోడ్డు వేస్తాను బిల్డింగ్ కట్టేస్తానో అభివృద్ధి కాదని పేదవాడి జీవన ప్రమాణాలను పెంచి వారు ఆర్థికంగా ఎదిగినప్పుడే అభివృద్ధి జరిగినట్లు అన్నారు. మంత్రి దాడిశెట్టి రాజా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ పేదల అభివృద్ధికి అనేక పథకాల అమలు చేశారని , చంద్రబాబు బీసీ ఎస్సీ ఎస్టీలకు గుర్తింపు ఇవ్వకపోయినా ఆయన వద్ద ఈ వర్గాల నాయకులు ఎందుకు బానిసత్వం చేస్తున్నారో చెప్పాలన్నారు ఎస్సీగా పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా అనే అవమానించిన చంద్రబాబుపై అట్రాసిటీ కేసు పెట్టాలన్నారు. బడుగు బలహీన వర్గాలను భుజానికి ఎత్తుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారని 2024 లో సీఎం జగన్ ను ముఖ్యమంత్రిన చేయాలని ఆయన కోరారు అనంతరం సాంఘిక సంక్షేమ మంత్రి నాగార్జున, ఎంపీ వంగా గీత, మాజీ మంత్రి కురసాల కన్నబాబు, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ , దవులూరి దొరబాబు , పిఠాపురం ఎమ్మెల్యే దొరబాబు అనిల్ కుమార్ యాదవ్ అల్లు రాజబాబు తదితరులు ప్రసంగించారు . సమావేశం ప్రారంభం నుండి జై జగన్ జై రాజా అంటూ కార్యకర్తలు నినాదం చేశారు.. బస్సు యాత్రకు విచ్చేసిన నాయకులకు తుని లో భారీ ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గ వ్యాప్తంగా కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరావడంతో నాయకులు ఉత్సాహంతో ప్రసంగించారు

# ర్యాలీ జగన్మోహిని కేశవస్వామిని దర్శించినభారీ సంఖ్యలో భక్తులు.

## - ఆలయ ఈవో కృష్ణ చైతన్య.

**ఆత్రేయపురం, నవంబర్ 25( ప్రభాతవార్త )**



ఆత్రేయపురం మండలంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన ర్యాలీ శ్రీ జగన్మోహిని కేశవ స్వామి వారిని భారీ సంఖ్యలో భక్తులు సందర్శించి, అన్నదానానికి విరాళాలు అందిస్తున్నట్లు ఆలయ ఈవో కృష్ణ చైతన్య తెలిపారు. ఆలయం లో జరిగే అన్నదాన,అన్న ప్రసాదాల పంపిణీ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఆలయంలో అభివృద్ధి కార్యక్రమాలు భక్తుల సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.స్వామి వారి ఆలయంలో నిర్వహించే అన్నదాన పథకానికి ఆత్రేయపురం మండలం ర్యాలీకి చెందిన చెల్లు సత్య శివ 10వేల రూపాయలు విరాళం అందించారు. రావులపాలెం కు చెందిన సత్తి సూర్య భాస్కర్ రెడ్డి, లక్ష్మీ దంపతులు అన్నదానానికి పదివేల రూపాయలు విరాళం అందించారు. దాతలు స్వామిని దర్శించిన అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందించి, స్వామివారి ఫోటో చరిత్ర పుస్తకం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమాలలో ఆలయ సిబ్బంది లొల్ల శ్రీనివాస్, వర్మ, వేద పండితులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



# టీడీపీ ఇంటింట ప్రచారం

**అమలాపురం,నవంబరు25,ప్రభాతవార్త**

అమలాపురం పట్టణం 24,25 వార్డుల్లో టీడీపీ భవిష్యత్తు గ్యారెంటీ బాబు షూరిటీ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ప్రజలకు పథకాలను వివరిస్తూ అభివృద్ధి కావాలంటే చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలనిజిల్లా తెలుగు మహిళాధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి కోరారు. 27 న మొదలయ్యే జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్ర 28వ తారీకున అమలాపురం చేరుకుంటారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు ప్రజలందరూ పాల్గొని పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ భాస్కర్ల రామకృష్ణ,మాజీ కౌన్సిలర్ అంకం శ్రీనివాస్, బూత్ కమిటీ కన్వీనర్లు గుమ్మల్ల చిన్న, వీరన్న కొప్పుల బాబి, సీత. పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



# మహిళలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## -ఆదిత్య ఫార్మసీ లో ప్రివెన్షన్ ఆఫ్ వయొలెన్స్ ఎగైనెస్ట్ విమెన్ సదస్సు

## -పెద్దాపురం డిఎస్పీ లతా కుమారి

**గండేపల్లి నవంబర్ 25 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజీ ఆఫ్ ఫార్మసీలో ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ ఆధ్వర్యంలో మహిళా విద్యార్థులకు మహిళా అధ్యాపకులకు అవగాహనా సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి పెద్దాపురం డి ఎస్ పి కె.లతా కుమారి ముఖ్య అతిధి గా విచ్చేసి మాట్లాడుతూ మహిళలు సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, మహిళలకు ఆర్థిక స్వతంత్రం కలిగి ఉండాలని, ముఖ్య నిర్ణయాలను తీసుకోవడంలో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. గృహ హింస గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ డా. కె. రవి శంకర్ ముఖ్య అతిథి లతా కుమారి కి ఆదిత్య మెమొంటో అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ సదస్సులో ఇంటర్నల్ కంప్లైంట్ కోఆర్డినేటర్ ఏ. శ్వేతా, మహిళా ఉపాధ్యాయులు, మహిళా విద్యార్థులు పాల్గొన్నారు.



# ఉచిత నేత్ర వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానం నవంబర్ 25, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం ఉచిత నేత్ర వైద్య శిబిరంని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ శనివారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. స్థానిక బెజవాడ గార్డెన్లోని ఎమ్మెల్యే గొల్లపల్లి పార్టీ కార్యాలయంలో లయన్స్ క్లబ్ యానం పిల్లరాయ మరియు ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ హైదరాబాద్ వారి అనుబంధ సంస్థ శ్రీమతి రాజేశ్వరి రామకృష్ణన్ లయన్స్ వైద్యశాల సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. నేత్ర వైద్య శిబిరంనకు యానం మరియు చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు.ఎవరికైనా ఆపరేషన్ అవసరమైతే ఉచిత కంటి ఆపరేషన్లు , ఉచితంగా కళ్లజోళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పరిపాలన అధికారి మునిస్వామి, జిల్లా గవర్నర్ వేలూరి సూర్యనారాయణ , రీజినల్ చైర్మన్ ముదునూరి రామరాజు ,జి ఎల్ టి పెద్దిరెడ్డి ఉమ మహేశ్వర రావు,లయన్స్ క్లబ్ పిల్లారాయ ప్రెసిడెంట్ పులవర్తి శ్రీను , దంగుడుబియ్యం సత్యనారాయణ, డి. సతీష్ చంద్ర, నిరంజన్, సతీష్, అరిశెట్టి రాజేష్, రామకృష్ణ, వెంకట్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.




# ఆదిత్య లో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**గండేపల్లి నవంబర్ 25 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలో గల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలు, ఫార్మసి పాలిటెక్నిక్, బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాలల్లో ఆయా ఎన్.ఎస్.ఎస్. యూనిట్ల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు " రాజ్యాంగం ఆవశ్యకత " అనే అంశం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ఆయా కళాశాల ప్రిన్సిపాల్స్ అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో వక్తలు మాట్లాడుతూ రాజ్యాంగ యొక్క ఆవశ్యకత, ప్రాథమిక విధులు, ప్రాథమిక హక్కులు గురించి వివరించారు. రాజ్యాంగం రూపకల్పన అందు పొందుపర్చిన అంశాలు గురించి విద్యార్థులకు చర్చాగోష్టి ద్వారా వివరించడం జరిగింది. ప్రతి ఒక్కరు జాతీయ జెండా, జాతీయ గీతాన్ని, రాజ్యరంగాన్ని గౌరవించాలని తెలిపారు. పౌరుని ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లకుండా ప్రభుత్వం రక్షణ కల్పించే విధంగా మన రాజ్యాంగం పటిష్టమైన విధంగా రూపొందించడం జరిగింది, అందరికీ కులం, మతం, వర్గం అనే బేధం లేకుండా సమానం హక్కులు ఇవ్వడం జరుగుతుంద ని వివరించారు.అనంతరంవిద్యార్థుల చే ప్రతిజ్ఞ ను చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ డా. ఎం.శ్రీనివాస రెడ్డి,డా. దోలా సంజయ్,డా. ఆదిరెడ్డి రమేష్,డా. కె.రవిశంకర్,డా. డి.సతీష్ కుమార్,డా. సంజయ్ కుమార్, శ్రీ విలాస్ చవాన్, ఎస్.టి.వి.ఎస్.కుమార్, ఆయా కళాశాలల వివిధ విభాగాల అధిపతులు ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ లు వాలంటీర్లు పాల్గొన్నారు.



# టీడీపీ,జనసేన పార్టీల విస్తృత స్థాయి సమావేశం.

**మామిడికుదురు.నవంబర్25 ప్రభాతవార్త.**

పి.గన్నవరం నియోజకవర్గ పరిధిలోని తెలుగుదేశం,జనసేన పార్టీల విస్తృత స్థాయి సమావేశం శనివారం మామిడికుదురు మండలం లోని పాశర్లపూడి గ్రామంలో జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న ఇరు పార్టీల నాయకులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎవరు పోటీలో ఉన్నా అందరూ కలసి ఆ అభ్యర్థి విజయానికి కృషి చేయాలన్నారు. ఈనెల 27 వ.తేదీ నుండి పునఃప్రారంభం కానున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ యువగళం పాదయాత్రను అందరూ కలిసి విజయవంతం చేయాలన్నారు.ఈ సమావేశంలో మాజీ జెడ్పీ చైర్మన్ నామన రాంబాబు, డొక్కా నాథ్ బాబు,మండల పార్టీల అధ్యక్షులు మొల్లేటి శ్రీనివాస్,జాలెం శ్రీనివాస రాజా,వాసంశెట్టి కుమార్,అడబాల తాతకాపు,బోనం బాబు,మద్దాల పెదకాపు,పెనుమాల లక్ష్మి,కొండా జగదీష్,కొమ్ముల జంగమయ్య, అధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# పుట్టిన రోజు వేడుకలకు దూరంగా - సేవా కార్యక్రమాలలో బిజీ బిజీగా

**రావులపాలెం, నవంబర్ 25, (ప్రభాతవార్త) :**

ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పుట్టిన రోజు వేడుకలకు దూరంగా ఉన్నారు. ఆయన జన్మదినం నవంబర్ 26వ తేదీ ఆదివారం కాగా వేడుకలకు దూరంగా ఉంటున్నట్టు ప్రకటించారు. అయితే శనివారం ఆయన తన జన్మదినాన్ని పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రావులపాలెం మండలం ఊబలంక గ్రామంలోని మదర్ థెరిసా మనో వికాస కేంద్రం వద్ద జరిగిన కార్యక్రమంలో రావులపాలెం చుట్టుపక్కల ఉన్న పలు అనాథాశ్రమాలు, అంధుల పాఠశాలల బాలబాలికలతో కలిసి కేక్ కట్ చేసారు. అన్నదానం జరిపించారు. అనంతరం ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి దివ్యాంగులను షాపుకి తీసుకెళ్ళి కొత్త బట్టలు కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడపాటి శ్రీనివాసరెడ్డి (ఎమ్మెస్సార్), చిర్ల రామచంద్రారెడ్డి, కర్రి నాగిరెడ్డి, గొలుగూరి మునిరెడ్డి, కర్రి అశోక్ రెడ్డి, జవ్వాది రవిబాబు, తదితరులు పాల్గొన్నారు.



# కె. పెదపూడిలో చోరీ..

**అంబజీపేట,నవంబర్ 25, ప్రభాతవార్త..**

ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు తాళాలు పగలగొట్టిబంగారు ఆభరణాలు అపహరించుకుని పోయారని బాధితురాలు అంబాజీపేట పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాలుఇలా ఉన్నాయి. కె.పెదపూడికి చెందిన నూనె వెంకటలక్ష్మి ఈ నెల 24న తన పెదకుమార్తె ఇంటికి వెళ్లింది. తిరిగి శనివారం ఉదయం 10 గంటలకు ఇంటికి వచ్చే సరికి

తలుపులు పగలగొట్టి ఉండటాన్ని గుర్తించిందన్నారు. దాంతో లోపలకు వెళ్లి చూడగాబీరువా పగలగొట్టి చెల్లాచెదురుగా పడి ఉన్న వస్తువులను గుర్తించందన్నారు..బీరువాలో ఉన్న కాసు బరువున్న మంగళసూత్రాలు అపహరణకు గురైనట్లు గుర్తించిందన్నారు.బాధితురాలు వెంకటలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తచేస్తున్నట్లు ఎస్సై ఎ.చైతన్యకుమార్ తెలిపారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

## :లబ్ధిదారుల అవగాహన కొరకే

## వికసిత భారత సంకల్ప యాత్ర:డి పి ఓ కె.భారతి

**కాకినాడ రూరల్,నవంబర్ 25,(ప్రభాతవార్త):**

రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని డిపిఓ కే భారతి పేర్కొన్నారు. మండలంలోని రమణయ్యపేట గ్రామపంచాయతీ లో ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వికాసిత భారత్ సంక్షేమ పథకాల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా పంచాయతీ అధికారిని కే .భారతి మాట్లాడుతూ

భారత ప్రభుత్వం వివిధ వర్గాల ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల అవగాహన,లబ్ధిదారుల అభిప్రాయ సేకరణ కొరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోది ఆదేశాలతో వికసిత్ భారత సంకల్ప యాత్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.రూరల్ మండలం రమణయ్యపేట గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద పంచాయితీ ప్రత్యేక అధికారి,డిఎల్పిఓ పి.నారాయణ మూర్తి అధ్యక్షతన,పంచాయితీ కార్యదర్శి దవులూరి వెంకటరమణ రమణ ఆధ్వర్యంలో వికసిత భారత సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమం ప్రారంభానికి ముందు విధ్యార్థులతో కలిసి వందేమాతరం ఆలపించారు.కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన డిపిఓ భారతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రజలకు 17 రకాల సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందని వీటిపై ప్రజలు అవగాహన పెంచుకుని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.డిల్పిఓ నారాయణ మూర్తి మాట్లాడుతూ విద్యా, వైద్యం,మంచినీరు,గృహం,బ్యాంకులోన్లు,బీమా లాంటి అనేక సంక్షేమ పథకాలు కేంధ్రప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తుందని వీటిపై సచివాలయల్లో ప్రజలు తమ అర్హతను బట్టి ఆయా సంక్షేమ పథకాలు పొందవచ్చునని అన్నారు.ఆనంతరం పాఠశాల విద్యార్థులకు క్విజ్ కాంపిటేషన్ పెట్టి విజేతలకు బహుమతులు పంపిణి చేసారు.కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారిణి కర్రే స్వప్న మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ కేంద్ర ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందాలనీ తద్వారా జీవన ప్రమాణాలు మెరుగుపరుచకునేందుకు అవకాశాలు ఉంటాయని అన్నారు.కార్యక్రమంలో వివిధ సంక్షేమ పథకాలు వివరిస్తూ స్టాల్స్ ఎర్పాటు చేసారు.డిజిటల్ స్క్రీన్ ప్రధాని మోది ఉపన్యాసం,ప్రసారం చేసారు.అనంతరం దేశ సంక్షేమ ఇతర అంశాలపై ప్రతిజ చేయించారు.కార్యక్రమానికి పంచాయితీ సీనియర్ అసిస్టెంట్ బొంతు శ్రీనివాసరావు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయానికి వైసీపీ ప్రభుత్వంలో పెద్దపేట..ఎమ్మెల్యే కొండేటి..

**అంబాజీపేట, నవంబర్ 25, ప్రభాతవార్త..**



వైసిపి ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసిందని, లీజుకు లంకభూములు తీసుకున్న లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని ఆర్థికపురోభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. మండలంలోని తొండవరంలో ఐదేళ్లపాటు లీజుకు మంజూరైన సీ క్లాస్ లంక భూములను 51 మంది లబ్ధిదారులకుసర్పంచ్ పేరాబత్తుల రామలింగరాజు (దొరబాబు) ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శనివారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ ఒక్కొక్కరికి అర ఎకరం చొప్పున 25ఎకరాల భూమి లీజు పట్టాలు ఇవ్వడమైనదన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ టి. మంగతాయారు, ఏఎంసి వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు,సొసైటీ అధ్యక్షుడుదొమ్మేటి సత్యమోహన్, వైసిపి మండల శాఖ అధ్యక్షుడు వాసంశెట్టి చినబాబు,మద్దింశెట్టి పుల్లయ్య నాయుడు పేరాబత్తుల కొండలరావు, మద్దింశెట్టిమల్లిబాబు, నాగాబత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో మళ్ళీ జగనన్న నే ముఖ్యమంత్రిగా చూడాలి...మంత్రి వనిత

**చాగల్లు, నవంబర్ 25,ప్రభాత వార్త**

తూర్పు గోదావరి జిల్లా,చాగల్లు మండలం, చాగల్లు గ్రామంలో మొత్తం 5 సచివాలయాల పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి అయిందని రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వనిత తెలిపారు. శనివారం 166వ రోజు గడప గడపకు కార్యక్రమాన్ని చాగల్లు సచివాలయం - 4 పరిధి ఇందిరమ్మ కాలనీలో ఆమె నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి సీఎం జగనన్న నాలుగన్నరేళ్ల పాలనలో అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమం పూర్తి అయిన తర్వాత సచివాలయం భవనం వద్ద విజయోత్సవ సంబరాల్లో ఆమె పాల్గొన్నారు. భారీ కేక్ ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా తానేటి వనితకు పూలదండలతో, శాలువాతో ఘన సత్కారం చేశారు. సచివాలయ ప్రాగణమంతా బాణా సంచా కాల్పులతో మారుమ్రోగింది. ఈ సందర్భంగా మంత్రి వనిత మాట్లాడుతూ.. అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, నాయకుల సమన్వయం, సహాకారంతో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి కావడం ఆనందంగా ఉందన్నారు. వారందరికీ అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. ప్రతి కుటుంబంలో ఒకటి కంటే ఎక్కువ పథకాలు అందుతున్నాయని లబ్ధిదారులు చెబుతుంటే సంతోషంగా ఉందన్నారు. ఇది జగనన్న ప్రభుత్వ సుపరిపాలనకు నిదర్శనమన్నారు. మళ్లీ మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అవుతారని ప్రజలు దీవిస్తున్నారని వనిత ఆనందం వ్యక్తం చేశారు. స్థానికుల నుంచి వచ్చిన మౌలిక వసతుల కల్పన, రోడ్లు, డ్రైన్ల సమస్యలపై సంబంధిత అధికారులను పిలిచి ఆదేశాలు జారీ చేశారు. ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను కుటుంబ



సభ్యులకు వివరించారు. వారు పొందిన లబ్ధి వివరాలతో కూడిన సీఎం సంతకం చేసిన కరపత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం.... రాపాక

**మామిడికుదురు.నవంబర్25 ప్రభాతవార్త.**

గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శమని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు పేర్కొన్నారు.మామిడికుదురు మండలం కొమరాడలో స్థల దాతలు వలవల శ్రీరామమూర్తి, వెంకటేశ్వరమ్మ ఇచ్చిన స్థలంలో ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులు రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని,శిలా ఫలకాలను శనివారం అమలాపురం ఎంపీ చింతా అనురాధ,పి.గన్నవరం ఎమ్మెల్యే ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు లతో కలసి ఎమ్మెల్యే రాపాక ప్రారంభించారు.అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సచివాలయాల రూపురేఖలు మారిపోయాయన్నారు. అవసరమైన ప్రతీ గ్రామంలోనూ అధునాతన పద్ధతిలో నూతన సచివాలయ భవన నిర్మాణాలు జరిగాయన్నారు.ప్రముఖ రాజకీయ నాయకుడు వలవల బాబ్జీని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్,జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఖాదర్ బాషా, ఎంపీపీ కుసుమ వనజకుమారి, సర్పంచ్ వలవల సత్యవేణి, ఎంపీటీసీ వలవల పెదబాబు, మండల పార్టీ అధ్యక్షుడు బొలిశెట్టి భగవాన్,వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ఎండివై షరీఫ్,మల్లాడి విష్ణు,తహశీల్దార్ రియాజ్ హుస్సేన్,ఎంపీడీఓ కె.వెంకటేశ్వరరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు, సచివాలయ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాద మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి -బొడ్డు

**సీతానగరం నవంబర్ 25 ప్రభాతవార్త.**

మండలంలో వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాద మరణాలకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి అన్నారు. రాజంపేట గ్రామానికి చెందిన దూళ్ల దుర్గాప్రసాద్ ముగ్గళ్ళ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహం వద్ద వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం జరుగుతున్నప్పుడు కనీస ప్రమాణాలు పాటించకపోవడం ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకపోవడం వల్ల ఇప్పటివరకు ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని అనేకమంది అవయవాలు కోల్పోయిన్నారని ఈ మరణాలకు పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలని అన్నారు. రహదారి నిర్మాణం చేపట్టి నాలుగేళ్లు గడుస్తున్నా ఇప్పటికీ నిర్మాణం పూర్తి కాకపోవడం కేవలం నిర్లక్ష్యమేనని, కనీస నాణ్యత ప్రమాణాలు పాటించకుండా రహదారి నిర్మిస్తున్నారని ఎవరైనా అడిగితే అధికార పార్టీ నాయకులు అధికారులు ఏకపక్షంగా దుర్భాషలాడటం సరైన విధానం కాదని అన్నారు. కాంట్రాక్టర్లు అధికారులు ఇప్పటికైనా తమ విధానాన్ని మార్చుకొని ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు చేపట్టాలని, బాధితుల కుటుంబానికి తక్షణమే పరిహారం అందించాలనిలేనిచో తామంతా నిరసన కార్యక్రమం చేపడతామని అన్నారు. ఈ ఘటనలపై జిల్లా కలెక్టర్ గారికి ఆర్ అండ్ బీ ఎస్ఈ గారికి వినతిపత్రం అందిస్తామని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఈ రహదారిని నేషనల్ హైవేగా మార్చడం జరిగిందని చాలా కాలం ఉండవలసిన సందర్భంలో నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిన అవసరం ఉందని అన్నారు. అనంతరం రాజంపేట వద్ద ప్రమాద సూచికలను తెలిపే స్థూపాలను రోడ్డుపై ఏర్పాటు చేశారు. అనంతరం శుద్ధమెట్ట వద్ద జరిగిన తవ్వకాలను తెదేపా నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గెద్దం తిమ్మారావు, వలవల రాజా, గూడపాటి బాబి, గద్దె సురేష్, ఓబులేని కృష్ణ చైతన్య, అవిస్వామి, సతీష్, పుక్కాల శ్రీను తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రతి ఇంటికి సంక్షేమం అందించాం

## హోంమంత్రి తానేటి వనిత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

రాష్ట్రంలో ప్రతి గడపలో అర్హులైన అందరికీ సంక్షేమం అందిస్తున్నామని రాష్ట్ర హోంమంత్రి, ప్రకృతి విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 166వ రోజు సాయంత్రం కొవ్వూరు రూరల్ ఆరికిరేవుల గ్రామంలో హోంమంత్రి పర్యటించారు. ముందుగా గ్రామంలోని వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి గడప గడపకు ప్రారంభించారు. చిన్నారులు, మహిళలు, వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడుతూ వారి బాగోగులను అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా వారి కుటుంబాలకు ప్రభుత్వం చేకూర్చిన లబ్ధిని కుటుంబ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ కుల, మత, వర్గ, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ మూడున్నరేళ్ల కాలంలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమం గురించి ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలుకు జవాబుదారీ వహిస్తూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. మాట తప్పని, మడమ తిప్పని మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను చేసి చూపిస్తున్న ఘనత సీఎం వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రజల సమస్యలను తన పాదయాత్ర సమయంలో తెలుసుకొని అధికారంలోకి వచ్చిన వెంటనే నవరత్నాల పేరుతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. మ్యానిఫెస్టోలో చెప్పినవే కాకుండా చెప్పని హామీలను కూడా చేసి చూపిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సీఎం రూపొందించారన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించాలని సచివాలయ సిబ్బంది, అన్ని శాఖల అధికారులను హోంమంత్రి తానేటి వనిత ఆదేశించారు.



# ప్రియాంక గాంధీని కలిసిన.. మల్లాడి సత్తిబాబు

**యానం నవంబర్ 25, ప్రభాతవార్త :**

యానం నియోజకవర్గం యానం కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆంధ్రప్రదేశ్ బీసీసేన జనరల్ సెక్రెటరీ మల్లాడి సత్యనారాయణ (సత్తిబాబు) ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ ప్రియాంక గాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఎన్నికల ప్రచారానికి మధుర నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయభేరి సభ నిర్వహించింది. ఈ సభకు కాంగ్రెస్ అగ్రనేత ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ ప్రియాంక గాంధీ, పుదుచ్చేరి కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ వైద్య లింగం పాల్గొన్న సభలో మల్లాడి సత్తిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రియాంక గాంధీని మల్లాడి సత్తిబాబు, మల్లాడి బిరాస్వామి మర్యాదపూర్వకంగా కలిశారు



# యువత సరైన సత్ప్రవర్తన కలిగి ఉండాలి

## ఎస్ఐ యర్రంశెట్టి గణేష్ కుమార్

**గండేపల్లి నవంబర్ 25 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో ఎస్ఐ యర్రంశెట్టి గణేష్ కుమార్ యువతతో సమావేశమై గ్రామంలోని విశేషాలు గురించి చర్చించారు.యువత సరైన సత్ప్రవర్తన కలిగి ఉండాలని , ఎటువంటి గొడవలు జోలికి వెళ్లకూడదని సూచించారు. రాబోయే ఎలక్షన్ నేపథ్యంలో, ఉప్పలపాడు గ్రామంలో ఏ విధమైన గొడవలు జరగకుండా ఉండేందుకు గాను యువత ముఖ్యపాత్ర పోషించాలని, యువత చెడు వ్యసనాలు జోలికి వెళ్లకుండా క్రీడాస్ఫూర్తి కలిగి ఉండాలని సూచించినారు.ఆన్లైన్ మోసాల గురించి, లోన్ యాప్ మోసాల పట్ల యువతకు అవగాహన కల్పించారు.



# డిసెంబర్ 10న వైఎస్సార్ కుటుంబ సభ్యుల వనసమారాధన

**అందరూ తరలి రావాలి.. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఆత్మీయ పిలుపు..**

**సంకా సుధాకర్ లే అవుట్ లో ఏర్పాట్లు..**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**



డిసెంబర్ 10 , ఆదివారం వైఎస్సార్ కుటుంబ సభ్యుల కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్టు వైఎస్సార్సీపీ మండపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మీడియాకు వెల్లడించారు. కార్తీకవన సమారాధనను నిర్వహించే గొల్లపుంత రోడ్డులో సంకా సుధాకర్, పట్టణ ప్రముఖులకు సంబంధించి నూతనంగా వెలుస్తున్న గేటెడ్ కమ్యూనిటీ లే అవుట్ ను వైఎస్సార్సీపీ నేతలు వేగుళ్ల పట్టాభి రామయ్య చౌదరి, కర్రి పాపారాయుడు, రెడ్డి రాజబాబు, జడ్పీటీసీ పుట్టపూడి వీరవెంకట సూర్యనారాయణ(అబ్బు), సంకా బాబ్జి, వైసీపీ నేతలు కాళ్లకూరి నాగబాబు, కొమ్ము రాంబాబు, బూరిగ ఆశీర్వాదం, పప్పుల మసేను వెంకన్న (రేవు శ్రీను) తదితరులతో కలిసి ఆయన పరిశీలించి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడు, లక్ష్మీదేవి, సీతారాములు, వెంకటేశ్వరస్వామి, ఆంజనేయ స్వామి వార్ల చిత్ర పటాన్ని ఏర్పాటు చేసి టెంకాయలు కొట్టి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తోట త్రిమూర్తులు మాట్లాడుతూ పరమేశ్వరుడు, విష్ణుమూర్తిలకు అత్యంత ప్రీతికరమైన గడియలైన కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ప్రజలంతా కార్తీక వన సమారాధనలు జరుపుకోవడం సంప్రదాయంగా వస్తోందన్నారు. అందులో భాగంగా వైఎస్సార్ కుటుంబ సభ్యుల వన సమారాధన నిర్వహించాలని సంకల్పించడం జరిగిందన్నారు. డిసెంబర్ 10న గొల్లపుంత రోడ్డులోని సంకా సుధాకర్ లే అవుట్ లో వనసమారాధన ఏర్పాటు చేశామన్నారు. పరమేశ్వరుడు, లక్ష్మీనారాయణ స్వామి వార్ల దివ్యమైన ఆశీస్సులతో ప్రజలంతా ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. దాదాపు 70 వేల మందికి భోజన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ విషయాన్ని నియోజక వర్గంలోని మూడు మండలాల ప్రజలు గమనించి కుటుంబ సమేతంగా తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ సంతోషంగా గడిపేలా వినోద కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తున్నామని పిల్లా పాపలతో అందరూ విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన వైఎస్సార్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఆత్మీయ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ యువనేత తోట పృథ్వీరాజ్, కౌన్సిలర్ మెండు బాపిరాజు, కుడిపూడి రాంబాబు, వైసీపీ టౌన్ కన్వీనర్ ముమ్మిడి వరపు బాపిరాజు, వైస్ ఎంపీపీ పసుమర్తి నాగబాబు, జిన్నూరి సత్యసాయిబాబా, దూలం చక్రవర్తి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# వరి కోతలు వాయిదా వేయాలి

## వ్యవసాయ అధికారి గాంధీ

**శంఖవరం నవంబర్ 25 ప్రభాత వార్త**

వచ్చే నాలుగు రోజులలో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వరి కోతలు వాయిదా వేయాలని వ్యవసాయ అధికారి పి గాంధీ రైతులకు సూచించారు.శంఖవరంలో వరి నూర్పుడిలను రైతులతో పరిశీలించి సూచనలు ఇచ్చారు. తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కోసిన పంటను కుప్పగా చేసుకోవాలని లేదా నూర్చు కోవాలని కోరారు. నూర్చిన ధాన్యాన్ని తేమ శాతం పరిశీలించి రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామని , సాధారణ వరి రకం 75కి.లకు రూ.1637 మరియు ఏ- గ్రేడ్ రకం 75కి.లకు రూ .1652 చొప్పున కొనుగోలు చేయడం జరుగుతుంది అని వివరించారు.రబీ వరి సాగు నీటి అనుకూలతను బట్టి నారు నాటే పద్దతి లేదా వెదజల్లే పద్ధతిలో డిసెంబర్ 31లోగా పూర్తి చేయాలి అని తెలిపారు.అపరాలు వరి మాగాణిల్లో డిసెంబర్ 15లోగా వేసుకుంటే మంచి దిగుబడి పొందవచ్చు అని వివరించారు.రైతు భరోసా కేంద్ర సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

## జిలా కలెక్టర్ డా. కే. మాధవీలత

**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో ప్రభాతవార్త**

రానున్న రబీ లో మిల్లెట్స్ సాగుకు రైతులు ఆసక్తి చూపాలని, ఆమేరకు సబ్సిడీ పై విత్తనాలు అందజేయడం జరుగుతుందని రైతుల్లో అవగాహన కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కే. మాధవీలత తెలిపారు.శనివారం విజయవాడలోని సి ఎస్ విడిది కార్యాలయం నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఎస్ జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్రబీ ఎమ్ ఎస్ ఎమ్ ఈ - ఏం ఎస్ ఈ సిడిపి పథకం కింద కామన్ ఫెసిలిటీ సెంటర్స్ పై , మరియు కలెక్టర్ల వద్ద పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలు, రెవెన్యూ - (ఎ) రీ-సర్వేబీ జాతీయ రహదారులు, భూ సేకరణబీ ఎపి ఎఫ్ సి గోడౌన్ల కోసం భూమిని అందించడంబీ వ్యవసాయంబీ పశుసంరక్షణబీ డెయిరీ డెవలప్‌మెంట్‌బీ మిల్లెట్స్ ప్రమోషన్ బీ ఇంటి స్థలాలుబీ గృహ నిర్మాణంబీ డిగ్రీ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌పై సూచనలు - ఇంటర్న్‌షిప్ ఫెసిలిటేషన్‌లో సంభందిత శాఖ ల భాగస్వామ్యం పై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాధవీలత, జేసీ ఎన్. తేజ్ భరత్, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత వివరాలు తెలియ చేస్తూ, ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో కొనుగోలు చేసిన ధాన్యం కొనుగోలు కు చెంది 24 గంటల్లో చెల్లింపుల చెయ్యడం కోసం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. క్షేత్ర స్థాయి లో రైతులు కూడా పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. మిల్లెట్స్ సాగు చేసే విధానం పై ఆర్బికే ల ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 231 ఆర్బికెల లో 182 ఆర్బికే ల్లో కొనుగోళ్లు ప్రారంభించినట్లు తెలిపారు. క్షేత్ర స్థాయి లో అంచనాలకు అనుగుణంగా అవసరమైన గన్ని బ్యాగులను ఆర్బికే లలో అందుబాటులో ఉంచామన్నారు. వికిసిత్ భారత్ సంకల్ప యాత్ర కోసం రెండు ప్రచార వాహనాలు రావడం జరిగిందని, జిల్లాలోని 300 గ్రామ పంచాయతీ ల పరిధిలో 60 రోజుల రూట్ ప్రోగ్రాం సిద్ధం చేశామన్నారు..ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా పనులలో పురోగతి చూపామన్నారు. జగనన్న పాల వెల్లువ కార్యక్రమం కింద మహిళా పాడి రైతులకు రుణాల మంజూరు చేజ్ విధంగా తగు చర్యలు చేపట్టామన్నారు హౌసింగ్ శాఖకు సంబంధించి లేఔట్ పనులు, గృహ నిర్మాణాలు, నైపుణ్య శిక్షణ ఇతర ప్రాధాన్య కార్యక్రమాలపై లక్ష్యం సాధన జరుగుతుందన్నారు.వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, సీపీఓ ఏ.ముఖలింగం, డిపిఓ జె.సత్యనారాయణ, డిఎల్డీవో పి.వీణాదేవి, హౌసింగ్ అధికారి జి. పరశు రామ్, వ్యవసాయఅధికారి యస్.మాధవరావు, పశు సంవర్ధక శాఖ అధికారి ఎస్జిటి సత్య గోవింద్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.




Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# భక్తులతో కిక్కిరిసిన గాదరాడ





## -వేదపండితుల మంత్రోచ్చారణలు, భక్తుల శివనామ స్మరణలతో మారుమ్రోగిన ప్రాంగణం

**-ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో**

**నవంబర్ 25 (ప్రభాతవార్త):**

లోకకళ్యాణార్ధం, జనసేనపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు రాజ్యాధికార ప్రాప్తి కలగాలని రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జ్ బత్తుల బలరామకృష్ణ సతీమణి వెంకటలక్ష్మి దంపతులు నిర్వహిస్తున్న శ్రీ శతకుండాత్మక, మహారుద్ర, శతసహస్ర మహాచండీ సహిత శ్రీ రాజశ్యామల మహాయాగం శనివారం భక్త జనంతో కిక్కిరిసి పోయింది. కార్తీకమాస శుక్లపక్ష త్రయోదశి శనివారం కావడం తో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.శ్రీ వినాయకపూజ , శ్రీ పుణ్యాహవచనం, శ్రీ పంచగవ్యం, శ్రీ సోమకుంభ పూజ, యాగగాల నిర్మాణం - అగ్ని సంగ్రహణం, తీర్ధ సంగ్రహణం, శ్రీ దేవీ మహాత్య్మ పారాయణ, శ్రీ గణపతి జపం,109 కుండం గణపతి దశాంశం, 109 కుండం శ్రీ సుబ్రహ్మణ్య శత్రు సంహార మూలమంత్ర హెూమం, పూర్ణాహుతి, దీపారాధన,ఉపచారం నిర్వహించారు.కార్తీకమాస శుక్లపక్ష శనిత్రయోదశి, శనివారం తిధి కావడంతో ఈ విశేష పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ శనీశ్వర హెూమం, శనీశ్వర అభిషేకం నిర్వహించారు.శనిత్రయోదశి కావడంతో మహాన్న ప్రసాద వితరణలో నూనె ఉపయోగించకుండా మహాప్రసాదాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో, నియమ నిబంధనలననుసరించి నేతితో తయారు చేసిన మహా అన్న ప్రసాదాన్ని భక్తులకు సహపంక్తి ఏర్పాటు చేసి అందించారు.శ్రీ శతకుండాత్మక, మహారుద్ర, శతసహస్ర మహాచండీ సహిత శ్రీ రాజశ్యామల యాగ సందర్శనార్థం రాష్ట్రం నలుమూలల నుండి మహిళా నాయకులు విశాలి, సుంకర కృష్ణవేణి జిల్లా జనసేన పార్టీ వైస్ ప్రెసిడెంట్, కడలి ఈశ్వరి జిల్లా రీజనల్ కో-ఆర్డినేటర్ ముత్యాల శ్రీదేవి లక్ష్మి , వీరమహిళ కళావతి తరలివచ్చి యజ్ఞానంతరం సాంస్కృతిక కళావైభవ వేదికలో తమ అభిప్రాయాలను తెలియ జేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ విజయం కోసం, లోకకళ్యాణం కోసం చేసున్న రాజశ్వామల తప్పకుండా ఫలిస్తుందని, ఇంత గొప్ప కార్యాన్ని ఎంతో ఘనంగా ప్రతిఫలాపేక్ష లేకుండా బత్తుల బలరామకృష్ణ నిర్వహించడం మాకు మరింత ఉత్సాహాన్ని, నమ్మకాన్ని కలిగించిందని తెలిపారు.మహా కుంభమేళా ను తలపించనున్న గాదరాడఈనెల 27వ తేదీ, సోమవారం "కార్తీక పౌర్ణమి"రోజున బత్తుల బలరామకృష్ణ చేపట్టిన "మహాచండీ సహిత రాజశ్యామల" యాగశాల వద్ద మునుపెన్నడూ చూడని విధంగా అశేష 'భక్త జనసంద్రం'తో "మహా కుంభమేళా" ను తలపించనున్నదని నిర్వాహకులు బలరామకృష్ణ తెలిపారు.సోమవారం సుమారు 50 వేల నుండి 80 వేల వరకు భక్తులు యాగాన్ని దర్శించుకునే విధంగా అద్భుతమైన ఏర్పాట్లు చేశామన్నారు.యాగం ఆఖరి రోజు కార్తీక సోమవారం 27 విశిష్ట పర్వదినం కావడంతో వేలాది సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున నిర్వహణ కమిటీ, నాయకులు, జనసైనికులు, వీర మహిళలు ప్రతి ఒక్కరూ బాధ్యతగా, అప్రమత్తమై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బలరామకృష్ణ కోరారు.

# విద్యార్థులు ఓటు నమోదు చేసుకోవాలి ...

## ఎస్వీ కళాశాలలో ఆర్డిఓ కేశవర్ధన రెడ్డి ...

**అమలాపురం టౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త**

స్థానిక శ్రీ వేంకటేశ్వరా డిగ్రీ కళాశాల నందు ఓటు నమోదు పై అవగాహన కార్యక్రమం అర్.డి.ఓ కేశవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం శనివారం జరిగింది.ఈ సందర్భంగా అర్.డి.ఓ మాట్లాడుతూ పద్దెనిమిది సంవత్సరాలు దాటిన విద్యార్థులు అందరూ ఓటు నమోదు చేసుకుని బంగారు భవిష్యత్ నిర్మించాలి అని అన్నారు. మున్సిపల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, ఎమ్.అర్.ఓ శ్రీ పల్లవి, ప్రిన్సిపాల్ కె. మనోహర్,వైస్ చైర్మన్ కరాటం ప్రవీణ్ తదితరులు మాట్లాడుతూ విద్యార్థులు తమ ఓటు ను నమోదు చేసుకోవడం తో పాటు తమ కుటుంబ సభ్యులు,చుట్టూ పక్కల వారి అందరికీ అవగాహన కల్పిస్తూ ఓటు నమోదు కృషి చేయాలని అన్నారు.ఓటు కు నోటు చేటు అని అన్నారు. తదుపరి అర్.డి. ఓ కేశవర్ధన్ రెడ్డికి, ఎమ్ .అర్. ఓ పల్లవి ని ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ కె.వి.అర్.ఎన్ నరసింహారావు,ఎండీ కె .శ్రావణ్ దిలీప్, వై. వరప్రసాద్,సి.హెచ్ జాన్ పాల్,డా. కె.హెమవిజిత, సంశోన్, నాగరాజు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



# వికసిత్ భారత్ సంకల్ప యాత్రను విజయవంతం చేయండి... వేమా.

**మామిడికుదురు.నవంబర్25 ప్రభాతవార్త.**

నగరం,లూటుకుర్రు గ్రామ పంచాయతీల నందు ఆదివారం కేంద్ర ప్రభుత్వం నిర్వహించనున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం విజయవంతం చెయ్యడానికి అధికారులు కృషి చెయ్యాలని మాజీ ఎమ్మెల్యే,రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడు మానేపల్లి అయ్యాజీ వేమా కోరారు.ఈ సందర్భంగా మామిడికుదురు మండల పరిషత్ అధికారి కె. వెంకటేశ్వరరావు కు కార్యక్రమాన్ని గురించి వివరించారు.మండలం లోని అన్ని శాఖలకు సంబందించిన అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు,పురజనులను ఈ కార్యక్రమంలో భాగస్వాములు చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మెండా ఆదినారాయణ, పసుపులేటి మహా లక్ష్మిరావు, కటికిరెడ్డి తమ్మయ్యనాయుడు, కోటిపల్లి సాయిబాబు, ఏడిద బాబులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై దృష్టి సారించాలి

## -జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా

**కాకినాడ కలెక్టరేట్, నవంబర్ 25 (ప్రభాతవార్త):**

ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా పనులలో పురోగతి చూపాలని జిల్లా కలెక్టర్ డా.కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్.జవహర్ రెడ్డి..రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారులతో కలిసి శనివారం అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డా కృతికా శుక్లా..జాయింట్ కలెక్టరు ఎస్. ఇలక్కియ, జిల్లాస్థాయి వివిధ శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. వీక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యకలాపాలు, ఎంఎస్ఎంఈల కింద కామన్ ఫెసిలిటీ సెంటర్స్ ఏర్పాటు, రెవిన్యూ అంశాలకు సంబంధించి రీ సర్వే, జాతీయ రహదారులకు, మార్క్ఫెడ్ కు సంబంధించి గోదాములకు అవసరమైన భూసేకరణ, అసెండ్ భూముల పట్టాల పంపిణీబీ వ్యవసాయ శాఖకు సంబంధించి రబీ సీజన్ సన్నద్ధత, ఎరువులు సరఫరా, మిల్లెట్స్ సాగు వివరాలుబీ జగనన్న పాల వెల్లువ కార్యక్రమం కింద మహిళా పాడి రైతులకు రుణాల మంజూరుబీ హౌసింగ్ శాఖకు సంబంధించి లేఔట్ పనులు, గృహ నిర్మాణాలు, నైపుణ్య శిక్షణ ఇతర ప్రాధాన్య కార్యక్రమాలపై సీఎస్ జవహర్ రెడ్డి..కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై అధికారులు ప్రణాళికాయుతంగా పనిచేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. వీక్షిత్ భారత్ సంకల్ప్ యాత్రకు సంబంధించి



షెడ్యూల్ ప్రకారం క్రార్యక్రామాలు సక్రమంగా అమలయ్యేలా అధికారులు దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో ప్రస్తుతం ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయని, కొన్ని ప్రాంతాల్లో వరి పంట చివరి దశలో ఉన్నదున్నారు. సంబంధిత అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జెడ్పీ సీఈవో ఎ.రమణా రెడ్డి, పశుసంవర్ధక శాఖ జేడీ ఎస్. సూర్యప్రకాశరావు, జేడీ ఎన్ విజయ్ కుమార్, ఏడి సర్వే బి.లక్ష్మీ నారాయణ, డీసీవో దుర్గాప్రసాద్, డీఎస్వో ఎంవీ.ప్రసాద్, ఏడి మార్కెటింగ్ నారాయణరావు, వికాస పీడీ కె.లచ్చారావు, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, కాకినాడ, పెద్దాపురం డీఎల్‌డీవోలు ఇతర అధికారులు తదితరులు హాజరయ్యారు.

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం పటిష్టం గా అమలు చేయాలి

## -జాయింట్ కలెక్టర్ ఇలక్కియా

**కాకినాడ కలెక్టరేట్ , నవంబర్ 25 (ప్రభాతవార్త):**

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్ట పటిష్ట అమలుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి జాయింట్ కలెక్టర్ ఎస్ .ఇలక్కియా అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని విధాన గౌతమి సమావేశ మందిరంలో పిసి అండ్ పి ఎన్ డి టి యాక్ట్ 1994 ,1996 రూల్స్ పై ఓరియంటేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలుచేసేందుకు జిల్లాస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

జిల్లాలో చట్టం అమలు తీరుపై సమావేశంలో చర్చించారు. స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్, రెన్యువల్, ఆకస్మిక తనిఖీలు తదితరాలకు సంబంధించిన వివరాలను అధికారులు జాయింట్ కలెక్టర్‌కు వివరించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 139 అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాలు రిజిస్టర్ అయి ఉన్నాయని.ఇక పైనా విస్తృతంగా తనిఖీలు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం పరిధిలోని లక్ష్యాల సాధనకు చర్యలు తీసుకోవాలన్నారు. తనిఖీలను ముమ్మరం చేయాలని.. ఎక్కడా చట్ట ఉల్లంఘనలు జరక్కుండా చూడాలన్నారు. చట్ట ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సేవ్ గర్ల్ ఛైల్డ్, లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై ఆశాలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ వర్కర్లు, సూపర్‌వైజర్లు తదితరులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా అడిషనల్ సెషన్ డిస్టిక్ జడ్జ్ శ్రీమతి పి. కమలాదేవి మాట్లాడుతూ ఈరోజు మూడు చట్టాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ శిక్షణను ప్రతి ఒక్కరు సక్రమంగా విని చట్టాలను సక్రమంగా అమలు చేయాలని ఆమె సూచించారు. ఒక అంశానికి సంబంధించి క్రమశిక్షణ లేనప్పుడే ఆ అంశానికి సంబంధించి చట్టం వస్తుందని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరిలో వ్యక్తిగత క్రమశిక్షణ, మోరల్ ఎథిక్స్ ఉండాలని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరితో విచక్షణ పాటించి పి సి అండ్ పి ఎన్ డి టి యాక్ట్ పై ప్రజల్లో అవగాహన కల్పించి, పగడ్బందీగా అమలు చేయాలని ఆమె సూచించారు.

దిశ డి ఎస్ పి మెహర్ జైరాం ప్రసాద్ మాట్లాడుతూ టెక్నాలజీ డెవలప్మెంట్ అవుతున్న తరుణంలో దానిని వినియోగించుకొని లైంగిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన



అన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా , లైంగిక వేధింపులు చేసిన శిక్షలు కఠినంగా ఉంటాయని ఆయన అన్నారు. జిల్లా వైద్య శాఖ అధికారి జె. నరసింహ నాయక్ మాట్లాడుతూ పిసి అండ్ పి ఎన్ డి టి యాక్ట్ నాన్ బేయిలబుల్ యాక్ట్ అని అన్నారు . స్కానింగ్ సెంటర్లో ఎక్కడైనా మార్పులు చేసినా, డాక్టర్లు మారినా, ఎక్విప్మెంట్ మార్చినా వెంటనే సరైన సమాచారం అందించి అనుమతులు పొందాలని ఆయన అన్నారు .

జిల్లాలో పి సీ అండ్ పి ఎన్ డి టి యాక్ట్ బాగా అమలు చేయడం జరుగుతుందని ఇంకా ఎటువంటి లోటుపాట్లు లేకుండా పగడ్బందీగా అమలు చేయాలని ఆయన సూచించారు.కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజ్ ఫోరెన్సిక్ మెడిసిన్ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ పి .ఉమామహేశ్వరరావు పిసి అండ్ పి ఎన్ డి టి యాక్ట్ 1994 ,1996 నిబంధనలు అమలు తదితర వాటిపైనా, ఏ ఆర్ టి యాక్ట్ 2021 అమలు, సరోగసి రెగ్యులేషన్ యాక్ట్ 2021 అమలు గురించి వివరించారు . ఈ యాక్టు లపై స్కానింగ్ సెంటర్ల వారికి, డాక్టర్లకు పూర్తి అవగాహన ఉండాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ లావణ్య కుమారి, జిజిహెచ్ సూపరిండెంట్ డా. స్వప్న , డి ఐ ఓ , పి సి అండ్ పిఎన్ డి టి యాక్ట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ కె. రత్నకుమార్, ప్రొపిసర్లు, డాక్టర్లు ,ఎన్జీవోలు, వైద్య సిబ్బంది తదితరులు హాజరయ్యారు.సేవ్ గర్ల్ ప్రోగ్రాంలో విశిష్ట సేవలు అందించిన డాక్టర్లు , వైద్య సిబ్బందికి మెమొంటో, సర్టిఫికెట్ తో వారిని సత్కరించారు.

# స్టేట్ బ్యాంకు సేవలు అబినందనీయం...

## కలెక్టర్ హిమాన్షు శుక్లా

**అమలాపురం,నవంబరు25,ప్రభాతవార్త.**

విద్యార్థినీ విద్యార్థులు జనరల్ నాలెడ్జ్ ను మారుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్వయించు కుంటూ అవగాహన పెంపొందించుకునేందుకు వీలుగా భారతీయ స్టేట్ బ్యాంక్ కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు మంజూరు చేయడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. స్థానిక పట్టణ పరిధిలోని మద్దాలి వారి పేట సాంఘిక సంక్షేమ కళాశాల బాలుర వసతి గృహం నెంబర్ 3 కి టెలివిజన్ ను భారతీయ స్టేట్ బ్యాంక్ సి ఎస్ ఆర్ నిధులతో ఏర్పాటు చేయగా ఆ టెలివిజన్ ను శనివారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ ప్రాథమిక అవసరాలైన విద్య వైద్య రంగాలకు కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద నిధులు అందించి సమాజ అభివృద్ధిలో కీలకంగా వ్యవహరించాలని కార్పొరేట్ సంస్థలకు ఆయన పిలుపునిచ్చారు. స్థానికంగా కళాశాల విద్యార్థులకు టెలివిజన్ ద్వారా ఎప్పటికప్పుడు జనరల్ నాలెడ్జ్,సాంకేతికతను అప్డేట్ చేసుకుంటూ నేటి పోటీ ప్రపంచం లో రాణించేందుకు ఈ సౌలభ్యం దోహద పడుతుందన్నారు.ఆ దిశగా మరిన్ని సౌలభ్యాలు స్థానిక ప్రజానీకానికి కల్పించి సమాజాభివృద్ధిలో తమవంతు భాగస్వామ్యం వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ కమిషనర్ వీఐపీ నాయుడు,14 వ వార్డు కౌన్సిలర్ నాగారపు వెంకటేశ్వరరావు,పదో వార్డ్ కౌన్సిలర్ కొల్లాటి దుర్గాబాయి, భారతీయ స్టేట్ బ్యాంక్ ప్రతినిధి రమేష్,జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిని పి జ్యోతిలక్ష్మి దేవి,వసతి గృహ సంక్షేమ అధికారి భగవాన్ తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి..ఎమ్మెల్యే చిట్టిబాబు..

**అంబాజీపేట, నవంబర్ 25, ప్రభాతవార్త..**

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న దాన్యం కొనుగోలు కేంద్రాలను వరి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. మండలంలోని చిరతపూడి సొసైటీ కార్యాలయం వద్దఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ బొంతు శ్రీనివాసరావుఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిట్టిబాబు శనివారం ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టిబాబుమాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం ధాన్యం కొనుగోలుచేస్తారన్నారు. రైతు భరోసా కేంద్రాలు, సొసైటీల వద్ద ఏర్పాటు చేసిన ధాన్యంకొనుగోలు కేంద్రాలను రైతులు సద్వివినియోగం చేసుకోవాలన్నారు. దళారులకుధాన్యాన్ని విక్రయించి, మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాల్లోనే విక్రయించుకోవాలని అనంతరం ధాన్యం శాంపిల్స్, తేమ, నాణ్యతాప్రమానాలను ఆయన పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోట బేబిరాణి, వైస్ ఎంపీపీ నేతల నాగరాజు, అంబాజీపేట సొసైటీఅధ్యక్షుడు దొమ్మేటి సత్యమోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు,వైఎస్సార్సీపీ మండల శాఖ అధ్యక్షుడు వాసంశెట్టి చినబాబు, ఎంపీటీసీల మండలసమాఖ్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్,పేరి శ్రీను, కడలి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే రాష్ట్రంలో అభివృద్ధి

## తెలంగాణను కెసిఆర్ అప్పల రాష్ట్రంగా మార్చారు

## కాంగ్రెస్, బిఆర్ఎస్ అజెండా ఒక్కటే : యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్



వేదికపై అభివాదం చేస్తున్న యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ తదితరులు

**వేములవాడ, ప్రభాతవార్త:** డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణలో బుల్లెట్ ట్రైన్ వేగంలా అభివృద్ధి జరుగుతుందని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆధిత్యనాథ్ అన్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా యోగి వేములవాడలో పర్యటించారు. వేములవాడలో శనివారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బిజెపి అభ్యర్థి వికాస్ రావుకు మద్ధతుగా ప్రసంగించారు. యోగి సభాస్థలికి చేరుకోగానే యువకులు కేరింతలతో సభాప్రాంగణం మారుమోగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ రాజేశ్వరస్వామిని తలుచుకుంటూ వేములవాడ రావడం గొప్ప అనుభూతిగా ఉందని అన్నారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను కెసిఆర్ అప్పుల రాష్ట్రంగా మార్చారని మండిపడ్డారు. ముస్లిం ఓట్ల కోసం కెసిఆర్ ఎంఐఎంతో కలిసి నడుస్తున్నారని మాట్లాటడారు. బిఆర్ఎస్ కాంగ్రెస్‌తో కలిసి తెలంగాణ ప్రజలను దోచుకుంటుందని అన్నారు. 60 యేళ్లుగా నీళ్లు, నియామకాలు అనే నినాదంతో తెలంగాణ ప్రజలను అన్ని పార్టీలు మోసం చేశాయని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అంటే బ్రష్టాచార్ పార్టీ అని విమర్శించారు. 2017వ సంవత్సరం కంటే ముందు ఉత్తర ప్రదేశ్‌లో రైతుల ఆత్మహత్యలు జరిగేవని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ రాగానే ఆత్మహత్యలు లేవని అన్నారు. యూపిలో రెండు కోట్ల మంది రైతులకు కిసాన్ పథకం ద్వారా అన్ని సదుపాయాలు కల్పించామని అన్నారు. నరేంద్ర మోడీ నిద్రిత వ్యంలో నయా భారత్ పేరుతో దేశం అన్ని రంగాల్లో ముందుకు వెళ్తుందని అన్నారు. దేశంలోని ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. భారత దేశంలో ఎవరిపై దాడులకు దిగేది లేదని, అలాగని దాడులు చేస్తే వదిలేది లేదని అన్నారు. కరోనా టైంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే ఉచితంగా వ్యాక్సిన్ ఇచ్చేదా అని ప్రశ్నించారు. అదేవిధంగా అయోధ్యలో రామాంజనేయ ఆలయ నిర్మాణం జరిగేదా అని అన్నారు. గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫమలైందని అన్నారు. వేములవాడ వికాసం కోసం బిజెపి అభ్యర్థి వికాస్ రావును గెలిపించాలని కోరారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో వికాస్‌కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకొని అయోధ్య రామ మందిరం ప్రారంభానికి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అభ్యర్థి వికాస్ రావు, జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, రాష్ట్ర నాయకులు కుమ్మరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# 28 ఒక్క రోజునే 'రైతు బంధు' పంపిణీ

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** ఎన్నికల కమిషన్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో తెలంగాణ ప్రభుత్వం రైతు బంధు పెట్టుబడి సాయాన్ని అందించేందుకు సిద్ధమవుతోంది. ఈ నెల 28వ తేదీన సాయంత్రం వరకూ రైతులకు వారి బ్యాంకు ఖాతాల్లో డిబిటి పద్ధతిన నిధులు జమ చేయనుంది. రైతు బంధు సొమ్మును శనివారం నుండి ఇవ్వాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉన్నా ఈ నెల 25, 26, 27 తేదీల్లో మూడు రోజుల పాటు బ్యాంకులకు సెలవులు రావడంతో అందుకు అవకాశం లేకపోయింది. 25 శనివారం, 26 ఆదివారం, 27 గురునానక్ జయంతితో పాటు, కార్తీక పౌర్ణమి సందర్భంగా బ్యాంకులకు వరుసగా సెలవులు వచ్చాయి. మరోపక్క ఈ నెలాఖరున అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో 29, 30 తేదీల్లో రైతు బంధు సొమ్మును విడుదల చేయవద్దని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఇక మిగిలింది 28వ తేదీన విడుదల చేయాలని నిర్ణయించుకున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు వెల్లడించారు. ఆ రోజున సాయంత్రం వరకూ మాత్రమే బ్యాంకు ఖాతాలకు జమ చేయనుంది. దీనికి సంబంధించి అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు చేస్తున్నారు. రైతుబంధు పథకం ద్వారా యాసంగి సీజనులో 70 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. ఇందుకు దాదాపు 7,200 కోట్ల రూపాయల వరకూ నిధులు సమకూర్చే పనిలో ఆర్థిక శాఖ ఉంది.

**సోమవారం పొద్దుగాల టింగ్‌టింగ్: మంత్రి హారీశ్‌రావు**

కాగా నర్సంపేట్ రోడ్ షోలో పాల్గొన్న ఆర్థిక శాఖ మంత్రి టి హరీశ్‌రావు మాట్లాడుతూ రైతు బంధు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. తెలంగాణ రైతులకు రైతు బంధు దండుగా, రేవంతరెడ్డి అయితే బిచ్చం వేస్తున్నాడు కేసీఆర్ అని రైతులను బిచ్చగాళ్లు అని చిత్రీకరించి అవమానపరచారని విమర్శించారు, కానీ ఎన్నికల కమిషన్ పొద్దనే మీరు రైతు బంధు డబ్బులు వేసుకోవచ్చని చెప్పారని తెలిపారు. దేవుడు మన పక్షాన ఉన్నాడని, రైతులకు డబ్బులు ఇవ్వడం న్యాయమేనని దీవించిండన్నారు. ఈ రోజు శనివారం, రేపు ఆదివారం, ఎల్లుండి సోమ వారం పొద్దుగా చాయ్ తాగి టిఫిన్ తినగానే టింగ్‌టింగ్‌టింగ్ అంటూ మీ ఫోన్లు మోగుతాయని మంత్రి వెల్లడించారు.

# అర్ధరాత్రి దాకా గోయల్ ఇంట్లో సోదాలు

## డబ్బు దొరకలేదని వెళ్లిపోయిన ఎన్నికల సంఘం స్పెషల్ స్క్వాడ్

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** విశ్రాంత ఐఎఎస్ అధికారి, బిఆర్ఎస్ పార్టీ మాజీ సలహాదారు ఎ.కె గోయల్ ఇంట్లో అక్రమ నగదు వుందనే సమాచారంతో ఎన్నికల సంఘం స్పెషల్ స్క్వాడ్ శుక్రవారం రాత్రి చేబట్టిన సోదాలు అర్థరాత్రి రెండు గంటల వరకు కొనసాగాయి. బిఆర్ఎస్ పార్టీకి చెందిన అక్రమ నగదు గోయల్ ఇం ట్లో దాచి వుంచారని కాంగ్రెస్ నాయకులు కూడా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంతో దీనిపై ఎన్నికల సంఘం అధికారులు తమ స్పెషల్ స్క్వాడ్ సిబ్బందితో పా టు స్థానిక పోలీసులు, టాస్క్‌ఫోర్స్ పోలీసుల సహాయంతో రాత్రి ఏడు గంటల సమయంలో సోదాలు చేబట్టడం తెలిసిందే. ఈ సందర్భంగా గోయల్ ఇంటి వద్ద కాంగ్రె స్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొనడం విదితమే. ఈ తరుణంలో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజారుద్దీన్, పి సిసి ఉపాధ్యక్షుడు మల్లు రవి అక్కడికి రావడంతో మరింత ఉద్రిక్తత ఏర్పడింది. ఇదే సమయంలో నంబర్ ప్లేట్ లేని ఓ వాహనం గోయల్ ఇంట్లోకి వెళ్లడం, కొద్దిసేపు త రువాత బయటకు వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు ఆ వాహనాన్ని ఆపేందుకు యత్నించగా పోలీసులు లాఠీఛార్జి చేసి వారిని చెదరగొట్టారు. పోలీసుల లాఠీఛా ర్జిని అజారుద్దీన్, మల్లు రవి ఖండించడంతో పాటు గోయల్ ఇంటి వద్ద కార్యకర్తలతో కలిసి కొద్దిసేపు ఆందోళన చేబట్టారు. అయితే పోలీసులు ఆందోళన చేస్తున్న వారిని అక్కడి నుంచి బలవంతంగా వెళ్లగొట్టారు. మరోవైపు గోయల్ ఇంట్లో ఎన్నికల సంఘం స్పెషల్ స్క్వాడ్ సిబ్బంది అర్థరాత్రి రెండు గంటల వరకు తనిఖీలు చేసింది. ఆ యన ఇంట్లోని అన్ని గదులను, బీరువాలను స్పెషల్ స్క్వాడ్ సిబ్బంది పరిశీలించారని తెలిసింది. తనిఖీల సమయంలో మీడియా సిబ్బందితో పాటు ఇతరులను కూడా లోపలికి అనుమతించలేదు. తనిఖీలు ముగిసిన తరువాత గోయల్ ఇంట్లో ఎలాంటి డబ్బు దొరకలేదని ఎన్నికల సంఘం స్పెషల్ స్క్వాడ్ అధికారులు పోలీసులకు సమా చారం అందించి వెనుదిరిగారు. అయితే గోయల్ ఇంట్లో ఎన్నికల సంఘం స్పెషల్ స్క్వాడ్ అధికారులు నిర్వహించిన సోదాలు అంతా డ్రామాలా కాంగ్రెస్ నాయకులు అ భివర్ణించారు. నంబర్ ప్లేట్ లేని వాహనంలో డబ్బులను ముందుగానే తరలించి, అర్థరాత్రి వరకు తనిఖీలు చేసినట్లు నటించి ఏమీ లభించలేదని చెప్పడం మరింత పె ద్ద నాటకమని కాంగ్రెస్ నాయకులు శనివారం గోయల్ ఇంటి వద్ద మీడియాతో మాట్లాడుతూ తెలిపారు.

# రాష్ట్రంలో మరో రెండు రోజులు వర్షాలు

## అత్యధికంగా సింగారంలో 60 మిల్లీమీటర్ల నమోదు

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** తెలంగాణలో మరో రెండు రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది. బంగాళాఖాతలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో వర్షాలు పడనున్నాయి. రాష్ట్రంలో ఇగువ టోరోపో ఆవరణలో తూర్పు గాలులు వీస్తున్నాయని తెలిపింది. వీటి ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజుల పాటు తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వివరించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉష్ణోగ్రతల్లో తగ్గుదల చోటు చేసుకుంటుందని అంచనా వేసింది. దీని ప్రకారం కనిష్ట ఉష్ణోగ్రతలు 19 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయే అవకాశం ఉందని పేర్కొంది. కాగా గడచిన 24 గంటల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఒక మోస్తరు వర్షాలు కురిశాయి. రాష్ట్రంలోని సిద్దిపేట్ జిల్లా సింగారంలో 60 మిల్లీ మీటర్లు, ములుగు జిల్లా మేడారంలో 54 మిల్లీ మీటర్లు, నల్లగొండ జిల్లా తేల్దేవరపల్లిలో 43 మిల్లీ మీటర్లు, హన్మకొండ జిల్లా దామెర్లలో 37 మిల్లీ మీటర్లు, నల్లగొండ జిల్లా చందంపేట్‌లో 29 మిల్లీ మీటర్లు, నాగర్‌కర్నూలు జిల్లా వంకేశ్వర్‌లో 28 మిల్లీ మీటర్లు, వరంగల్ జిల్లా నల్లబెల్లిలో 27 మిల్లీ మీటర్లు, మేడిపల్లి, పాలకుర్తిలలో 23 మిల్లీ మీటర్లు చొప్పున వర్షపాతం రికార్డయింది.

# మోడీ, కెసిఆర్ వేర్వేరు కాదు

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే మారనున్న పేదల జీవితాలు

## బన్సీలాల్‌పేట్ సభలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

**హైదరాబాద్ (సికిందరాబాద్), నవంబరు 25, ప్రభాతవార్త:** మోడీ, కెసిఆర్‌లు వేర్వేరు కాదని ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే విమర్శించారు. సికిందరాబాద్ బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని సీసీనగర్‌లో నిర్వహించిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచారసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం మూడు పార్టీలు కలిసి సనత్‌నగర్‌లో ఒక మహిళపై పోరాటం చేస్తున్నాయని అన్నారు. పేదలు జీవించాలంటే సాధ్యంకాని పరిస్థితి కల్పించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా గ్యాస్ ధర రూ. 450 ఉండేదని నేడు వెయ్యి రూపాయలు వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గ్యాస్ ధరను తగ్గించి కేవలం రూ. 500లకే అందజేస్తామన్నారు. నేడు రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల ధరలు పెరిగాయని, వాటిని తగ్గించాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావల్సిందేనని చెప్పారు. కర్నాటకలో ఇచ్చిన హామీలు అన్ని అమలు జరపుతున్నామని, తెలంగాణలో కూడా ఇచ్చిన ప్రతీ హామీని అమలు జరుపుతామన్నారు. మోదీ కేసీఆర్‌లు తోడు దొంగలని, ఒకరు కొట్టినట్లు చేస్తే మరోకరు ఏడ్చినట్లు నటిస్తారని అన్నారు. హైద్రాబాద్‌కు వచ్చిన ప్రతిసారీ కేసీఆర్ అవినీతి పరుడని అంటున్న మోదీ, అమిత్‌షాలు కేసీఆర్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో ప్రతి ఒక్కరు ఆలోచించాలన్నారు. ఢిల్లీ లిక్కర్ కేసులో చాలామందిని అరెస్ట్ చేసిన ఈడీ తెలంగాణకు చెందిన వారిని ఎందుకు అరెస్ట్ చేయలేదో గమనించాలన్నారు. పేదల ఖాతాల్లో మోదీ రూ. 15 లక్షలు వేస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పారని వాటిని అమలు జరిపారాని ప్రశ్నించారు. 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోదీ ఇప్పటి వరకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలన్నారు. ఆప్ సర్కారుతో తెలంగాణ సీఎం కేసీఆర్ కుమ్మక్కు అయ్యారని, మద్యం స్కామ్ లో పాలుపంచు కున్నారని, కుమార్తె కోసం కేసీఆర్ మోదీతో చేతులు కలిపారని అన్నారు. హైద్రాబాద్‌లో నేహ్రు కాలంలోనే బీహెచ్ ఇఎల్ వంటి అనేక పరిశ్రమలు వచ్చాయని, వాటిని మోదీ సర్కార్ అమ్ముకుంటోందని విమర్శించారు. కేసీఆర్, మోదీ సర్కార్‌లు ధనికులకే కొమ్ముకాస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా పేదల బ్రతుకులు మారాలంటే, వారి పిల్లలకు చక్కటి విద్య, ఉద్యోగాలు కావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. సనత్‌నగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి కోట నీలిమను అత్యధిక మెజారిటీతో విజయం చేకూర్చిపెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యాక్రమంలో మాణిక్‌థాక్రె. మన్సూర్‌ఖాన్, బీఎం సందీప్, గురుదీప్ సప్పాల్, ప్రనవ్‌జా, అనిల్ యాదవ్, రాజ్‌కుమార్ వెంక ఇతర నేతలు పాల్గొన్నారు.

# అవినీతికి పరాకాష్ట తెలంగాణ రాష్ట్రం

## కుటుంబపాలనగా మారిన కెసిఆర్ హయాం

## సికిందరాబాద్ రోడ్‌షోలో బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా



రోడ్‌షో సందర్భంగా వారాసిగూడలో మాట్లాడుతున్న బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా

**హైదరాబాద్ (సికిందరా బాద్), నవంబరు 25, ప్రభాత వార్త:** తెలంగాణ వచ్చినప్ప టికి పేదల బ్రతులలో ఎలాం టి మార్పులు రాలేదని, తెలంగాణ ఫలాలను కేవలం కేసీఆర్ కుటుంబం మాత్రమే అనుభవిస్తోందని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా అన్నారు. ఒకవైపు నిరుద్యోగులు, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే కేసీఆర్ కుటుంబ పాలనలో కోట్లు కూడగట్టు కుంటున్నారని ఆరోపించారు. సికిందరాబాద్ నియోజకవర్గం బీజేపీ రోడ్‌షోలో భాగంగా బీజేపీ అభ్యర్థి మేకల సారంగపాణీ భారీ ర్యాలీ నిర్వహించారు. వేలాదిగా తరలివచ్చిన ప్రజలు, బీజేపీ నేతలు, కార్యకర్తల్లో రోడ్లు కాషాయ రంగును పులుముకున్నాయి. తెలంగాణ సంసృతికి అద్దంపట్టే విధంగా బోనాల, కళాకారుల నృత్యాలతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ. నడ్డాకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చిలకలగూడ చౌరస్తా నుండి వారాసిగూడ శివాజీ విగ్రహం వరకు రోడ్‌షో నిర్వహించారు. శివాజీ విగ్రహం వద్ద నడ్డా మాట్లాడుతూ తెలంగాణలో కేసీఆర్ పాలన అవినీతి మయంగా మారిందన్నారు. కేవలం 38వేల కోట్లతో పూర్తి కాల్సిన కాళేశ్వరం ప్రాజెక్టు 1లక్షా 2వేల కోట్లకు చేరిందన్నారు. కేసీఆర్‌కు కాళేశ్వరం ఏటీఎం గా మారిందన్నారు. నిరుద్యోగులు ఉద్యోగ అవకశాలలు లేక ఆత్మహత్యలు చేసుకుంటుంటే కేసీఆర్ కుటుంబ సభ్యులు మాత్రం మంత్రి, ఇత పదవులను అనుభవిస్తున్నారని అన్నారు. ఏ రంగంలో కేసీఆర్ అవినీతి లేదో చెప్పాలని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్, విద్యా, వైద్య ఇలా ఏ రంగంలో చూసుకున్నా కేసీఆర్ అవినీతి కనిపిస్తుందని తెలిపారు. ప్రజలు ఇకనైనా కళ్లు తెరవకపోతే తెలంగాణ అవినీతి తెలంగాణగానే మిగిలిపో తుందని అన్నారు. 9 సంవత్సరాల కిందట మనచేతుల్లో ఉండే మొబైల్ మేడ్ ఇన్ చైనా అని రాసి ఉండేదని, నేడు మెకిన్ ఇండియాలో భాగంగా మొబైల్లు మేడ్ ఇన్ ఇండియా అని ఉంటున్నాయని తెలిపారు. దేశాన్ని ప్రగతిపథం వైపు నడిపించే సత్తా కేవలం బీజేపీకి మాత్రమే ఉందని చెప్పారు. బీజేపీ తెలంగాణలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు జరుపుతామని హామీ ఇచ్చారు.

# మిత్రపక్షాల ధ్యేయం బిఆర్ఎస్ ఓటమి

## టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** కాంగ్రెస్ మిత్రపక్షాలు సిపిఐ జనసమితి సమన్వయంతో బిఆర్ఎస్ ఓటమితో తెలంగాణలో ప్రజారాజ్యం స్థాపించాలని ప్రయత్నం చేస్తున్నామని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. గాంధీభవన్‌లో సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యులు చాడవెంకటరెడ్డి, కిసాన్‌కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి టిజెఎస్ నాయకులు ప్రొ.విశ్వేరావు తదితరులు కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం కోసం కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు సమావేశమైనారు. అనంతరం మిత్రపక్షాల సమన్వయ కమిటీ కన్వీనర్ టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్ విలేఖరులతో మాట్లాడుతూ ప్రజలు మా కలయిను స్వాగతిస్తున్నారని తెలిపారు. రాష్ట్రం అంతా మాకు మద్దతు ఇస్తున్నదని తెలిపారు. మా కలయిక బిఆర్ఎస్ ఓడిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడవెంకటరెడ్డి మాట్లాడుతూ బిజెపి బిఆర్ఎస్ గెలుపుకోసమే పనిచేస్తున్నది అని ఆరోపించారు. కొత్తగూడెం సిపిఐ మిగితా ప్రాంతాల్లో కాంగ్రెస్ గెలిపించాలని చాడ కోరారు. దళితబంధు, బిసిబంధు మైనార్టీబంధు అన్ని బంధుచేస్తడని ఆయన ఆరోపించారు. తెలంగాణ సాధించుకున్న లక్ష్యం నెరవేరడానికి కాంగ్రెస్‌ను గెలిపించాలి. తెలంగాణ ఇద్దరు ఎంపిలలతో రాలేదు.జెఎసితో కొట్లాడితే వచ్చింది. సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని చాడ వెంకటరెడ్డి గుర్తుచేశారు. రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబపాలన కొనసాగుతోంది. కాళేశ్వరం అద్భుతం అన్నారు కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులు కూలలేదు నిరుద్యోగులను ఉద్యోగాలు ఇవ్వకుండా కెసిఆర్ నియంతవలే పాలన చేస్తున్నాడు వీటిని ప్రజలలోకి తీసుకొని వెళ్ళుతాము అనిఆయనతెలిపారు.

# దుబ్బాక అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యం

## బిజెపి అభ్యర్థి, ఎమ్మెల్యే రఘునందన్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**దుబ్బాక, (అక్బర్‌పేట భూంపల్లి), నవంబరు 25, ప్రభాతవార్త:** బిజెపి ఎమ్మెల్యేగా నన్ను గెలిపిస్తే దుబ్బాక నియోజకవర్గన్ని అభివృద్ధి చేస్తాన్నాని బిజెపి అభ్యర్థి ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రం లోని అక్బర్‌పేట చౌరస్తాలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి అభ్యర్థి ఎమ్మెల్యే రఘునందన్ రావు కార్నర్ మీటింగ్ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ 10 యేళ్ల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం మన్నారు. దుబ్బాక నియోజకవర్గంలోని బిజెపి ఎమ్మెల్యేగా నన్ను గెలిపింస్తే దుబ్బాకను మరింత అభివృద్ధి చేస్తాన్నారు. నేను గెలిచాకే దుబ్బాక నియోజకవర్గం లోని అన్ని పనులు పూర్తి చేశానన్నారు. అక్బర్‌పేట భూంపల్లి మండలంగా చేసింది నేనే అని అన్నారు. నేనే అధికారంలోకి వచ్చకే ప్రతి గ్రామాలలో సిసి రోడ్లు, డ్రైనేజీలు కట్టిచానన్నారు. అసెంబ్లీలో కొట్లాడి దుబ్బాకకు నిధులు తీసుకువచ్చానన్నారు. అదే విధంగా మరోసారి అవకాశం ఇస్తే దుబ్బాకను మరింత అభివృద్ధి చేసి రాష్ట్రనికి ఆదర్శంగా తిర్చిదిదుతమన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే బిసి బిడ్డను రాష్ట్రనికి ముఖ్యమంత్రిగా మోడి ప్రభుత్వం చేస్తుందన్నారు. ప్రజలు అభివృద్ధి వైపే ఉంటారని, అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యంమన్నారు.

# జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ

- 635 కిలోల ఎండుగంజాయి స్వాధీనం
- పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు, రెండు వాహనాలు

**సంగారెడ్డి టౌన్, నవంబరు 25, ప్రభాతవార్త:** వాహనాల తనిఖీలో పెద్ద మొత్తంలో అక్రమంగా తరలిస్తున్న ఎండు గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సంగారెడ్డి రూరల్ పోలీసులు, టాస్క్ ఫోర్స్ సిబ్బంది కలిగి సంగారెడ్డి శివారులోని కింగ్స్ హోటల్ పరిసరాల్లో వాహనాలు తనిఖీ చేస్తుండగా రెండు బొలేరో వాహనాల్లో అక్రమంగా తరలిస్తున్న ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పి సిహెచ్ రూపేష్ చెన్నూరి పేర్కొన్నారు. సంగారెడ్డి రూరల్ పోలీసు ఠాణాలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జిల్లా ఎస్పి రూపేష్ చెన్నూరి కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఎస్పి కథనం ప్రకారం... శనివారం ఉదయం వాహనాలను తనిఖీ చేస్తున్న తరుణంలో అటుగా వస్తున్న రెండు బొలేరో వాహనాలు (టిఎస్ 08 యుజే 8769), ఎంహెచ్ 27బిఎక్స్ 7748)లలో ట్రాలీ కింది భాగంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రాంతంలో 635 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు అక్రమంగా గంజాయిని తరలిస్తున్న బీహార్ రాష్ట్రం బక్సార్ జిల్లా స్టేషన్ రోడ్డు కళ్యాణ్ పూర్‌కు చెందిన డ్రైవర్లు శంబునాథ్ ఉప్పలయ్య (36), మహారాష్ట్రకు చెందిన సంజయ్ పాండురంగా గోండే (30), ఉత్తరప్రదేశ్ రాష్ట్రంకు చెందిన ప్రస్తుత నివాసం మెదక్ జిల్లా తూప్రాన్ మండలం కాళ్లకల గ్రామానికి చెందిన క్లీనర్ ప్రదీప్‌కుమార్ (19)లను అదుపులోకి తీసుకున్నామన్నారు. మహారాష్ట్రకు చెందిన హనుమాన్ మోహిత్, సమీర్ గవండేల ఆదేశం మేరకు ఒడిషా రాష్ట్రంలోని జన్‌భాయ్ ఏజన్సీ ప్రాంతం నుంచి ఎండు గంజాయిని త్రినాథ్ వ్యక్తి నుంచి కొనుగోలు చేసి తెలంగాణ రాష్ట్రం మీదుగా మహారాష్ట్రకు అక్రమంగా రవాణా చేస్తున్నట్లు తెలిపారు. గంజాయిని పండించినా, అక్రమంగా రవాణా చేసినా చర్యలు తప్పవని జిల్లా ఎస్పి రూపేష్ చెన్నూరి హెచ్చరించారు. అక్రమంగా తరలుతున్న గంజాయిని పట్టుకోవడంలో కీలకలంగా వ్యవహారించన ఇన్స్‌పెక్టర్ మహేష్‌గౌడ్, పిసి ఇస్మాయిల్, శంకర్‌లను ఎస్పి ప్రత్యేకంగా అభినందించారు.



మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పి రూపేష్ చెన్నూరి

# స్వేచ్ఛకు, నియంతృత్వానికి మధ్య పోరు: మల్లు రవి

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ విజయాన్ని బిజెపి అధి నాయకులు మోడీ, అమిత్‌షా, నడ్డా బిఆర్ఎస్ నాయ కులు కెసిఆర్ కలిసి కుట్రచేసినా అడ్డుకోలేరని ఇది స్వేచ్ఛకు నియంతృత్వంకు మధ్యజరిగే పోరని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి ఒక ప్రకనటలో ధీమావ్యక్తం చేశారు. అటువైపు నియంతలు వున్నారు ఇటువైపఉ ప్రజానాయకులు ఉన్నారు ప్రజలు ఏపక్షంలో వుంటారో ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలు స్వేచ్ఛను కోరుకుంటున్నారు.

# కెసిఆర్ పాలనలో ఆర్థికవ్యవస్థ చిన్నాభిన్నం

## ఇది 16 శాతం కమీషన్ సర్కార్

## ఎఐసిసి కోశాధికారి అజయ్‌మాకెన్

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో రాష్ట్రం ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నంచేశాడని ఏఐసిసి కోశాధికారి అజయ్ మాకెన్ అరోపించారు. శనివారం గాంధీ భవన్‌లో ఆర్టీసి కార్మికులతో సమావేశమైనారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణను బిఆర్ఎస్ అప్పులలో ముంచింది. రాష్ట్రంలో ప్రతి ఒక్కరిపై లక్షా30 వేల అప్పు వుంది. ఖాజానా ఖాళీచేసి పన్నులభారం మోపింది. డిస్కంలను 52వేల కోట్ల అప్పుతో ముంచింది. జెన్‌కోను అప్పులలో నెట్టింది. కరెంటు ఇచ్చే సోర్స్ లేకుండా చేసింది. లాభాల్లో ఉన్న సింగరేణి నష్టాల్లోకి నెట్టింది. దేశంలో 14.8 శాతం విద్యకు బడ్జెట్ కేటాయిస్తే తెలంగాణలో 7.6శాతం కేటాయించింది. పౌర సరఫరాల శాఖ ద్వారా 9వస్తువులు కాంగ్రెస్ ఇస్తే బియ్యంకు రేషన్ షాపులు పరిమితం చేసింది. నిత్యవసరాల ధరలు పెంచారు. దేశంతో పోలిస్తే ద్రవ్యో ల్బణం పెరిగింది. నిరుద్యోగం అధికంగా వుంది. సంక్షేమ పథకాలు మౌలిక వసతులు కోత విధించింది. ఇది 16 శాతం కమీషన్ సర్కార్ అని ఆయన అన్నారు. నిరుద్యోగభృతి ఇవ్వ లేదు. ఆర్టీసి కార్మికులకు పిఆర్‌సి ఇవ్వకుండా దోపిడీ చేసింది. ప్రభుత్వంలో విలీనం చేసి మళ్లీ మోసం చేయడానికే ప్రయత్నిస్తున్నది. ఆర్టీసి కార్మికులతో సమావేశంలో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ కూడా పాల్గొన్నారు.



ఉసిరి రైస్‌కి కావలసిన పదార్థాలు : .
6 ఉసిరి కాయలు, అరకేజీ రైస్ (ఉడికించినది), నాలుగు టీస్పూన్ల నూనె, 3 టీస్పూన్ల శెనగపప్పు, ఐదు స్పూన్ల పల్లీలు, ఆరు ఎండు మిర్చి, అర స్పూన్ ఆవాలు, ఒక స్పూన్ పంచదార, తగినంత ఉప్పు, ఒక కప్పు కరివేపాకు తరుగు, ఒక టీస్పూన్ మినపప్పు.

# ఉసిరి రైస్.. కార్తీకమాసం స్పెషల్..

**కార్తీక మాసంలో ఉసిరికాయలు ఎక్కువగా లభిస్తాయి. వాటితో ఎంతో ఈజీగా ఉసిరి రైస్ తయారు చేసుకోవచ్చు. అదెలాగో తెలుసు కుందాం.**



కార్తీకమాసంలో చాలా మంది ఉపవాసాలు ఉంటారు. ప్రత్యేక వ్రతాలు, పూజలు చేస్తారు. అంతా ఆధ్యాత్మికమే. అయితే శీతాకాలంలో కొన్ని రకాల రోగాలకు చెక్ పెట్టేందుకు.. అదే శీతాకాలంలో కొన్ని రకాల ఫలాలు కాస్తుంటాయి. వాటిలో చెప్పుకోతగ్గవి ఉసిరికాయలు. ఈ ఉసిరికాయలతో చట్నీలు చేసుకోవడం కామన్. వీటితో ఉసిరి రైస్ కూడా చేసుకోవచ్చు. ఇది ఎంతో ఈజీ కూడా. పిక్నిక్‌కి, వనభోజనాలకూ వెళ్లినప్పుడు.. అప్పటికప్పుడు దీన్ని తయారుచేసుకోవచ్చు. కార్తీకమాసంలో ఉసిరి చెట్టు కింద వనభోజనాలు చెయ్యాలనే సంప్రదాయం ఉంటుంది. ఆ చెట్టుకిందే ఎందుకో తెలుసా. ఉసిరి చెట్టు శీతాకాలంలో చక్కగా పెరిగి.. గుబురుగా ఉంటుంది. ఎక్కువగా ఆక్సిజన్ రిలీజ్ చేస్తుంది. అందువల్ల దాని కింద కాసేపు ఉంటే.. చక్కగా ఆక్సిజన్ అందుతుంది. అలాంటి ఉసిరి చెట్టు నుంచీ వచ్చే కాయలతో రెసిపీ చేసుకోవడం ఇంకా మంచిది. దీని వల్ల వింటర్‌లో వచ్చే ఆనా రోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చు.

**ఉసిరి రైస్ తయారీ :** ఉసిరికాయల్లో గింజల్ని తొలగించి మిక్సీల ముద్దలా చేసుకోవాలి. ఉడికిన అన్నాన్ని.. ఒ ప్లేటులో వేసి ఆరబెట్టుకోవాలి. స్టౌ వెలిగించి ప్యాన్ (బాణలి) పెట్టి.. నూనె వెయ్యాలి. నూనె వేడెక్కాక.. ఆవాలు, ఎండుమిర్చి, వెనగపప్పు, పల్లీలు, మినపప్పులను వేసి వేపాలి. అవి వేగాక ఉసిరి ముద్దను కూడా వేసిఐదు నిమిషాలు వేయించాలి. అందులో పసుపు, కరివేపాకు, నిలువుగా చిల్చిన పచ్చిమిర్చి లేదా ఎండు మిర్చి వెయ్యాలి. ఇప్పుడు అందులో రైస్ వేసి కలపొచ్చు. లేదా. ఆ మిశ్రమాన్ని రైస్‌లో వేసి కలపొచ్చు. లాస్ట్‌లో పంచదార వేసి కలిపి ఓ గంటసేపు పక్కన పెట్టాలి. అప్పుడు తింటే చాలా టేస్టీగా ఉంటుంది. కొత్త రెసిపీ తిన్న ఫీల్ కలుగుతుంది. ఈ రెసిపీని ఇంటి దగ్గర వండుకొని వన భోజనాలకు వెళ్లి.. అక్కడ తింటే కూడా చాలా మంచిది. ❑



# ఆరోగ్యం, ఆహ్లాదకరం కార్తీక వనభోజనాలు

**మన తెలుగు** పంచాంగం ప్రకారం తెలుగు నెలలు పన్నెండు. ఈ 12 నెలల్లో కార్తీకమాసానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. ఈ మాసంలో అందరికీ ప్రతిరోజు పండుగే ఆలయాల్లో, ఇళ్లల్లో పండగ వాతావరణంతో, దైవచింతనతో కలకలాడుతుంటుంది. ఇళ్లల్లో కూడా ప్రతిరోజు పండుగ వాతావరణం నెలకొని ఉంటుంది. ప్రతిరోజు ఇంట్లో పూజలు చేసి దీపాలంకరణ చేస్తారు. ముఖ్యమైన రోజులో ఆలయాలకు వెళ్లి పూజలు చేస్తుంటారు. అలాగే ఈ మాసంలో వచ్చే మరో ముఖ్యమైన పండుగ 'వనభోజనాలు' ఊరువాడ వనభోజనాలతో సందడిగా ఉంటుంది. ఈ మాసంలో వనభోజనాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఈ వనభోజనాలకు ఆధ్యాత్మిక చింతనతో పాటు, ఆనందం, ఆరోగ్యం, ఆహ్లాదకరం సందేశాన్ని కార్తీకం వనభోజనాలు మనకి ఎలుగెత్తి చాటి చెప్తాయి. మన దేశ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా హైందవ ధర్మాన్ని అనుసరించి పురాణ కాలం నుంచి వస్తున్న ఎన్నో పర్వదినాలను మనం జరుపుకుంటున్నాం. ఇందులో భాగమే ఈ కార్తీక మాసంలో జరుపుకునే వన సమారాధన కార్యక్రమం. దీనినే మనం 'కార్తీక వనభోజనాలు'గా పేర్కొంటాము. ఏడాదికాలంలో ఎప్పుడు కుదిరినా, కుదరక పోయినా బంధుమిత్రులతో కలిసి సమయం గడిపేందుకు ఈ కార్తీక వనభోజనాలు ఒక గొప్ప అనుభూతిని, ఆధ్యాత్మిక చింతనను కలగజేసాయి. పురాణ కథల ప్రకారం చెప్పాలంటే కార్తీక పురాణాల్లో వనభోజనాలు ఎంతో ప్రాశస్త్యాన్ని సంతరించుకున్నాయి. ఈ మాసంలో విష్ణుమూర్తిని ఆర్పించి వనభోజనాలు చేసిన వారికి సకల శుభాలు కలుగుతాయి. అందుకే మంచు కురిసే సమయంలో ఉసిరి చెట్టు కింద విష్ణుమూర్తిని పూజించి పిండివంటలతో కూడిన భోజనాన్ని ఉసిరి చెట్టు కింద ఆరగిస్తే గొప్ప పుణ్యఫలం దక్కుతుంది. ఈ కాలం హేమంత ఋతువు కాబట్టి ఇంకా చెప్పాలంటే శరత్ ఋతువు, హేమంత ఋతువు సంధి కాలము అవ్వడంతో శరత్కాలానికి సంబంధించిన సౌందర్యము హేమంత ఋతువుకు సంబంధించిన చలి ఒకే చోట ఉంటాయి కాబట్టి అద్భుతమైన, అందమైన ప్రకృతి మాత సౌందర్యాలను ఆస్వాదిస్తూ అందరూ సుఖసంతోషాలతో ఉండే విధంగా ఒక జ్ఞాపకంగా పదులుపరచుకోవచ్చు. ఈ కార్తీక వనభోజనాల

పురాతన శాస్త్రాలు భోజనం అరిటాకులోనే ఉత్తమమని చెబుతున్నాయి. అరటి ఆకులో ఎన్నో ఔషధ గుణాలున్నాయి. అవి శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అలాగే రావి ఆకులో భోజనం అరగిస్తే జననేంద్రియ దోషాలు పోతాయి. చిన్న పిల్లలకి చక్కటి మాటలు వస్తాయి. మోదుగ విస్తరిలో భోజనం అరగిస్తే కంటి దోషాలు కనుమరుగవుతాయి. మర్రి ఆకులతో కుట్టిన విస్తరిలో భోజనం ఆరగిస్తే ఆరోగ్యము, పచ్చటి ఆకుల్లో భోజనము ఆరగించడం వల్ల ఆ ఆకులోని క్లోరోఫిల్ వల్ల అనేక జబ్బులు, పేగుల్లోని క్రిములు తొలగిపోతాయి.



పండుగని వనాల్లో, తోటల్లో, నదీతీర ప్రాంతాల్లో, సముద్ర తీరప్రాంతాల్లో జరుపుకుంటారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు కలిసిప పైన చెప్పిన ప్రదేశాల్లో ఓ చక్కని ప్రదేశాన్ని ఎంచుకొని అక్కడ ఉసిరి, తులసి చెట్టుని కలిపి ఒక కుండీలో నాటి ఆ కుండీని తోటలో పెట్టి దీపాలంకరణ చేసి' ధాత్రి, తులసి, లక్ష్మీనారాయణ పూజ చేసుకోవాలి. ఇంకా పుష్పాలతో పూజించాలి. ఇలా ఉసిరి చెట్టు కింద విష్ణు భగవాన్‌ని ఎన్ని పుష్పాలతో పూజిస్తే అన్ని అశ్వమేధ యకాగాల ఫలితం దక్కుతుందని మన పురాణాలు చెబుతున్నాయి. పూజానంతరం కళా ప్రదర్శనకు ఈ తోటని చక్కని వేదికగా మనేం మలుచుకోవచ్చు. పిల్లలు, పెద్దలతో ఉన్న సృజనాత్మకతను తట్టి లేపే క్రీడలు, నృత్యాలు, సంగీత కచేరిలు నిర్వహించి మధుర స్మృతులుగా పదిలపరచుకోవచ్చు. ఆ తర్వాత పంచభక్ష పరమాన్నలతో ఉసిరి చెట్టు కింద కూర్చుని



భోజనం చేస్తే ఆ చెట్ల వల్ల వచ్చే గాలి దివ్యఔషధంగా పనిచేస్తుంది. ఇలా వనభోజనాలు చెయ్యడం వల్ల మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే కాకుండా మనం మన ప్రకృతిని కాపాడుకున్న వాళ్లమవుతాము. ఇలా అందరం కలిసి సంతోషంగా గడపడమనే సాంప్రదాయాన్ని తిరిగి మన పిల్లలకి అందించాలంటే మన పిల్లల్ని కూడా ఇందులో మమేకం చేయ్యాలి. మన సంస్కృతి సంప్రదాయాలకు సంబంధించిన కార్తీక మనభోజనాన్ని ఒక ఆరోగ్యకరమైన సంప్రదాయ బద్ధమైన రీతిలో మనం ఆస్వాదించి మన తర్వాతి తరాల వారికి ఓ మంచి జ్ఞాపకంగా అందిద్దాం.

**- పింగళి భాగ్యలక్ష్మి**



# మనకు బలమైయున్న దేవుడు

'నన్ను బలపరచువానియందే నేను సమస్తమును చేయగలను' (ఫిలిప్పీ 4:13). ఇది అపొస్తలుడైన పౌలు సాక్ష్యం. అవును మన బలం, శక్తి దేవుడై ఉన్నాడు. 'యుగయుగములవరకు మా దేవునికి స్తోత్రమును మహిమయు జ్ఞానమును కృతజ్ఞతాస్తుతియు ఘనతయు శక్తియు బలమును కలుగునుగాకని చెప్పుచు దేవునికి నమస్కారము చేసిరి' (ప్రకటన 7:12). మనం దేవుడిని స్తుతిస్తున్నప్పుడు ఈ అంశాలను దృష్టిలో పెట్టుకోవాలి. మనం దేవుడియందు నిజమైన భయభక్తులు కలిగి జీవించినప్పుడే దేవుడు తన ఆశ్చర్యఅద్భుత క్రియల్ని బయలుపరుస్తాడు. 'అందుకు సీమోను పేతురు-నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తు(అభిషక్తుడని)వని చెప్పెను, అందుకు సీమోను బర్ యోనా, నీవు ధన్యుడవు, పరలోకమందున్న నా తండ్రి ఈ సంగతి నీకు బయలుపరచెనేగాని నరులు నీకు బయలుపరచలేదు' (మత్తయి 16:16,17). విద్యలేని పామరుడైన పేతురుకు తండ్రియైన దేవుడు యేసుప్రభువు ఎవరో ప్రత్యక్షపరిచాడు. అలాగే పౌలు కూడా దేవుడిని పరిపూర్ణంగా ఎరిగినవాడై, ఆయనను సేవించాడు కాబట్టి ఎన్నో ప్రత్యక్షతలు దేవుడు పౌలుకు అనుగ్రహించాడు. పేతురు ప్రభువునందు విశ్వాసం బట్టి ప్రత్యక్షతలు పొందాడు. తద్వారా పేతురు, పౌలు గొప్పగా దేవుడి పరిచర్యను చేయగల్గారు. చివరికి హతసాక్షులుగా మరణించారు. మనం కూడా ప్రతివిషయంలోనూ దేవుడిపై ఆధారపడి, విశ్వాసంతో జీవిస్తే, దేవుడు తన గొప్పతనాన్ని మరింతగా బయలుపరుస్తూనే ఉంటాడు. ఆయన పరిచర్యలోనూ వాడబడతాం. దేవుడు అట్టి కృపను మనకు అనుగ్రహించునుగాక.

**- పి.వాణీపుష్ప**

అంతర్వాణి

**ఆరోగ్యం**

మోనోపాజ్ దశలో వేడి ఆవిర్లు, రాత్రిపూట చెమటలు పట్టడం వంటివి ఇబ్బంది




## దీంతో ఆరోగ్యం

పెడుతుంటాయి. ఇటువంటి లక్షణాలు తగ్గటానికి సోయాబీన్స్ వంటి వాటిల్లోని వృక్ష రసాయనాలు కూడా బాగా ఉపయెగపడతాయని పరిశోధకులు తేల్చారు. అయితే దీంతో రొమ్ము క్యాన్సర్ ముప్పు పెరిగే అవకాశం ఉండటం వల్ల చాలామంది స్త్రీలు ప్రత్యామ్నాయం చికిత్సఐల వైపు మొగ్గు చూపుతున్నారు. ❑

# అందానికి గంధం !

**మొటిమలు అవి మిగిల్చే మచ్చలు.. టీనేజీ అమ్మాయిలకు ఇంతకంటే పెద్ద కష్టం మరొకటి ఉండదేమో! వీటి నుంచి ఉపశమనం పొందడానికి అనేక సౌందర్య ఉత్పత్తులను వాడుతుంటారు. అలాంటప్పుడు మన వంట గదిలోనే పరిష్కార మార్గాలు న్నాయని మీకు తెలుసా..**

- చెంచా చొప్పున పసుపు, పెరుగును తీసుకుని బాగా కలపాలి. దీనిలో పావు చెంచా శనగపిండి, కొన్ని చుక్కల గులాబీనీరు, చిటికెడు చందనం పొడి వేసిచిక్కని పేస్ట్‌లా చేయాలి. దీన్ని ముఖానికి పట్టించి ఇరవై నిమిషాలాగి గోరువెచ్నఇ నీటితో కడిగితే సరి. చర్మం కాంతిమతంగా కనిపిస్తుంది.
- రెండు చెంచాల శనగపిండికి తగినన్ని పాలు కలిపి మెత్తని పేస్టులా చేయాలి. దీన్ని ముఖం, మెడకి పట్టించాలి. పూర్తిగా ఆరాక చల్లటి నీటితో శుభ్రం చేయాలి. ఇలా చేయడం వల్ల ముఖం మీద ఉండే మృతకణాలు తొలగిపోయి చర్మం యవ్వనంగా కనిపిస్తుంది.
- చిటికెడు కుంకుమపువ్వుని తీసుకుని దానిలో కొద్దిగా రోజ్‌వాటర్ వేసి రాత్రంతా నాననివ్వాలి. మరుసటి రోజు మెత్తని చూర్ణం చేసి చెంచా శనగపిండి వేసి ఆ పేస్టుని ముఖానికి పట్టించాలి. ఇది చర్మానికి కావల్సిన తేమనందించి, మృదువుగా చేస్తుంది.
- రెండు చెంచాల ఓట్‌మీల్ పొడిలో చెంచా తేనె, నిమ్మరసం వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని



మోముకి పట్టించి వేళ్లతో మృదువుగా మర్దనా చేయాలి. ఆరాక గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకుంటే సరి. మృదువైన, మెరిసే చర్మం మీ సొంతం అవుతుంది.

# వ్యాధిపై పోరాటం

**వెల్లుల్లి :** వెల్లుల్లి రొమ్ము కేన్సర్‌తో పోరాడే శక్తిని శరీరానికి అందిస్తుంది. రోజూ ఆహారంలో వెల్లుల్లి ఉంటే మంచిది. కెరోటి నాయిడ్స్ పుష్కలంగా ఉండే క్యారెట్, చిలకడ దుంప, బొప్పాయి, గుమ్మడి, టొమాటోలను ఎక్కువగా తీసుకోవాలి. వీటిలోని ఫైటో కెమికల్స్ వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి.

**క్యాబేజీ :** బయో యాక్టివ్ కాంపౌండ్స్ ఉండే కూరగాయలైన క్యాబేజీ, క్యాలీఫ్లవర్ వంటివి వ్యాధితో పోరాడే శక్తినిస్తాయి. పసుపులోని ఫైటో కెమికల్ రొమ్ము కేన్సర్ నుంచి తేలికగా బయటకు తెస్తుంది. అలాగే ఫ్లవనాయిడ్స్ ఉండే బ్లాక్ టీ, ఉల్లిపాయ వంటివి ఫ్రీరా డికల్స్‌తో పోరాడి, వ్యాధి నుంచి బయట పడటానికి సహకరిస్తాయి.

**ఆవునెయ్యి :** మంచి కొలెస్ట్రాల్ ఉన్న ఆవునెయ్యి, గింజ ధాన్యాలు, కొబ్బరి వేరుశనగ, గుమ్మడి, విసత్తనాలు, నువ్వులను ఎక్కువగా తీసుకోవాలి. పీచు ఉండే గోధుమ, ముడిబియ్యం వంటి వాటికి ప్రాముఖ్యతనివ్వాలి. యాంటీ ఆక్సిడెంట్స్, ఒమేగా-3 అధికంగా ఉండే ఫ్లాక్స్ సీడ్స్‌లో ఆయుర్వేద గుణాలు మెండు. ఇవి అనారోగ్యాన్ని తగ్గించే కృషి చేస్తాయి.



**సి విటమిన్ :** రొమ్ము కేన్సర్ బాధితులకు రెట్టింపు సి విటమిన్ కావాలి. ఉసిరి, జామ, నిమ్మ వంటి సి విటమిన్ ఉండే వాటిని ఎక్కువగా తీసుకుంటే వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. సహజ ఎరువులతో పండించే కూరగాయలను తీసుకోవడం, నిలువ సదార్థాలకుదూరంగా ఉండటం మంచిది.

**చక్కెరకు దూరం..** తాజా పండ్లు, ఎండుఫలాల నుంచి అందే చక్కెర శాతం శరీరానికి సరిపోతుంది. సాధారణ చక్కెరకు పూర్తిగా దూరంగా ఉండాలి. ప్రాసెస్డ్ ఫుడ్, ప్యాకింగ్ చేసినవి, బాగా వేయించిన ఆహార పదార్థాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. ఈ ఆహార నియమాలను పాటిస్తే శరీరానికి రొమ్ము క్యాన్సర్‌తో పోరాడే శక్తి అందుతుంది. ❑

# ఏ నూనె వాడాలి ? ఎన్ని వత్తులు వెలిగించాలి ?

**'దీపం జ్యోతి పరబ్రహ్మా.. దీపం జ్యోతి మహేశ్వర.. దీపేన సాధ్యతే సర్వం.. సంధ్యాదీపం నమోస్తుతే.. అంటూ దీపారాధన చేసి సకల దేవతలను పూజించడం పరిపాటే? దీపారాధన ఎంతో శ్రేష్టమైనది. ఇది సకల శుభాలను అందిస్తుంది. జీవితంలో వెలుగు నింపుతుంది. అందుకే ప్రతి ఒక్కరికీ దీపారాధన ఎలా చేయాలో తెలిసుండాలి.కార్తీక మాసం సందర్భంగా దీపం ప్రాముఖ్యం. దీపారాధన గురించి కొన్ని విశేషాలు తెలుసుకుందాం..**

**దుర్గాణాలు దూరం...** దీపంలో ఉన్న నూనె మనలో దాగున్న అనేక దుర్గుణాలకి సంకేతం అంటారు పెద్దలు. అందులోని వత్తి మనలోని అజ్ఞానానికి ప్రతీక. ఎప్పుడైతే మనం భక్తి భావనతో మనలోని దీపాన్ని వెలిగిస్తామో.. నెమ్మదిగా మనలోని అజ్ఞానం దహిస్తుంది. దుర్గుణాలన్నీ మాయమవుతాయి. అని నిగూఢంగా చెబుతుంది దీపం. అందుకే వెలిగే దీపాన్ని అజ్ఞాన తిమిరాలను తరిమే శక్తికి, కాంతికి సంకేతంగా భావిస్తారు. ఏ శుభ కార్యమైనా, ముఖ్యమైన కార్యక్రమమైనా.. జ్యోతి ప్రజ్వలనతోనే మొదలవుతుంది. దీపపు వెలుగు



వ్యక్తిలోని అజ్ఞానాన్ని, నిర్లక్ష్యాన్ని పోగొడుతుంది. దీనివల్ల మనం చేపట్టిన పనులన్నీ నిర్విఘ్నంగా పూర్తవుతాయి. అంతేకాదు దీపం వెలిగిస్తే ఎలాఐతే ఇల్లంతా కాంతివంతమవుతుందో, అలాగే దీపపు వెలుగు సమస్త బాధల నుంచి మనకు విముక్తి కల్పిస్తుందని ఓ నమ్మకం.

**వత్తి, ఎన్నో రకాలు !** దీపం వెలిగించడంలో వత్తిది ముఖ్యమైన పాత్ర. దీపంలోని వత్తుల్లో చాలా రకాలే ఉన్నాయి. అయితే ప్రధానంగా దూది, తామరపువ్వు కాండం, అరటి కాండంలో చేసిన వత్తులు మాత్రమే ఉపయోగిస్తారు. మన దేవుడికి ఏ రకమైన వత్తితో దీపారాధన చేస్తున్నాం. అనే అంశం మీద మనకు అందే ఫలం ఆధారపడి ఉంటుందని పండతులు చెబుతారు.

- సాధారణంగా దీపారాధనకి ఎక్కువ మంది ఉపయోగించేవి దూదితో చేసిన వత్తులు. దూదినీ పేని ఈ వత్తులను తయారు చేస్తారు. వీటితో దీపారాధన చేయడం వల్ల అదృష్టం కలిసి వస్తుందంటారు.
- తామరపువ్వు కాండంతో చేసే వత్తిని వాడితే.. సిరి సంపదలకు, విద్యా జ్ఞానానికి ప్రతిరూపాలైన దేవతామూర్తులు లక్ష్మి, సరస్వతుల కటాక్షాలు సిద్ధిస్తాయని పెద్దల నమ్మకం.
- జిల్లేడు పూలు ఎండిపోయాక వాటి గింజలతో పాటు ఉండే దూది లాంటి పదార్థంతో కూడా వత్తులు చేసుకోవచ్చు. దీంతో వత్తి వెలిగిస్తే వినాయకుడి ఆశీస్సులతో పాటు సంపూర్ణ ఆరోగ్యం సొంతమవుతుందట.
- పార్వతీ దేవిని ప్రసన్నం చేసుకోవాలంటే పసుపు వస్త్రంతో చేసిన వత్తులు మంచివి. వైవాహిక జీవితం సాఫీగా సాగాలని, పిల్లల సంక్షేమం కోసం ప్రార్థించే వాళ్లు ఎర్రని వస్త్రంతో దీపారాధన చేయాలి. దీనివల్ల దంపతుల మధ్య అవగాహన పెరిగి వైవాహిక జీవితం దృఢమవుతుందని పెద్దలు చెబుతారు.

**నూనె.. ఏది వాడాలి ? ....** ▸. దీపారాధనకు ఏ నూనె వాడాలన్నది చాలామందికి ఎదురయ్యే ప్రశ్న. అయితే మనం పూజించే దేవత, పొందాల్సిన ఫలాన పైన కూడా ఏ నూనె వాడాలన్న విషయం ఆధారపడి ఉంటుందంటారు పండితులు.

- . దీపారాధనకి ఆవు నెయ్యి ఉపయోగిస్తే.. ఆర్థిక సమస్యలు దూరం అవుతాయని ఓ నమ్మకం అతేకాదు.. ఆరోగ్యం, ప్రశాంతత, ఆనందం వెల్లివిరుస్తాయట. ▸ నువ్వుల నూనెతో చేసే దీపారాధన వల్ల మనల్ని వేధించే సమస్యలు, చెడు ప్రభావాలు, మనకు ఎదురయ్యే కష్టాలు తొలగిపోతాయి. అందుకే శన గ్రహ శాంతి కోసం ప్రయత్నించే వాళ్లు నువ్వుల నూనెని ఎక్కువగా ఉపయోగిస్తారు.
- కీర్తి, ప్రతిష్టలు పొందాలనుకునే వారు తమ ఇష్టదైవాన్ని ఆముదంతో ఆరాధిస్తే మంచిది.



- . ఇంట్లోని చెడు ప్రభావాలు తొలగించి శాంతి నెలకొల్పడానికి పంచదీప నూనెతో దీపారాధన చేయాలి. ఈ దీపారాధన మనలోని చెడు ఆలోచనల్ని దూరం చేయడమే కాదు. అనారోగ్యం, పేదరికాలను కూడా దరి చేరనివ్వదని పెద్దలు చెబుతారు. ఈ నూనెనుకొబ్బరి లేదా నువ్వుల నూనె, ఆముదం, వేప నూనె, ఇప్ప నూనె, ఆవు నెయ్యి కలగలిపి తయారు చేస్తారు.

**వత్తుల సంఖ్యా ముఖ్యమే! ....** ▸ దీపం వెలిగించడం మాత్రమే ముఖ్యం కాదు.. ఎన్ని వత్తులతో వెలిగిస్తున్నామనే విషయాన్ని కూడా పరిశిలించుకోవాలి. ఎందుకంటే వీటి ద్వారా కూడా మనం పొందే ఫలితం ఆధారపడి ఉంటుందని పండితులు చెబుతున్నారు. ▸ ఒక వత్తితోదీపం వెలిగించిన వారికి విజయం సిద్ధిస్తుంది. ▸ రెండు వత్తుల దీపం ఇంట్లో, కుటుంబంలో సామరస్యాన్ని పెంపొందించి, శాంతి నెలకొలనేలా చేస్తుంది. ▸ సంతాన ప్రాప్తి కలగాలంటే.. మూడు వత్తుల దీపంతో దైవాన్ని ఆరాధించాలి. ▸ నాలుగు వత్తులతో చేసే దీపారాధన వల్ల పేదరికం దూరమవుతుంది. 6. సంపద సిద్ధించాలంటే ఐదు వత్తులతో దీపారాధన చేయడం శ్రేష్ఠం. ▸ ఆరు వత్తులతో చేసే దీపారాధన వల్ల విజ్ఞానం ప్రాప్తిస్తుంది.

**.. దీపారాధన ఎలా చేసినా సరే..** స్వచ్ఛమైన మనసుతో, సంపూర్ణ భక్తితో దేవుడికి మిమ్మల్ని మీరు అర్పించుకొని చేస్తే తప్పనిసరిగా ఫలితం ఉంటుంది.❑

# కొట్టి చెబుతున్నారా?

**తోటి పిల్లల్ని కొడుతున్నాడని కొడుకు పై టీచర్ రోజూ ఫిర్యాదు చేస్తోంటే తల్లికి భయమేస్తూ ఉంటుంది. కావాల్సింది కొనివ్వకపోతే చేతిలోని వస్తువుతో తనను గాయపరిచే కూతుర్ని ఎలా మార్చాలో తెలియడంలేదు తల్లికి. పిల్లల్లో ఇలా హింసాత్మక ధోరణి కనిపిస్తే, చిన్నప్పుడే దాన్ని దూరం చేయాలంటున్నారు నిపుణులు.**

చిన్నారులకు కోపం వచ్చినప్పుడు కొన్నిసార్లు ఎదుటివారిని గాయపరుస్తుం టారు. వారెదుట పెద్దవాళ్లు లేదా తోటివాళ్లు ఇలా ప్రవర్తించడం చూసినా.. దాన్ని పిల్లలు నేర్చుకుంటారు. సహ విద్యార్థులు లేదా స్నేహితులపై పిల్లలు చేయి చేసుకున్నప్పుడు అందరెదుట తనపై తీవ్ర కోపాన్ని ప్రదర్శించకూడదు. అలాగని వాళ్లెదుట తల్లిదండ్రులు తమను తాము నిందించుకోకూడదు. మా పెంపకం సరిగ్గా లేదేమో అని.. ఆత్మన్యూతగా ప్రవర్తించ కూడదు. ఇలాచేస్తే పిల్లలపై అది మరింత చెడు ప్రభావాన్ని కలిగిస్తుంది. తన ప్రవర్తన సరైనది కాదని సున్నితంగా నచ్చజెప్పి, ఎదుటి వారికి సారీ చెప్పించాలి. వారితో స్నేహం చేయడానికి ప్రయత్నించమని చెప్పాలి.

**ఆలోచించి...** పిల్లల ప్రవర్తన గురించి ఆవేశంతో కాకుండా, ప్రశాంతంగా ఆలోచించాలి. వారి మనసులో ఎన్నో ఒత్తిళ్లుంటాయి. దాంతో అనాలోచితంగా అప్పటికప్పుడు అలా ప్రవర్తించే అవకాశం కూడా ఉండొచ్చు. అది శాశ్వతమైన హింసాత్మక ధోరణి కాకపోవచ్చు. ముందుగా చేస్తోంటే మాత్రం వారిని ఖండించి, తప్పు అని చెప్పాలి. లేదంటే ఇది అలవాటుగా మారి, కొనసాగించే ప్రమాదం ఉంది.



**నైపుణ్యాలు...** భావోద్వేగాలను నియంత్రించుకోలేకపోయినప్పుడు చిన్నారుల్లో ఈ రకమైన ప్రవర్తన కనిపిస్తుంది. తనకు కావాల్సింది దక్కడం లేదనే కోపంతో కూడా హింసాత్మక ధోరణితో సాధించాలనుకుంటారు. వారిని భయ పెట్టి ఆ అలవాటును మాన్పించడానికి ప్రయత్నించడం లేదా దండించడం వంటివి చేస్తే ఈ లక్షణం మరింత పెరిగే ప్రమాదం ఉంది. వాళ్లతో ప్రశాంతంగా మాట్లాడాలి. కోపోద్రేకాలను నియంత్రించుకొనే నైపుణ్యాలను అలవరచాలి. తల్లిదండ్రులు, తోబుట్టువులు, స్నేహితులు, సహ విద్యార్థులను గౌరవించడం నేర్పాలి. పిల్లలెదుట పెద్దవాళ్లు కూడా ఈ రకమైన ప్రవర్తన ప్రదర్శించ కూడదు. ఇంటి సమస్యలను సాను కూల ధోరణిలో పరిష్కరిస్తూ, నిత్యం ప్రశాంతంగా వ్యవహరాంచే తల్లిదండ్రులే పిల్లలకు గురువులు. వారినే స్ఫూర్తిగా తీసుకొంటారు.. ❑

## చెలి చిట్కా

చపాతీలు మిగిలిపోతే మర్నాడు వాటిని నూనెతో కాకుండా వెన్నతో కొద్దిగా కాల్చితే రుచిగా ఉంటాయి.



# మళ్లీ ఐపీఎల్ సందడి మొదలు



## ప్లేయర్ల వేలానికి రెడీ

## ఆటగాళ్ల రిటెన్షన్‌కు నేడే డెడ్‌లైన్

## డిసెంబరు 19న ప్లేయర్ల వేలం

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :** క్రికెట్ ప్రియులను ఉర్రూతలూగించిన వన్డే వరల్డ్ కప్ ముగిసిన నేపథ్యంలో త్వరలో మరో సీజన్‌కు సన్నాహాలు ఇప్పుడే మొదలయ్యాయి. వన్డే వరల్డ్ కప్ టోర్నీ పూర్తి కావడంతో అందరి దృష్టి ఇండియన్ ప్రీమియర్ లీగ్ వేలంపై నెలకొంది. దీంతో మళ్లీ క్రికెట్ సందడి ప్రారభం కానుంది. ఇందులో భాగంగా భారత్‌లో జరిగే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్-2024) వచ్చే సీజన్‌కు సంబంధించి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటి వరకూ 16 ఐపీఎల్ సీజన్లు జరగ్గా, వచ్చే ఏడాది 17వ సీజన్ కోసం భారత్ క్రికెట్ బోర్డు కసరత్తు ప్రారంభించింది. గత ఏడాది కొచ్చి వేదికగా ఐపీఎల్ వేలం నిర్వహించిన భారత్ క్రికెట్ బోర్డు వచ్చే ఏడాదికి సంబంధించిన లీగ్ కోసం డిసెంబరు 190న దుబాయ్ వేదికగా వేలం నిర్వహించనుంది. దీంతో ఐపీఎల్ 2024 టోర్నీకి సంబంధించి ఆటగాళ్ల రిటెన్షన్, మెగా వేలానికి సమయం ఆసన్నమైంది. ప్రాంచైజీలు ఈ నెల 26వ తేదీ నాటికి తమ ఆటగాళ్ల రిటెన్షన్ (రిలీజ్) జాబితాను డెడ్‌లైన్‌లోగా సమర్పించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ప్రాంచైజీలు ప్లేయర్లను తమ వద్దే అట్టిపెట్టుకోవడం లేదా వదిలివేయడం అనేది తేల్చుకునేందుకు మరో ఒక రోజు సమయం మాత్రమే ఉంది. ఈ నెల 26వ తేదీ నాటికి ఆటగాళ్ల జాబితాను ఇండియన్ ప్రీమియర్ లీగ్ నిర్వహకులకు ఆయా ప్రాంచైజీలు సమర్పించాల్సి ఉంటుంది. డిసెంబరు 19వ తేదీన ఆటగాళ్ల వేళ్లం జరగనుంది. ఈ క్రమంలో ఇప్పటికే కొన్ని జట్టు స్టార్ ప్లేయర్లనే వదిలేయడం విశేషం. కాగా గతంలో ఇతర జట్లతో పోటీ పడి మరీ భారీ ధర వెచ్చించి కొనుగోలు చేసిన పలువురు ఆటగాళ్లను సైతం కొన్ని ప్రాంచైజీలు వదులుకునేందుకు సిద్ధమయ్యాయి. ఇందులో హైదరాబాద్‌కు చెందిన సన్ రైజర్స్ కూడా ఉంది. ఐపీఎల్ 2023లో తెలుగు జట్టు సన్ రైజర్స్ హైదరాబాద్ దారుణంగా ప్రదర్శన చేసింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో తేలిపోయిన సన్ రైజర్స్ పట్టికలో అట్టడుగు స్థానంలో నిలిచింది. లీగ్ దశలో 14 మ్యాచ్‌లు ఆడి కేవలం 4 విజయాలను మాత్రమే అందుకుంది. ఐపీఎల్ చరిత్రలోనే సన్ రైజర్స్ జట్టుకు ఇది అత్యంత చెత్త ప్రదర్శన. ఐపీఎల్ 2023కి కొత్త కెప్టెన్, మంచి ప్లేయర్స్, సూపర్ స్టాఫ్ ఉన్నా, సన్ రైజర్స్ రాత మాత్రం మారలేదు. దాంతో మరోసారి ప్రక్షాళన చేసేందుకు నడుంకట్టింది.

ఇందులో భాగంగా గత ఏడాది జరిగిన ఐపీఎల్ వేలంలో ఇంగ్లండ్ ప్లేయర్ హ్యారీను 13.25 కోట్ల రూపాయలు పెట్టి మరీ సన్ రైజర్స్ సొంతం చేసుకుంది. అయితే ఐపీఎల్ ప్రదర్శన పేలంగా చేశాడు. 11 మ్యాచ్‌ల్లో కేవలం 190 పరుగులు మాత్రమే చేయగా, ఇందులో ఒక మ్యాచ్‌లో 100 పరుగులు చేస్తే మిగిలని 10 మ్యాచ్‌ల్లో కేవలం 90 పరుగులు మాత్రమే చేశాడు. దీంతో బ్రూక్‌కు ఉద్వాసన పలకాలని సన్ రైజర్స్ నిర్ణయించినట్లు సమాచారం. అంతేకాకుండా గత ఏడాది జరిగిన మినీ వేలంలో మయాంక్ అగర్వాల్‌ను 8.25 కోట్ల రూపాయలకు కొనుగోలుచేసినా ఐపీఎల్ 2023లో 10 మ్యాచ్‌ల్లో 270 పరుగులు చేయడంతో ఈ సారి అతడిని వదులుకోనుంది. ఇక 8.75 కోట్ల రూపాయలు పెట్టి వేలం పాడుకున్న వా షింగ్టన్ సుందర్ రాణించ లేకపోవడంతో అతన్ని కూడా వదలించుకునేందుకు సన్ రైజ్ సిద్ధమైంది. కాగా చెన్నై సూపర్ కింగ్స్ (సిఎస్కార్) స్టార్ ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్‌తో పాటు మరో ముగ్గురిని కూడా వదిలేయాలని నిర్ణయించుకున్నట్లు తెలియవచ్చింది. బైన్ స్టోక్స్ ధర 16.25 కోట్ల రూపాయలు గా ఉంది. ఈ నేపథ్యంలో చెన్నై కింగ్స్ మెగా వేలానికి కనీసం 30 కోట్ల రూపాయల మేర నిధులు సమకూర్చుకునే పనిలో పడింది. అలాగే ఇప్పటికే ఐపీఎల్‌కు వీడ్కోలు పలికిన అంబటి రాయుడు (6.75 కోట్ల రూపాయలు) తోపాటు, ప్రిటోరియస్, సినంద మగల, కేల్ జేమిసన్ కూడా వదిలేయాలని నిర్ణయించుకుంది.

ఈ సారి వేలంలో కొత్త ఆటగాడు రచిన రవీంద్ర, మిచెల్ స్టార్క్, ప్యాట్ కమిన్స్, డారిల్ మిచెల్ అందుబాటులోకి రానున్నారు. ఈ విధంగా అన్ని ప్రాంచైజీలు కలిపి 50 మంది ఆటగాళ్లను కొనుగోలు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా లఖ్‌నపూ సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జి) అనే ప్రాంచైజీ యువ బ్యాటర్ దేవదత్ పడిక్కల్‌ను తీసుకుంది.

దానికి బదులుగా రాజస్థాన్ ర్యాల్స్‌కు చెందిన ఫాస్ట్ బౌలరన అవేశ్ ఖాన్‌ను కొనుగోలు చేయనుంది. అలాగే ఎల్ఎస్‌జీ ప్రాచైజీ గౌతమ్ గంభీర్‌ను మెంటార్‌గా ఇప్పటికే వదిలేసింది. ఈ సందర్భంగా దేవదత్ ప్రత్యేకంగా మాట్లాడిన వీడియోను లఖ్‌నపూ షేర్ చేయడం గమనార్హం.

## ఐపీఎల్‌లోకి ద్రవిడ్

### జట్టుకు మెంటార్‌గా కీలక బాధ్యతలు

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** టీమిండియాను వీడి ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లోకి (ఐపీఎల్) రాహుల్ ద్రవిడ్ రాబోతున్నాడు. ఆ జట్టుకు మెంటార్‌గా కీలక బాధ్యతలు చేపట్టబోతున్నట్లు సమాచారం. టీమిండియాతో రాహుల్ ద్రవిడ్ కాంట్రాక్ట్ వన్డే వరల్డ్ కప్ టోర్నీతో ముగిసింది. దీని తర్వాత రాహుల్ భారత్ జట్టుకు కోచ్‌గా కొనసాగుతారా లేదా అనేదానిపై ఇంకా ఎలాంటి స్పష్టతా రాలేదు. అయితే ద్రావిడ్ టీమ్ ఇండియాతో కొనసాగకపోతే, కొన్ని ఐపీఎల్ ప్రాంచైజ్‌లు అతనిని చేర్చుకోవాలని భావిస్తున్నాయి. ద్రవిడ్ గతంలో కూడా ప్రీమియర్ లీగ్‌కు కోచ్‌గా పనిచేశాడు. రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ డేర్‌డెవిల్స్ (ప్రస్తుతం ఢిల్లీ క్యాపిటల్స్)లకు మెంటార్‌గా బాధ్యతలు నిర్వర్తించాడు. ఇప్పుడు లక్నో సూపర్ జెయింట్స్ అనే ప్రాంచైజీ ద్రవిడ్‌ను తమ జట్టులోకి చేర్చుకోవాలని భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. లక్నో 2022 నుండి ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లోకి అడుగు పెట్టింది. ఈ ప్రాంచైజీ రెండు సంవత్సరాలుగా ఉంది. ఈ ప్రాంచైజీ రెండు సీజన్లలో ప్లే ఆఫ్‌లకు చేరుకుంది. ఈ సమయంలో గౌతమ్ గంభీర్ జట్టుకు మెంటార్‌గా వ్యవహరిస్తున్నాడు. అయితే ఇటీవల గంభీర్ లక్నోను వదలి తన పాత జట్టు కోల్‌కతా నైట్ రైడర్స్‌కు వెళ్లిపోయాడు. ఈ నేపథ్యంలో ద్రవిడ్ పదవీ కాలాన్ని పొడిగించడం లేదా కోచ్ పదవికి మళ్లీ దరఖాస్తు చేసుకోవడంపై భారత్ క్రికెట్ బోర్డు ఏమీ చెప్పలేదు. ఈ విషయమై ఇరు వర్గాల నుండి ఏమీ తేల లేదు. ద్రవిడ్ 2021 నుండి టీమ్ ఇండియా కోచ్‌గా కొనసాగుతున్నాడు. అతను ఈ పదవిని స్వీకరించాలని అనుకోవడం లేదని తెలుస్తోంది. అయితే అప్పటి భారత్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ అతనిని ఒప్పించాడు. మరి ఈ సారి ద్రవిడ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడో అనేది సందిగ్ధంగా ఉంది. టీమ్ ఇండియాతో కలిసి ఉన్నప్పుడు ద్రవిడ్ బిజీ బిజీగా ఉన్నాడు.



ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు వస్తే మాత్రం రెండు మూడు నెలలుమాత్రమే పనిచేయాల్సి ఉంటుంది. రాజస్థాన్ రాయల్స్ కూడా ద్రవిడ్‌ను మెంటార్ మార్చడానికి ఆఫర్ ఇచ్చినట్లు వెల్లడవుతోంది.



## ప్రో కబడ్డీ మెగా లీగ్‌కు జట్ల ఎంపిక

### తొలి రోజు గుజరాత్, తెలుగు టైటాన్స్ మధ్య మ్యాచ్

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త :** ప్రో కబడ్డీ మెగా లీగ్‌కు సంబంధించి జట్లు ఎంపిక పూర్తి అయింది. డిసెంబరు 2 నుండి ప్రో కబడ్డీ లీగ్ 10వ సీజన్ ప్రారంభం కానుంది. దీనికి సంబంధించి ఇప్పటికే వేలం కూడా పూర్తి కాగా, ఈ సీజనులో దాదాపు అన్ని జట్ల ఆటగాళ్లు తారుమారయ్యారు. ముఖ్యంగా యువ సంచలనంగా పేరుగాంచిన పవన్ శెరావత్‌ను తెలుగు టైటాన్స్ జట్టు కైవసం చేసుకుంది. డిసెంబరు నుండి ప్రారంభం కానున్న పూర్తి షెడ్యూల్ ప్రో కబడ్డీ లీగ్‌ను శనివారం అమెచ్యూర్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా విడుదల చేసింది. దాదాపు మూడు నెలల పాటు జరగనున్న ఈ లాంగ్ సీజన్ మొదటి మ్యాచ్ డిసెంబరు 2వ తేదీన గుజరాత్, తెలుగు టైటాన్స్ మధ్య జరిగే మ్యాచ్‌తో ప్రారంభం కానుంది. మొత్తం 12 జట్లు లీగ్ స్టేజిలో 132 మ్యాచ్‌లు ఆడనున్నాయి. అలాగే సీజన్ 10లో బెంగాల్ వారియర్స్, బెంగుళూరు బుల్స్, దబాంగ్ ఢిల్లీ, గుజరాత్ జెయింట్స్, హర్యానా స్టీలర్స్, జైపూర్ పింక్ పాంథర్స్, పాట్నా పైరట్స్, తెలుగు టైటాన్స్, యూపీ యోదా, యూ ముంబా, తమిళ్ తలైవాస్ జట్టు పోటీ పడుతున్నాయి. డిసెంబరు 2న అహ్మదాబాద్‌లోని ఎరీనా బై ట్రాన్స్‌స్టాడియాలో గుజరాత్ జెయింట్స్‌కు తెలుగు టైటాన్స్ జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. 6వ తేదీన తెలుగు టైటాన్స్‌కు, పాట్నా పైరేట్స్‌కు మధ్య అహ్మదాబాద్‌లోని ఇదే స్టేడియంలోను, 9వ తేదీన బెంగుళూరులోని కంఠీరవ ఇండోర్ స్టేడియంలో యుపి యోధాస్‌కు తెలుగు టైటాన్స్‌కు మధ్య, 13వ తేదీన తమిళ్ తలైవాస్‌కు తెలుగు టైటాన్స్‌కు మధ్య బెంగుళూరులో అదే స్లేడియంలోను, 16న తెలుగు టైటాన్స్‌కు దబాంగ్ ఢిల్లీకి మధ్య పూణేలో, 22న హార్యానా స్టీలర్స్‌కు తెలుగు టైటాన్స్‌కు మధ్య చెన్నైలో, 24న బెంగుళూరు బుల్స్‌కు తెలుగు టైటాన్స్‌కు మధ్య చెన్నైలో, 30న తెలుగు టైటాన్స్‌కు పుణెరి పల్టాన్‌కు మధ్య నోయిడాలోను, జనవరి 1న తెలుగు టైటాన్స్‌కు పుణెర పల్టాన్‌కు మధ్య నోయిడాలోను, 6వ తేదీన తెలుగు టైటాన్స్‌కు గుజరాత్ జెయింట్స్‌కు మధ్య ముంబైలో, 9న తెలుగు టైటాన్స్‌కు బెంగాల్ వారియర్స్‌కు మధ్య ముంబైలో, 12న జైపూర్ పింక్ పాంథర్స్‌కు తెలుగు టైటాన్స్‌కు మధ్య జైపూర్‌లో, 19న తెలుగు టైటాన్స్‌కు బెంగుళూరు బుల్స్‌కు మధ్య హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో, 20న తెలుగు టైటాన్స్‌కు యుపి యోధాన్‌కు మధ్య హైదరాబాద్ లోను, 22న తెలుగు టైటాన్స్‌కు, హర్యానా స్టీలర్స్‌కు మధ్య హైదరాబాద్‌లో, 24న తెలుగు టైటాన్స్‌కు తమిళ తలైవాస్‌కు మధ్య హైదరాబాద్‌లోను, 30న పుణెరి పల్టన్‌కు తెలుగు టైటానసకు మధ్య పాట్నాలో, ఫిబ్రవరి 3న దబాంగ్ ఢిల్లీకి తెలుగు టైటాన్స్‌కు మధ్య ఢిల్లీలో, 10న బెంగాల్ వారియర్స్‌కు తెలుగు టైటాన్స్‌కు మధ్య కోల్‌కతాలో, 13న పాట్నా పైరేట్స్‌కు తెలుగు టైటాన్స్‌కు మధ్య కోల్‌కతాలో, 16న తెలుగు టైటాన్స్‌కు జైపూర్ పింక్ పాంథరసకు మధ్య పంచకులలోను, ఫిబ్రవరి 20వ తేదీన ముంబాకు తెలుగు టైటాన్స్‌కు మధ్య పంచకులలోని దేవీలాల్ ఇండోర్ స్లేడియంలో మ్యాచ్‌లు జరగనున్నాయి.

## నేటి రెండో టీ20కి వర్షం ఎఫెక్ట్!

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** కేరళలోని తిరువనంతపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా రెండో టీ20 మ్యాచ్ జరగనుంది. ఆదివారం జరుగుతున్న ఈ మ్యాచ్‌లో భారత్, ఆస్ట్రేలియా జట్లు తలపడనున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఈ రెండు జట్లు తిరవనంతపురం చేరుకున్నాయి. అయితే ఈ మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. తిరువనంతపురంలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం ఈ నెల 26వ తేదీన తిరువనంతపురంలో 25 శాతం మేర వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. దీనికి తగినట్లుగా గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో వికెట్ చాలా నెమ్మదిగా ఉంటుంది. గతంలో ఇక్కడ జరిగిన నాలుగు టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌ల్లోనూ తక్కువ స్కోరే నమోదయ్యాయి. పిచ్ బౌలర్లకు, ముఖ్యంగా స్పిన్ బౌలర్లకు అనుకూలంగా ఉంటుంది.సాధారణంగా బౌలర్లకు అనుకూలంగా ఉండే ఈ పిచ్‌లోని గణాంకాలను పరిశీలిస్తే టాస్ గెలిచిన జట్టు ముందుగా బ్యాటింగ్ ఎంచుకునే అవకాశం ఉంటుంది.

## ఉద్యోగులకు ఎల్అండ్‌టి ఉద్వాసన

**న్యూఢిల్లీ, నవంబరు 25:** ప్రపంచవ్యాప్తంగా కొన్ని కంపెనీలు మరోసారి లేఆఫ్‌లను ప్రకటిస్తుండగా, ఈ సారి భారతీయ కంపెనీల వంతు వచ్చేసింది. ఈ క్రమంలో దేశీయ ప్రముఖ టెక్ కంపెనీ ఉద్యోగుల తొలగింపు గురించి సడెన్ ప్రకటన విడుదల చేసింది. దేశంలోని ప్రముఖ ఇంజినీరింగ్, నిర్మాణసంస్థ ఎల్అండ్‌టి గ్రూప్‌లోని ఎల్అండ్‌టి టెక్నాలజీ దాదాపు 200 మంది ఉద్యోగులను తొలగించింది. తొలగించబడిన 200 మంది ఉద్యోగుల మధ్య, సీనియర్ స్థానాల్లో ఉన్న వారేనని వెల్లడైంది. కంపెనీ ఇటీవల ఉద్యోగుల పనితీరుపై సమీక్ష నిర్వహించింది. రోల్ ఓవర్‌లాప్‌ల సమస్యను పరిష్కరించే క్రమంలో తాజా చర్య వచ్చినట్లు తేలింది. వాస్తవానికి ఎల్అండ్‌టి గ్రూప్‌లో రెండు టెక్ విభాగాలు ఉన్నాయి. మొదటిది ఇంజినీరింగ్ విభాగానికి సాంకేతిక సేవలను అందించే ఎల్అండ్‌టి టెక్నాలజీ కంపెనీ. ఇది ఇంజినీరింగ్, తయారీ, లాజిస్టిక్స్ వంటి వివిధ రంగాలకు డిజైన్, సాంకేతిక సేవలను అందిస్తుంది. అలాగే కంపెనీలోని రెండవ భాగం ఎల్అండ్‌టి ఇన్ఫర్మేషన్ టెక్. కంపెనీ 2019లో మైండ్‌ట్రీ నిర్వహణను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించింది. ఆ తర్వాత 2022లో మొత్తంగా ఎల్‌టి మైండ్‌ట్రీగా మారింది. ఇందులో ఎల్అండ్‌టి



టెక్నాలజీ లేఆఫ్ ప్రకటించింది. ఇప్పటికే ఐటి సర్వీసుల రంగం కుదేలవుతున్న తరుణంలో ఏ కంపెనీ ఎప్పుడే లేఆఫ్ ప్రకటిస్తుందో తాజా తరుణంలో ఎల్అండ్‌టి టెక్నాలజీ ప్రకటన భూకంపంలా వచ్చింది. ఎల్అండ్‌టి టెక్నాలజీ దాదాపు 24 వేల మంది ఉద్యోగులతో దాదాపు ఒకశాతం ఉద్యోగులను తొలగించింది. కస్టమర్లకు మెరుగైన నాణ్యమైన సేవలను అందించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ ప్రతినిధి తెలిపారు. జనవరిలో మరో రౌండ్ తొలగింపులు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా కంపెనీ ప్లాంట్ ఇంజినీరింగ్, డిజిటల్ అండ్ సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్, ఏఐ, సాఫ్ట్‌వేర్ డిఫైన్డ్ వెహికల్స్ విభాగాల్లో దాదాపు 2500 మంది ఉద్యోగులను నియమించు కోనున్నట్లు వెల్లడైంది.

## అప్పుల్లో అగ్రగామి రిలయన్స్!

**న్యూఢిల్లీ, నవంబరు 25:** భారతదేశంలో అత్యంత సంపన్నుడు ఎవరంటే ముఖేష్ అంబానీ అని చెబుతారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ నడుపుతూ లక్షల కోట్లు ఆర్జిస్తున్న ఈయన, అప్పుల్లో కూడా అగ్రగామిగా ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఏస్ ఈక్విటీ డేటా ప్రకారం, ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ ఏకంగా రూ.3.13 లక్షల కోట్లు అప్పు చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఎక్కువ అప్పుచేసిన కంపెనీల జాబితాలో రిలయన్స్ ప్రథమ స్థానంలో ఉన్నట్లు తెలిసింది.

దేశంలోని పెద్ద విద్యుత్ రంగ కంపెనీలలో ఒకటైన 'నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్' రూ.2.20 లక్షల కోట్ల అప్పుతో ఈ జాబితాలో రెండవ స్థానంలో చేరింది. వొడాఫోన్ ఐడియా అప్పుల గురించి గత కొంతకాలంగా చర్చలు జరుగుతున్నాయి. అయితే ఇది అప్పుడు రిలయన్స్ కంటే తక్కువని తెలుస్తోంది. ఈ కంపెనీ ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్నప్పటికీ అప్పు మానరతం రూ.2.01 లక్షల కోట్లని తెలిసింది. భారతీ ఎయిర్‌టెల్ కూడా దేశంలో ఎక్కువ అప్పు తీసుకున్న కంపెనీలలో ఒకటిగా ఉంది. ఈ సంస్థ మొత్తం అప్పు రూ.1.65 లక్షల కోట్లని తెలుస్తోంది. దేశంలోని అతిపెద్ద చమురు సంస్థ ఇండియన్ ఆయిల్




కార్పొరేషన్ రూ.1.40 లక్షల కోట్ల అప్పులను, ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ రూ.1.29 లక్షల కోట్ల అప్పుతో ఈ జాబితాలో చేరారు. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ అప్పు రూ.1.26 లక్షల కోట్లు కాగా, దేశీయ దిగ్గజం టాటా మోటార్స్ అప్పుడు రూ.1.25 లక్షల కోట్ల వరకు ఉందని స్పష్టమవుతోంది. చంద్రయాన్ మిషన్‌లో కీలక పాత్ర పోషించిన లార్సెన్ అండ్ టూబ్రో సంస్థ మొత్తం అప్పు రూ.1.18లక్షల కోట్లు. లక్ష కోట్ల కంటే ఎక్కువ అప్పు చేసిన కంపెనీల జాబితాలో గ్రాసిమ్‌ఇండస్ట్రీస్ కూడా ఉంది. ఈ కంపెనీ ప్రస్తుత అప్పు రూ.1.01 లక్షల కోట్లు. అయితే ఎక్కువ అప్పుచేసిన కంపెనీల జాబితాలో అదానీ గ్రూప్ లేకపోవడం విశేషం.

## వాణిజ్యం

**న్యూఢిల్లీ, నవంబరు 25:** దేశీయంగా విమాన ప్రయాణాలు చేసే వారి సంఖ్య సరికొత్త గరిష్టానికి చేరింది. గతంలో ఎన్నడూ లేనంతగా గురువారం రోజున దేశీయంగా 4,63,417 మంది విమానంలో ప్రయాణించారు. ఈ విషయాన్ని

## సరికొత్త గరిష్టాలకు విమాన ప్రయాణాలు



కేంద్ర విమానయాన శాఖ తన 'ఎక్స్' ఖాతా ద్వారా పంచుకుంది. ఈ యేడాది నవంబరులో వీరి సంఖ్య నాలుగు రెట్లు పెరిగిందని పేర్కొంది. 'కొవిడ్ తర్వాత దేశీయ విమాన రంగం తిరిగి పుంజు కోవడం స్ఫూర్తిదాయకంగా నిలిచింది. సానుకూల వైఖరి, ప్రగతిశీల విధానాలు, ప్రయాణికుల్లో పెరిగి విశ్వాసం వంటివి దేశీయవిమాన సర్వీసులను ఇలా రికార్డు స్థాయి చేరేందుకు సహకరించాయి' అని విమానయానశాఖ ట్వీట్ చేసింది. ఈ విషయంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా 'ఎక్స్' వేదికగా హర్షం వ్యక్తం చేశారు. ఇదిలాఉండగా, ఈయేడాది నవంబరులో ఇప్పటివరకు 5,998 విమాన సర్వీసుల ద్వారా 4,63,417 వంది ప్రయాణించారు. అయితే ముఖ్యంగా నవంబరు 18, 19, 20వ తేదీల్లో ఎక్కువ సంఖ్యలో ప్రయాణిం చారని విమాన యాన శాఖ వెల్లడించింది.

## ఐపిఓతో మూడు రోజుల్లో 2.5 లక్షల కోట్లు


**ముంబై, నవంబరు 25:** ఈ వారం మొత్తం కూడా స్టాక్ మార్కెట్లో ఇనిషియల్‌పబ్లిక్ ఆఫరింగ్ సందడి కనిపించింది. ఏకంగా అయిదు ఐపిఒలు ఒకే తేదీన మార్కెట్‌లో ఎంట్రీ ఇచ్చాయి. లక్షల కోట్ల రూపాయలను కొట్టగొట్టాయి. ఇండియన్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఐపిఒను కూడా



పరిగణనలోకి తీసుకుంటే ఈ సంఖ్య ఆరుకు చేరుకుంది. టాటా టెక్నాలజీస్, గాంధార్ ఆయిల్ రిఫైనరీ, ఫ్లెయిర్ రైటింగ్ ఇండస్ట్రీ, ఫెడ్ బ్యాంకు ఫైనాన్షియల్ సర్వీసెస్, ఎస్ఎంఇ సెగ్మెంట్‌లో రాకింగ్ డీల్స్ సర్క్యులర్ ఎకానమీ లిమిటెడ్, తమ పబ్లిక్ ఇష్యూలను జారీచేశాయి. అవన్నీ కూడా ఈ నెల 22వ తేదీన ఓపెన్ అయినవే. ఈ మూడు రోజుల వ్యవధిలో ఈ అయిదు ఐపిఒలు రాబట్టుకున్న ఇన్వెస్ట్‌మెంట్ విలువ, 2.5 లక్షల కోట్ల రూపాయలకు పైమాటే. ఇదో రికార్డు. పబ్లిక్ ఇష్యూలను జారీచేయడం ద్వారా ఇంత భారీ మొత్తంలో పెట్టుబడులను సమీకరించిన మరో ఐపిఒలు ఈ మధ్యకాలంలో లేవు. రాకింగ్ డీల్స్ సర్క్యులర్‌ను పక్కనపెడితే మిగిలిన మూడు రెగ్యులర్ పబ్లిక్ ఇష్యూల్లో టాటా టెక్నాలజీస్ టాప్‌లో నిలిచింది. ఇష్యూ చేసిన వెల్యూ కంటే 69.43 రెట్లు ఎక్కువగా సబ్‌స్క్రిప్షన్‌ను సాధించిందీ సంస్థ. దీని విలువ 1.56 లక్షల కోట్ల రూపాయలు. 4.5 కోట్ల పబ్లిక్ ఇష్యూలను జారీ చేయగా 312 కోట్ల షేర్లకు బిడ్స్ దాఖలయ్యాయి. టాటా టెక్‌పై ప్రజల్లో ఉన్న బలమైన విశ్వాసం, 19 సంవత్సరాల తర్వాత తొలిసారిగా ఐపిఒను జారీచేయడం ద్వారా కారణాలుగా మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. టాటా టెక్నాలజీస్‌తో పోటీపడిందీ గాంధార్ ఆయిల్ రిఫైనరీ ఐపిఒ. ఇష్యూ చేసిన మొత్తం కంటే 64.07 రెట్లు అధికంగా సబ్‌స్క్రైబ్‌ను రికార్డు చేసింది. 2.12 కోట్ల షేర్లను జారీచేయగా, 136.1 కోట్లకు బిడ్డింగులు దాఖలయ్యాయి. వీటి విలువ 23వేల కోట్ల రూపా యలు. ఫ్లెయిర్ రైటింగ్ ఇండస్ట్రీస్ మూడో స్థానంలో నిలిచింది. 1.44 కోట్ల షేర్లను ఈ సంస్థ జారీచేయగా, 67.28 కోట్ల షేర్లు బుక్ అయ్యాయి. వీటి విలువ 20,400 కోట్ల రూపాయలు. ఫెడ్ బ్యాంకు ఫైనాన్షియల్ సర్వీసెస్ సంస్థ 1,720 కోట్ల రూపాయల విలువ చేసే సబ్‌స్క్రిప్షన్‌ను అందుకుంది.

## పేటిఎంను దెబ్బకొట్టిన వారెన్ బఫెట్

**ముంబై, నవంబరు 25:** ప్రముఖ డిజిటల్ పేమెంట్, ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీ వన్97 కమ్యూనికేషన్స్‌కు చెందిన పేటిఎం షేర్ల ధరలు ఢమాల్ అయ్యాయి. ఒక్కరోజే గరిష్టంగా రూ.43లను కోల్పోయింది. దీనికి కారణం లేకపోలేదు. ప్రఖ్యాత పారిశ్రామికవేత్త వారెన్ బఫెటన ఈ కంపెనీలో ఉన్న తన షేర్లను అమ్ముకోవడమే. నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్‌లో బల్క్ డీల్ కింద 1.56 కోట్ల షేర్లను అమ్ముకున్నారాయన. దీని విలువ 1,370 కోట్ల రూపాయలు. ఎన్ఎస్ఇలో పేటిఎం షేర్ ధర రూ.877 వద్ద ఉన్నపునడు వాటిని విక్రయించారు. దీని ఫలితం-పేటిఎం షేర్ల ట్రేడింగ్‌ను ప్రభావితం చేసింది. వాటి మార్కెట్ విలువను దెబ్బకొట్టింది. పేటిఎం పబ్లిక్ ఇష్యూ వచ్చిన సమయంలో వారెన్ బఫెట్‌కు చెందిన కంపెనీ బెర్క్ షైర్ హాథ్‌వే ఈ షేర్లను కొనుగోలు చేసింది. అప్పట్లో ఒక్కో షేర్ విలువ కటాఫ్ ప్రైస్ 2.150 రూపాయలు. స్టాక్ ఎక్ఛేంజీలో లిస్టింగ్ సమయంలో భారీగా నష్టాలను పంచింది పేటిఎం. ఒక్కరోజు కూడా కటాఫ్ మార్క్‌ను అందుకోలేదు. ఒకదశలో కనిష్టంగా రూ.438.35 పైసలకు దిగజారింది. ఆ తర్వాత క్రమంగా పెరుగుతూ గరిష్టంగా రూ.998.30 పైసలకు చేరింది.




## డిసెంబరులో బ్యాంకు హాలీడేస్ ఇవే..

**ముంబై, నవంబరు 25:** ప్రజల రోజువారీ కార్యకలాపాల్లో బ్యాంకులు ఓ భాగం అయ్యాయి. బ్యాంకులు, ఎటిఎంలను సందర్శించని వారు బహుశా ఎవరూ ఉండకపోవచ్చు. 95శాతం మంది ప్రజలు ఏదో ఒక సందర్భంలో బ్యాంకులు, ఎటిఎం సేవలను వినియోగించుకుని ఉంటారంటూ కొన్ని సర్వేలు స్పష్టం చేస్తోన్నాయి. డిసెంబరు నెల మొత్తానికీ దేశవ్యాప్తంగా బ్యాంకుల సెలవు రోజులను పొందు పరిచిన కంప్లీట్ లిస్ట్‌ను విడుదల చేసింది. సాధారణంగా మూడు కేటగిరీల్లో బ్యాంకుల హాలీడేలను ప్రకటిస్తుంటుంది రిజర్వ్ బ్యాంకు. నెగోషియేబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యాక్ట్, రెండు నెగోషియేబుల్ ఇన్‌స్ట్రు మెంట్స్ యాక్ట్ అండ్ రియల్ టైమ్ గ్రాస్ సెటిల్‌మెంట్ హాలీడే, మూడు బ్యాంకులు క్లోసింగ్ ఆఫ్ అకౌంట్స్. ఈ మూడింట్లో మొదటి కేటగిరీ కిందసాధారణ సెలవులు వర్తింపచేస్తుంటుంది. నెగోషియేబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యాక్ట్ కింద డిసెంబర్ నెల మొత్తంగా ఏడు సెవలు ఉంటాయి బ్యాంకులకు. ఇవి పోను ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రంలో అక్కడి నరపజల సంప్రదాయాలు, పండుగలు, తిథులను అనుసరించి జారీచేసే సెలవులు అదనం. రెండు, నాలుగో శనివారాలు, ఆదివారాల్లో బ్యాంకులకు యధాతథంగా సెలవులు అమల్లో ఉంటాయి. ఆదివారం కూడా పనిచేసే శాఖా కార్యాలయాలకు మినహాయింపు ఉంటుంది. రాష్ట్రాలు, పండుగలు, తిథుల వారీగా రిజర్వ్ బ్యాంకు విడుదల చేసిన జాబితా ప్రకారం, డిసెంబర్‌లో మొత్తంగా 18 రోజుల పాటు బ్యాంకులు మూతపడనున్నాయి. డిసెంబరు 1వ తేదీన రాష్ట్రావతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్‌లల్లో బ్యాంకులకు సెలవు ఉంటుంది. 3వ తేదీన ఆదివారం, 4వ తేదీన ఫీస్ట్ ఆఫ్ సెయింట్ ఫ్రాన్సిస్ జేవియర్ వేడుకల సందర్భంగా గోవాలో బ్యాంకులకుహాలిడే, 9.10 తేదీల్లో శని, ఆది వారాలు సెలవు ఉంటుంది. డిసెంబరు 12న మేఘాలయాలు, 13, 14 తేదీల్లో లోసంగ్/నమ్సంగ్ పురస్కరించుకుని సిక్కింలో బ్యాంకులు పనిచేయవు. 17వ తేదీన ఆదివారం సెలవు ఉంటుంది. 18వ తేదీన యు సోసో థమ్ వర్థంతి సందర్భంగా మేఘాలయాలో బ్యాంకులకు సెలవు ప్రకటించారు. లిబరేషన్‌డే సందర్భంగా 19న గోవాలో బ్యాంకులకు సెలవు ఉంటుంది. డిసెంబరు 23వ తేదీన నాలుగో శనివారం, 24వ తేదీన ఆదివారం, 25వ తేదీన క్రిస్మస్‌వల్ల దేశవాప్తంగా బ్యాంకులు మూతపడతాయి. క్రిస్మస్ వేడుకల కొనసాగింపుగా 26న మిజోరం, నాగాలాండ్, మేఘాలయాల్లో బ్యాంకులకు సెలవు ఉంటుంది. 27వ తేదీన నాగాలాండ్‌లో బ్యాంకులకు హాలీడే. 30న మేఘాలయాల్లో బ్యాంకులు మూతపడతాయి. 31వతేదీన ఆదివారం సెలవు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.